Published by Telangana
TS-25-0034017
# సత్యమేవ జయతే
తెలుగు దినపత్రిక
- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్
సంపుటి : 01 సంచిక : 165 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ మంగళవారం 24-06-2025 పేజీలు :12 వెల :2/-




## వాళ్లు 5 ఏళ్లలో సాధించలేనిది మేం ఏడాదిలో సాధించాం!: మంత్రి నారా లోకేశ్



జూన్ 4... రాష్ట్ర చరిత్రను మార్చిన రోజు, ప్రజాస్వామ్యం గెలిచిన రోజు... బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం గొప్పతనం ఏంటో మరోసారి తెలిసిన రోజు అని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. కూటమి పాలనకు ఏడాది నిండిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో లోకేశ్ ప్రసందించారు. అందరూ కూటమి గెలిచింది, టీడీపీ గెలిచింది, జనసేన గెలిచింది, బీజేపీ గెలిచింది అంటున్నారు... గెలిచింది కూటమి కాదు గెలిచింది ప్రజలు అని స్పష్టం చేశారు. 94 శాతం స్ట్రైక్ రేట్.. 175కి 164 స్థానాలులతో ప్రజలు రికార్డులు బద్దలు కొట్టారు... చరిత్రను తిరగరాశారు... ఇది ప్రజా విజయం అని లోకేశ్ అన్నారు.వాళ్లు ఐదేళ్లలో సాధించలేనిది మనం ఏడాదిలో సాధించాం. అన్ని సమస్యలు పరిష్కరించేసాం అని నేను చెప్పడం లేదు. ఇంకా చెయ్యాల్సింది ఎంతో ఉంది. గత ప్రభుత్వానికి వెయ్యి రూపాయల పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు పట్టింది. మన చంద్రన్న కేవలం ఒకే ఒక్క సంతకంతో పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచారు. దేశంలో ఏ రాష్ట్రము 4 వేల పెన్షన్ ఇవ్వడం లేదు

## లక్ష టన్నుల బాస్మతి రవాణా బంద్



పశ్చిమాసియా యుద్ధవాతావరణం నేపథ్యంలో బియ్యం ఎగుమతి దేశాలకు ఇబ్బంది ఏర్పడుతోంది. తాజా పరిణామాలతో భారతదేశపు ప్రత్యేక రకం బాస్మతి బియ్యం ఎగముతులు నిలిచిపొయ్యాయి. దాదాపు లక్ష టన్నుల వరకూ బాస్మతి బియ్యం రవాణా నౌకాశ్రయాలలో నిలిచిపోయింది. ఇండియా నుంచి ఇరాన్‌కు వెళ్లాల్సిన బాస్మతి బియ్యాన్ని భారత్‌లోని రేవు పట్టణాలలోనే నిలిపివేశారు. ప్రస్తుత ఘర్షణల దశలో సరుకు రవాణా ప్రమాదకరం అయింది. అందుకే దీనిని ముందుగానే నిలిపివేయాల్సి వచ్చినట్లు ఆలిండియా రైస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ ఓ ప్రకటనలోఓ తెలిపింది.

# కాళేశ్వరం పై కమిషన్‌కు నివేదిక



హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టుపై పిసి ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్ చర్చించింది. ఈ నేపథ్యంలోనే కాళేశ్వరం కమిషన్ విచారణ విషయంలో తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పిసి ఘోష్ కమిషన్‌కు గత బిఆర్ఎస్ ప్రభుత్వ మంత్రివర్గ మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదికను ఈ నెల 30వ తేదీ లోగా కమిషన్‌కు అందివ్వాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ సుమారుగా 5 గం టల పాటు జరిగింది. రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం పై దృష్టి సారిస్తూ పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

2






## ఇరాన్ విలవిల

- అత్యంత కీలక ఐఆర్‌జి ప్రధాన కార్యాలయం, ఎవిన్‌జైలుపై ఇజ్రాయెల్ దాడులు ఫోర్డో అణుస్థావరంపై మరోసారి ప్రతాపం

2లో

## మేడిగడ్డకో నీతి.. సుంకిశాలకు మరో నీతా?



హైదరాబాద్ : మేడిగడ్డకు చిన్న మరమ్మత్తులు చేసి గోదావరి నీళ్లను లిఫ్ట్ చేసే అవకాశమున్నా బిఆర్ఎస్‌ను బద్నామ్ చేయాలనే సింగిల్ పాయింట్ ఎజెండాతో ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.. సుంకిశాల విషయంలో మాత్రం తమ లోపాలు ఎక్కడ బయట పడతాయోనని గుట్టు చప్పుడు కాకుండా రిపేర్లు మొద లు పెట్టిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు ఆరోపించారు. మేడిగడ్డకు ఒక నీతి, సుంకిశాలకు ఇంకో నీతా..? అంటూ ఎక్స్ వేదిక గా ప్రశ్నించారు.సుంకిశాల మీద ఎక్స్‌పర్ట్ కమి టీ ఎంక్వయిరీ ఉండదు, విజిలెన్స్ క మిషన్ విచారణ ఉండదు, జ్యుడీషియల్ కమిషన్ ఉం డదు, ఎన్‌డిఎస్ఎ రిపోర్ట్ ఉండదు%ొ% ఇవేమీ లేకుండానే సైలెంట్‌గా రిపేర్ చేయిస్తారని, కానీ అదే మేడిగడ్డలో రెండు పియర్స్ కుంగితే, అన్నీ ఉంటాయని విమర్శించారు. ఎన్‌డిఎస్ఎ, ఎక్స్‌పర్ట్ కమిటీ, రి టైర్డ్ ఇంజనీర్స్, ఇంకా వివిధ సం స్థలు ఆ పి యర్స్ రిపేర్ చేయమని ప్రభుత్వాన్ని అభ్యర్థించి నా, కన్‌స్ట్రక్షన్ కంపెనీ రిపేర్ చేయడానికి సిద్ధం అని చెప్పినా కూడా కేవలం రాజకీయ స్వార్థంతో రాష్ట్ర ప్రయోజనాలు కూడా పక్కకు పెట్ట డం, కాంగ్రెస్ మార్కు ప్రజా వ్యతిరేక- ప్రతిపక్ష వేధిం పు పాలనకు నిదర్శనమ హరీష్ పేర్కొన్నారు.



## అమెరికాపై ఇరాన్ ప్రతీకారం

- ఖతార్, కువైట్,ఇరాక్, బహ్రెయిన్‌లో స్థావరాలపై క్షిపణి దాడులు
- దోహా ఎయిర్‌బేస్‌పై ఆరు మిస్సైళ్లతో విరుచుకుపడ్డ టెహ్రాన్, పలు చోట్ల పేలుళ్ల శబ్ధాలు అడ్డుకునేందుకు సర్వశక్తులు ఒడ్డిన ఖతార్ సిచ్యుయేషన్ రూమ్‌కు అమెరికా

2లో

## జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు - హెూం మంత్రి అనిత

- కారు కింద పడిన వ్యక్తిని లాగి పక్కన పడేశారు: జగన్ ట్వీట్ కు హెూంమంత్రి అనిత కౌంటర్
- పల్నాడు ఘటనపై జగన్ ట్వీట్‌ను ఖండించిన హెూంమంత్రి అనిత
- జగన్ వ్యాఖ్యలు హింసను ప్రోత్సహించేలా ఉన్నాయని ఆరోపణ



2లో

సత్యమేవ జయతే



# కాళేశ్వరం పై కమిషన్ కు నివేదిక

మంత్రివర్గ భేటీలో భాగంగా అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటు చేయాలని, అలాగే నేడు రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవాలు జరపాలని నిర్ణయించింది. నేడు సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద 2 వేల మంది రైతులతో 'రైతు నేస్తం' కార్యక్రమం నిర్వంచాలని మంత్రివర్గం తీర్మానిం చింది.

ఈ సంబురాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని నిర్ణయం తీసుకుంది. క్రీడా లోకం అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న నూతన స్పోర్ట్ పాలసీకి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. మంత్రివర్గ విస్తరణ తర్వాత జరుగుతున్న తొలి కేబినెట్ సమావేశం ఇదే కాగా, ముగ్గురు కొత్త మంత్రులు వివేక్, శ్రీహరి, లక్ష్మణ్‌లు తొలిసారిగా ఈ సమావేశానికి హాజరయ్యారు. కీలక అంశాలపై కేబినెట్ భేటీ 5 గంటల పాటు సుదీర్ఘంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుతోపాటు పలు అంశాలపై మంత్రి మండలి సుదీర్ఘంగా చర్చించింది. తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలిగించేలా ఎపి తలపెట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్ట్ ను వ్యతిరేకించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. చట్టపరంగా, న్యాయపరంగా బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టాలని, అన్ని వేదికలను ఉపయోగించుకోవాలని కేబినెట్ తీర్మానించింది. రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఇప్పటికీ అపరిష్కృతంగా ఉన్న అంశాలపై రెండు తెలుగు రాష్ట్రాల అధికారుల హై లెవల్ కమిటీ సమావేశంలో చర్చించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులతో పాటు రీజనల్ రింగ్ రోడ్డుకు సంబంధించి చౌటుప్పల్ టు సంగారెడ్డి వరకు దక్షిణ భాగం అలైన్‌మెంట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది.ర్ అండ్ బి విభాగం తయారు చేసిన మూడు ప్రతిపాదనలను ఈ సందర్భంగా కేబినేట్ పరిశీలించి చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201 కిలో మీటర్ల పొడవు ఉండే అలైన్‌మెంట్ కు కేబినెట్ తుది ఆమోదం తెలిపింది. దీంతోపాటు తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ డాక్యుమెం ట్ రూపొందించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సంగారెడ్డి జిల్లాలో రెండు కొత్త మున్సిపాలిటీలతో పాటు పరిపాలన సంస్కరణల్లో భాగంగా ఇకపై ప్రతి మూడు నెలలకోసారి కేబినెట్ మీటింగ్‌ను స్టేటస్ రిపోర్ట్ మీటింగ్ గా నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మూడు నెలల ప్రత్యేక భేటీకి మంత్రివర్గం తో పాటు అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు ఈ సమావేశంలో పాల్గొనాలని మంత్రివర్గం నిర్ణయించింది.

రాష్ట్రంలో కీలక పరిణామాలు జరుగుతున్న వేళ సమావేశమైన రేవంత్ మంత్రివర్గం కొన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది. నాలుగు గంటలకు పైగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ కు క్యాబినెట్ మినిట్స్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ వారంలో కమిషన్ కు సమాచారం ఇవ్వనుంది ప్రభుత్వం .

మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మీడియాకు తెలిపారు. ఈ నెల 16 న సీఎం రేవంత్ చెప్పిన మాట ప్రకారం రైతు భరోసా అమలు చేశామన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రుణమాఫీ రేపటితో అమలు చేస్తున్నట్లు వెల్లడిచారు. ఇందిరమ్మ ప్రభుత్వంలోనే ఇది సాధ్యమైందన్నారు. రేపు రైతు భరోసా విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామన్నారు. రైతులతో విజయోత్సవ సభ ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాల్లో పండుగలా నిర్వహిస్తామన్నారు.

అన్ని కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు. నవంబర్ 9 వరకు ఏర్పాటు చేయాలని కేబినెట్ లో నిర్ణయం తీసుకున్నామన్నారు.

సంగారెడ్డి-చౌటుప్పల్ వరకు == కు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. బనకచర్ల బంకను మా ప్రభుత్వానికి రుద్దాలని బీఆర్ఎస్ చూస్తోందని ఆయన ఆరోపించారు. గోబెల్స్ ప్రచారం చేస్తోందని బీఆర్ఎస్ పై మండిపడ్డారు. బనకచర్లపై తెలంగాణ వాటాలో ఉన్న ఒక్క చుక్కను కూడా వదులుకోమని, ఎంతవరకైనా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. బనకచర్లకు గత ప్రభుత్వంలో పునాది వేశారని, వారి తప్పును కప్పి పుచ్చుకునేందుకు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు.

జూలై మొదటి వారంలో బనకచర్లపై ప్రజాప్రతినిధులతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఉంటుందన్నారు. ప్రాజెక్ట్ ను అడ్డుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను వివరిస్తామన్నారు. బనకచర్లపై హైలెవల్ అధికారుల కమిటీ చర్చ చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సమాచారాన్ని కమిషన్ కు అందిస్తామన్నారు. నాటి కేబినెట్ తో పాటు, సబ్ కమిటీకి సంబంధించిన పూర్తి వివరాలను కమిషన్ కు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నెల 30వ తేదీ వరకు కమిషన్ కు వివరాలు అందిస్తామన్నారు. స్పోర్ట్స్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 2047 రైజింగ్ తెలంగాణ విజన్ కు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసిందన్నారు. ప్రతి నెలకు రెండు సార్లు క్యాబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు. అన్ని కలెక్టర్ కార్యాలయాల ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాలు (కొత్త నమూనా) పెట్టాలని మంత్రివర్గం నిర్ణయం. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా.. లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కు అందివ్వాలని నిర్ణయం. అన్ని శాఖల పెండింగ్ బిల్లులపై హాట్‌హాట్‌గా చర్చ కొనసాగింది. కొత్త క్రీడా విధానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇప్పటికే స్పోర్ట్స్ విశ్వవిద్యాలయం తీసుకువస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఈ మేరకు కొత్త క్రీడా విధానం తీసుకువచ్చింది. రీజనల్ రింగ్ రోడ్డు సదరన్ పార్ట్ అలైన్‌మెంట్‌కు ప్రభుత్వం ఆమోదం హుజురాబాద్‌లోని న్యాయ కళాశాలలో ఈ ఏడాది నుంచే అడ్మిషన్లు ప్రారంభించాలని నిర్ణయం. రైతు భరోసా నిధులు విడుదల చేయడంతో ప్రతి మండల కేంద్రంలో సంబరాలు చేయాలని మంత్రివర్గం ఆమోదం. హైదరాబాద్‌లోని సచివాలయం ఎదురుగా రైతునేస్తం సభ చేపట్టాలని నిర్ణయంపీసీ ఘోస్ కమిషన్ రాసిన లేఖకు ఈనెల 30వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయం.

# ఇద్దరు కంటే తక్కువ పిల్లలుంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు

ఈ సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఏడాది కాలంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని వివరించారు.. మరోవైపు, జనాభా పెరగాల్సిన అవసరం ఉందనే విషయాన్ని ప్రస్తావించారు.. యూపీ, బీహార్‌లో జనాభా బాగా పెరుగుతోంది.. యూపీ, బీహార్ మినహా మిగతా రాష్ట్రాల్లో జనాభా పెరగడం లేదన్నారు.. పిల్లలు భారం కాకూడదు.. వారిని ఆస్తిగా పరిగణించాలని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.. ఇదే సమయంలో ఇద్దరు కంటే తక్కువ పిల్లలుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు అంటూ ప్రకటన చేశారు..సుపరిపాలన లో తొలి అడుగు సమావేశం లో ఏడాది పాలన పై చర్చించు కుంటున్నాం.. సూపర్ సిక్స్ లో ఎన్నికల హామీలు ఇచ్చాం అన్నారు సీఎం చంద్రబాబు.. ప్రజలకు అనేక రకాల కోరికలు ఉంటాయి. ప్రభుత్వం ప్రజలను దృష్టిలో పెట్టుకుని ముందుకు వెళ్లాలన్నారు.. అస్తవ్యస్తంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను చక్క బెట్టే ప్రయత్నం చేస్తున్నాం.. అన్ని చేశామని చెప్పడం లేదు%ొ%

కానీ, ఊహించిన దాని కన్నా ఎక్కువ చేసాం. ఇంకా క్లిష్టమైన సమయంలో కూడా నేను సీఎం అయ్యాను.. 2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు బస్సులో కూర్చుని పరిపాలన చేసాను. ఎక్కడ మన ప్రయాణం ప్రారంభం అయింది.. అనేది ఇవాళ వివరించు కోవాలి..ఓటు విభజన జరగడానికి వీల్లేదని టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పని చేసాయి. మూడు పార్టీలు ఉన్నా ఎలాంటి సమస్యలు లేకుండా ముందుకు వెల్లుతున్నాం అని వెల్లడించారు.. సుపరిపాలన పై అధికార యంత్రాగం దృష్టి పెట్టాలి.. గత ప్రభుత్వం పారిశ్రామికవేత్తల్లో నమ్మకం లేకుండా చేసింది. లా అండ్ ఆర్డర్ భ్రష్టు పట్టించిందని ఫైర్ అయ్యారు సీఎం నారా చంద్రబాబు నాయుడు..వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు రాజధానుల ప్రకటనతో ఏపీ అభివృద్ధి కుంటుపడిందని చంద్రబాబు అన్నారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో రెవెన్యూ రికార్డులను అస్తవ్యస్థం చేశారని ఆరోపించారు.

కూటమి ప్రభుత్వంలో స్వర్ణాంధ్ర విజన్- 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామని ఉద్ఘాటించారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి ఎలా ఉంటుందో చూపించామని చెప్పారు. అన్నీ చేసేశామని చెప్పట్లేదని.. ఊహించిన దాని కంటే ఎక్కువగానే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఏపీలో అమలు చేశామని అన్నారు. సీఎం పదవి తనకు కొత్తకాదని నాలుగు సార్లు సీఎం అయ్యానని గుర్తుచేశారు. మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదని చెప్పారు. ఎన్ని ఇబ్బందులున్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటామని ఉద్ఘాటించారు. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలని కోరారు ముఖ్యమంత్రి చంద్రబాబు. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి ఏరోస్పేస్, డిఫెన్స్ రంగం ఎంతో కీలకమని, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ద్వారా మరిన్ని సంస్థలను ఆకర్షించవచ్చని అభిప్రాయపడ్డారు ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు. నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకునేలా స్పష్టమైన కార్యాచరణతో, పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకరంగా నూతన పాలసీ ఉండాలని ఆయన సూచించారు. ఏరోస్పేస్, డిఫెన్స్ రంగానికి సంబంధించిన విధానంపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే ఐదేళ్లలో ఏరోస్పేస్, డిఫెన్స్ రంగంలో లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఒక సమగ్రమైన నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సంస్థలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏరోస్పేస్ , డిఫెన్స్ రంగంలో 23 సంస్థలు తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని, వీటి ద్వారా ఇప్పటికే సుమారు 22 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సమకూరాయని సమావేశంలో అధికారులు వెల్లడించారు. ఈ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షించేందుకు అనువైన వ్యూహాలను సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్‌లతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నూతన పాలసీ ముసాయిదాను త్వరితగతిన పూర్తిచేసి, ఆమోదం కోసం కేబినెట్ ముందు ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో ఏడాది కాలంలోనే చేసి చూపించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అమరావతిలో కూటమి ప్రభుత్వం 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఊహించిన దానికంటే ఎక్కువగానే పనులు చేశామని, స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తెలిపారు. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవంతో, ప్రతిసారీ సమర్థవంతమైన, సుపరిపాలన అందించానని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గత వైసీపీ ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వారి అసమర్థ పాలన వల్ల రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, పెట్టుబడిదారుల్లో విశ్వాసం దెబ్బతిన్నదని ఆరోపించారు. మూడు రాజధానుల ప్రతిపాదనతో రాష్ట్ర ప్రగతి ఆగిపోయిందని, ఈ 'మూడు ముక్కలాట'తో రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని, వైసీపీ హయాంలో నిధులు పక్కదారి పట్టి దుర్వినియోగం అయ్యాయని విమర్శించారు. అధికారంలోకి రాగానే కీలక నిర్ణయాలు, సంక్షేమానికి పెద్దపీట

తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి కీలక దస్త్రాలపై సంతకాలు చేశామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 213 అన్న క్యాంటీన్ల ద్వారా కేవలం 5 రూపాయలకే భోజనం అందిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. 'తల్లికి వందనం' పథకం హామీని నిలబెట్టుకున్నామని, అడ్మిషన్లు పూర్తయిన తర్వాత ఒకటో తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తామని ప్రకటించారు. రైతులకు 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు అందజేస్తున్నామని తెలిపారు.

రాయలసీమలో ముఠా తగాదాలను పూర్తిగా అరికట్టామని, గంజాయి సాగును సమూలంగా నిర్మూలించామని చంద్రబాబు స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అమరావతి నిర్మాణ పనులను తిరిగి పట్టాలెక్కించామని, మూడేళ్లలో పూర్తి చేసి ప్రధాని మోదీని ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తామని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారని, విశాఖ రైల్వే జోన్ పనులు కూడా పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నామని, ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలను తీసుకొచ్చామని పేర్కొన్నారు.

స్వర్ణాంధ్ర-2047 లక్ష్య సాధనే ధ్యేయంగా పనిచేస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2.6 లక్షలుగా ఉందని, 2047 నాటికి దీనిని రూ.55 లక్షలకు పెంచడమే లక్ష్యమని నిర్దేశించారు. రాష్ట్ర జీఎస్‌డీపీ పెరిగితే నిరంతరాయంగా రెవెన్యూ వృద్ధి చెందుతుందని, 2029 నాటికి తలసరి ఆదాయం, జీఎస్‌డీపీ గణనీయంగా పెరగాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి, ఈ లక్ష్య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పీ-4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. తెలివితేటలను ఆచరణలో పెట్టినప్పుడే అద్భుతాలు ఆవిష్కృతమవుతాయని స్పష్టం చేశారు.

# ఇరాన్ విలవిల

దుబాయ్/టెహ్రాన్/టెల్‌అవీవ్:పశ్చిమాసియాలో పోరు మ రింత భీకర రూపం దాల్చింది. అమెరికా నుంచి తీవ్రస్థా యి దాడులు చవిచూసిన ఇరాన్‌పై మరుసటి రోజు ఇజ్రాయెల్ ముప్పేట దాడులతో మరింత చితికిపోయింది. అ యితే ఎదురుదాడులతో ఇజ్రాయెల్‌ను ప్రతిఘటించింది. అత్యంత వ్యూహాత్మకంగా ఇజ్రాయెల్ సోమవారం ఇరాన్ సైన్యం ఇ రానియన్ రెవెల్యూషనరీ గార్డు (ఐఆర్‌జి) ప్రధాన కార్యాలయంపై బాంబులతో విరుచుకుపడింది. మరో వైపు ఇరాన్‌లోని అత్యంత కీలకమైన ఎవిన్ ప్రిజన్‌ను ధ్వంసం చేసింది. పూర్తి సమన్వయంతో ఇరాన్‌లో కనీసం ఆరువరకూ విమానాశ్రయాలపై వైమానిక దాడులకు దిగినట్లు ఇజ్రాయెల్ సైన్యం అధికారికంగా ప్రకటించింది. ఇరాన్‌కు చెందిన ప్ర ధాన వైమానిక స్థావరాలను, సైనిక వ్యవస్థలను కూడా ఈ వైమానిక దాడుల దశలో ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ డి ఫెన్స్ ఫోర్స్ (ఐడిఎఫ్) ప్రకటించింది. ఇరాన్‌ను ఏ విధంగా కూడా తేరుకోకుండా చేస్తూ తమకు అందే విశ్వసనీయ గూఢాచార సమాచారం ప్రాతిపదికన నిర్ణీత సైనిక స్థావరాలను లక్షంగా చేసుకునే దాడులకు పాల్పడుతోంది. సాధ్యమైనంత వరకూ పౌర సముదాయాలను దెబ్బతీయకుండా దాడులు సాగించాలనే ఆదేశాలను ఐడిఎఫ్ జాగ్రత్తగా అమ లు చేస్తోంది. తమ దేశ అంతిమ లక్షం కేవలం ఇరాన్ అ ణు పాటవ విధ్వంసం, సైనిక శక్తిని ధ్వంసం చేయడం అని చాటుకునేలా ఇజ్రాయెల్ వ్యవహరిస్తోంది. రన్‌వేలు, భూగ ర్భ బంకర్లను దెబ్బతీస్తూ, ఓ ఇంధన భర్తీ విమానంపై దాడు లు సాగించి ఇజ్రాయెల్ తన పోరు ఉధృతం చేసింది. ఇరాన్ సైన్యానికి చెందిన పలు ఎఫ్ 14 ఎస్, ఎఫ్ 5 ఎస్, ఎహెచ్ 1 ఫైటర్లు, హెలికాప్టర్లను లక్షంగా చేసుకుని దాడులకు ది గింది. సోమవారం టెహ్రాన్‌లోని పలు నిర్ణీత కేంద్రాలపై ఇ జ్రాయెల్ డ్రోన్లు, క్షిపణులు భారీ స్థాయిలో విధ్వంసం కల్గించాయి. అమెరికా ఆపరేషన్‌లో దెబ్బతిన్న ఇరాన్ ప్రధాన అ ణు స్థావరం ఫోర్డో పునరుద్ధరణకు ఇరాన్ అధికార యం త్రాంగం చేస్తున్న ప్రయత్నాలను ఇజ్రాయెల్ నిరోధించింది. ఈ స్థావరానికి వెళ్లే రాదారులను పనికిరాకుండా చేసింది. ఇరాన్ తన రాజకీయ ప్రత్యర్థులను ఉంచి చిత్రహింసలకు గురి చేసే ఎవిన్ జైలుపై కూడా దాడికి దిగామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. ఈ జైలు దుష్టచర్యల చిత్రహింసల వేదిక అని మండిపడింది. ఈ జైలు ఏ స్థాయిలో దెబ్బతిన్నదనేది వెల్లడికాలేదు. ఇజ్రాయెల్‌లో దాడులకు ప్రతిఫలంగా ఇక ఇరాన్ నియంతను శిక్షించే ఘట్టం ఆసన్నమైందని హెచ్చరించారు. పర్వతాల కింద ఉన్న ఈ స్థావరం తిరిగి యధావిధిగా పనిచేసేందుకు అన్ని ప్రయత్నాలు సాగించామని ఇరాన్ ప్రకటించింది. తమ దేశం ఎట్టి పరిస్థితుల్లోనూ అనుకున్న విధంగా యురేనియం శుద్ధి కార్యక్రమాన్ని సజావుగా సాగిస్తుందని , దెబ్బతిన్న అణు కేంద్రాలను తిరిగి పనిచేయిస్తామని ఇరాన్ ప్రకటించింది. మరో వైపు ఇజ్రాయెల్‌లోని కొన్ని ప్రాంతాలను ఎంచుకుని ఇరాన్ సేనలు దాడులకు దిగాయి. అమెరికా, ఇజ్రాయెల్ దాడులు సాగించినా తమ అణు కార్యక్రమం ఆగబోదని ఇరాన్ విదేశాంగ మంత్రి మజిద్ తక్త్ రవాంచీ సోమవారం ప్రకటించారు. విదేశీ శక్తులు ఇరాన్ అది చేయాలి , ఇది చేయాలని ఆదేశిస్తే భయపడేది లేదని, తాము ఎంచుకున్న విధానాలలోనే సాగుతామని ఆయన తెలిపారు. ఇరాన్ తాజాగా ఇజ్రాయెల్‌పై ట్రూ ప్రామిస్ 3 పేరిట సైనిక చర్యకు దిగిందని సైనిక వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్ నగరాలు హఫియా, టెల్ అవీవ్‌పై దాడులు జరిగాయి. జెరూసలెం వద్ద కూడా పేల్లుళ్లు జరిగాయి. అయితే ఆయా ప్రాంతాలలో ఏ మేరకు నష్టం వాటిల్లిందనేది వెల్లడికాలేదు. ఇరాన్‌పై దాడితో అమెరికా తనకు తాను ఇరకాటంలోకి నెట్టుకుందని ఇరాన్ సైనిక దళాల జనరల్ అబ్దోలరహిమ్ మౌసవి తెలిపారు. ఇప్పుడు తాము అమెరికా సైనిక ప్రయోజనాలు, ఆ దేశ సైన్యాన్ని దెబ్బతీసేందుకు చర్యలకు దిగేందుకు వీలేర్పడిందని వ్యాఖ్యానించారు. ఇరాన్ క్షిపణుల దాడి పరిధిలోనే ఇప్పుడు లక్షలాది అమెరికా సేనలు పశ్చిమాసియాలోని పలు స్థావరాలలో ఉన్నారని ఆర్మీ జనరల్ చెప్పారు. కాగా ఇజ్రాయెల్‌లోని దక్షిణ ప్రాంతంలోని పలు విద్యుత్ కేంద్రాలపై ఇరాన్ క్షిపణుల దాడులతో అంధకారం అలుముకుందని వెల్లడైంది. ఇరాన్ సైన్యం రెవెల్యూషనరీ గార్డ్ (ఐఆర్‌జి) ప్రధాన కార్యాలయంపై దాడిని ఇజ్రాయెల్ అత్యంత కీలక విజయంగా పేర్కొంది. ఇరాన్ సైన్యానికి ఇది ప్రధాన సంచాలక భవనం . ఇది బాగా దెబ్బతిందని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. అమెరికా దాడులలో దెబ్బతిన్న ఫోర్డో అణు కేంద్రంపై కూడా ఇజ్రాయెల్ దాడులకు దిగింది. అక్కడ అణు కార్యక్రమాల పునరుద్ధరణ జరుగకుండా విధ్వంసానికి పాల్పడింది.

## జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు

## హెూం మంత్రి అనిత

సింగయ్య అనే వ్యక్తి మృతి వ్యవహారంలో వైసీపీ అధినేత జగన్ చేసిన ట్వీట్ పై రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నేతలు దారుణంగా దిగజారారని మండిపడ్డారు. అమరావతిలోని సచివాలయంలో నేడు ఆమె మీడియాతో మాట్లాడుతూ, రాజకీయ నాయకుల వ్యాఖ్యలను ప్రజలు నిశితంగా గమనిస్తారని, జగన్ వ్యాఖ్యలు హింసను ప్రోత్సహించేలా ఉన్నాయని ఆరోపించారు."పది అడుగుల రోడ్డులో (10 ఎలా వెళ్లాలో కూడా వైసీపీ నేతలకు తెలియదా? పరామర్శ పేరుతో జగన్ రోడ్‌షో నిర్వహించారు. సొంత పార్టీ కార్యకర్త కారు కింద పడినా పట్టించుకోకపోవడం అత్యంత దారుణం. గాయపడిన వ్యక్తిని దయ లేకుండా (%అశీ ఎవతీఎఎ% ) పక్కకు లాగి ముళ్లపొదల్లో పడేశారు. సకాలంలో ఆసుపత్రికి తరలించి ఉంటే బహుశా ఆ వ్యక్తి ప్రాణాలు దక్కేవేమో. జగన్‌కు రాజకీయ లబ్ధి తప్ప మనుషుల ప్రాణాలంటే లెక్కలేదా? ఇద్దరు వ్యక్తులు చనిపోయినా జగన్ తన పర్యటనను యథావిధిగా కొనసాగించారు" అని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు."చేసిన తప్పును సమర్థించుకోవడం ఇంకా దారుణం. జగన్ రాజకీయ ముసుగులో ఉన్న నేరస్థుడు. సత్యసాయి జిల్లాకు వెళ్లినప్పుడు కూడా రచ్చరచ్చ చేశారు. పొదిలి వెళ్లినప్పుడు మహిళలు, పోలీసులపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. రెంటపాళ్లకు వెళ్లినప్పుడు కూడా పోలీసులు ఎంత చెప్పినా వినలేదు. పరామర్శకు ఎలా వెళ్లాలో 20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్న వ్యక్తికి తెలియదా? కేవలం బలప్రదర్శన చేయడానికే జగన్ బయటకు వస్తున్నట్లుంది. రప్పా రప్పా అంటే తప్పేంటని అడగడం ఆయన మానసిక స్థితిని తెలియజేస్తోంది" అని అనిత విమర్శించారు. జగన్ లాంటి వ్యక్తులకు రాజకీయాల్లో స్థానం లేదని, హింసను ప్రేరేపించేలా మాట్లాడటం ఆయనకు తగదని హెూంమంత్రి అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులు సహాయం చేస్తారని, గాయపడిన వారిని దగ్గరుండి ఆసుపత్రికి తరలిస్తారని గుర్తుచేశారు. "ఏదో వాహనం ఢీకొందన్న సమాచారం మేరకే ఎస్పీ తొలుత అలా మాట్లాడారు. కానీ, వీడియోలు చూసిన తర్వాత కేసును మార్చామని అదే ఎస్పీ స్పష్టం చేశారు కదా" అని అనిత వివరించారు. కార్యకర్తలను రెచ్చగొట్టే ధోరణిని జగన్ అవలంబిస్తున్నారని మంత్రి అనిత ఆరోపించారు. "గతంలో మేం ఆంక్షలు విధించామా?' అని ఎదురు ప్రశ్నించడం విడ్డూరంగా ఉంది. మీరు చేసినవన్నీ మర్చిపోయి ఇప్పుడు మాట్లాడటం దారుణం. ఐదేళ్లపాటు ప్రతిపక్ష నాయకులను రోడ్డు మీదకు రానిచ్చారా? ట్వీట్లు, మీడియా సమావేశాల్లో జగన్ చెప్పేవన్నీ అబద్ధాలే" అని మంత్రి అనిత తీవ్రంగా విమర్శించారు.

## అమెరికాపై ఇరాన్ ప్రతీకారం



టెహ్రాన్ : గల్ఫ్ దేశం దోహాలోని అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ భీకర దాడికి దిగింది. ఆ రు క్షిపణులతో ఖతార్‌లోని పలు అమెరికా స్థావరాలను ఎంచుకుని దాడి జరిపింది. ఖతార్ రా జధాని అయిన దోహా బాంబు పేలుళ్లతో దద్దరిల్లింది. అమెరికా దాడులకు ప్రతీకారంగా 24 గంటల్లో పలు ప్రాంతాల్లోని అమెరికా సైనిక స్థావరాలు ఇతర కేంద్రాలపై దాడులకు దిగుతామని ఇరాన్ సోమవారం హెచ్చరించింది. వెనువెంటనే ఖతార్‌పైకి దాడులకు పాల్పడింది. ఆపరేషన్‌బేషరతు ఫతా పేరిట ఈ దాడి నిర్వహించింది. వరుసగా సాగిన ఆరుక్షిపణి దాడులతో ప్రస్తుత పశ్చిమాసియా యుద్ధం మరిన్ని ప్రాంతాలకు విస్తరించే ముప్పు ఏర్పడింది. ఇరాన్ బెదిరింపుల నేపథ్యంలో ముందుగానే దోహా తమ గగనతలం నుంచి విమానాల రాకపోకలను నిలిపివేసింది. దీనితో పలు అంతర్జాతీయ విమానాలకు బ్రేక్‌లు పడ్డాయి. దోహా శివార్లలోని అల్ ఉడెడ్ వైమానిక స్థావరం వద్ద 10000 మంది అమెరికా సైనికులు ఉంటారు. దీనిని యుఎస్ సెంట్‌కామ్ స్థావరంగా వ్యవహరిస్తారు. ఇక్కడ బ్రిటిష్ సైన్యం కూడా విధుల్లో ఉంటుంది. ఖతార్‌లోని అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ దాడిపై వెంటనే ప్రెసిడెంట్ ట్రంప్ స్పందించారు. వైట్‌హౌస్‌లోని ప్రత్యేక సిట్యుయేషన్ రూంలో రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్, సైనికాధికారులు, ఉన్నత స్థాయి సలహాదార్లతో భేటీ అయ్యారు. అమెరికా తీవ్రస్థాయి అతిక్రమణలకు పాల్పడినందున తాము సాగించే ప్రతీకార దాడులు ఆరంభమయ్యాయనిఇరాన్ అధికారిక టీవీ ప్రకటించింది. దోహాపై దాడుల గురించి ఇరాన్ జాతీయ భద్రతా మండలి ప్రకటన వెలువరించింది. తమ దేశంపై అమెరికా ఆరు క్షిపణులను ప్రయోగించినందున తాము కూడా ఇదే సంఖ్యలో మిస్సైల్స్ వాడినట్లు తెలిపారు. ఖతార్ రాజధాని దోహా మీదుగానే అమెరికా ఇతర దేశాలకు పలు విమానాలు వెళ్లుతాయి. గల్ఫ్ ప్రాంతంలోని విమానాల ప్రయాణ కూడలి కేంద్రంగా దోహాకు పేరుంది. ఇరాన్ ప్రతీకార దాడుల తరువాత దోహాలో హై అలర్ట్ ప్రకటించారు. స్కూళ్లు, కార్యాలయాలు మూసివేశారు. ట్రాఫిక్ స్తంభించిపోయింది. ప్రజలు తదుపరి సమాచారం వరకూ ఇండ్లలోనే ఉండాలని మైకులలో సందేశాలు వెలువరించారు. ఖతార్‌తో పాటు ఇరాక్, ఉక్రెయిన్ ఇతర ప్రాంతాలలో కూడా అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులకు దిగినట్లు వెల్లడైంది. వీటి వివరాలు వెల్లడికాలేదు. ఇరాక్‌లోని ఐన్ అల్ అసాద్‌లో ఉన్న అమెరికా ఎయిర్‌బేస్ వద్ద ఉన్న వైమానిక రక్షణ వ్యవస్థను రక్షించుకునేందుకు అమెరికా రక్షణ వర్గాలు చర్యలు చేపట్టాయి. ఈ మేరకు వైట్‌హౌస్ ప్రకటన వెలువరించింది.

## ఏడాదిన్నర అవుతున్నా.. ఏం చేస్తున్నారు?




హైదరాబాద్ :స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హై కో ర్టు తీర్పును రిజర్వు చేసింది. రాష్ట్రంలోని సర్పంచ్‌ల పదవీ కాలం జనవరి 31, 2024వ తేదీన ముగిసింది. నాటి నుంచి ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో పంచాయతీ పాలన కొనసాగుతోంది. ఈ క్రమంలో పదవీకాలం ముగిసిన ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలన్న నిబంధన మేరకు నల్గొండ, ని ర్మల్, జనగాం, కరీంనగర్ జిల్లాలకు చెందిన ఆరుగురు వ్యక్తులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై సోమవారం జస్టిస్ మాదవిదేవి వి చారణ చేపట్టారు. గత డిసెంబర్‌లో జరిగిన విచారణలో ఫిబ్రవరిలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా తేదీలు వెల్లడిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ దానికి అనుగుణంగా ఎలాంటి చర్యలు చేపట్టలేదని పిటిషనర్ల త రపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. పంచాయతీలకు పాలక వర్గం లే కుండా ఉండవద్దని సుప్రీం కోర్టు తీర్పులు చెపుతున్నట్లు వారు కోర్టుకు తెలిపారు. నిబంధనల ప్రకారం ఎన్నికలైనా నిర్వహించండి, లేదా పాత సర్పంచులనే కొనసాగించాలని పిటిషనర్లు తమ వాదనను వినిపించారు. దీనిపై రా ష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘం తమ వాదనలు వినిపించగా, పంచాయతీల పదవీ కాలం ముగిసి ఏడాదిన్నర అవుతున్నా ఏం చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. న్ని రోజుల్లో ఎన్నికలు నిర్వహిస్తారో చెప్పాలని ధర్మాసనం ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం తెలిపిందని మరి ఇప్పటి వరకు ఎందుకు నిర్వహించలేదని హైకోర్టు నిలదీసింది. రాష్ట్రంలో కులగణన సర్వే కారణంగా జాప్యం జరిగిందని, మరో 30 రోజుల గడువు కావాలని ప్రభుత్వం తరపున న్యాయవాది ధర్మాసనాన్ని కోరగా, నిబంధనల ప్రకారం ఎన్నికలు జరపకుండా ఏం చేస్తున్నారని ఎన్నికల సంఘాన్ని హైకోర్టు నిలదీసింది. ప్రభుత్వం ఆలస్యం చేస్తే సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎన్నికలు నిర్వహించే అధికారం రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఉంది కదా అని హైకోర్టు ప్రశ్నించింది. దీంతో పోలింగ్ కేంద్రాలు, భద్రత వంటి అంశాల్లో ప్రభుత్వ సహకారం అవసరమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. ప్రభుత్వం తమ ప్రక్రియను పూర్తి చేస్తే ఎన్నికల నిర్వహణ చేపడతామని స్పష్టం చేసింది. ఎన్నికలు నిర్వహించడానికి 60 రోజుల గడువు కావాలని ఎన్నికల సంఘం కోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది.

## కొండాపూర్ మండల కేంద్రంలో ప్రారంభమైన ఆధార్ సేవలు



సత్యమేవ జయతే కొండాపూర్ కొండాపూర్ మండల కేంద్రంలోని ఫినో పేమెంట్స్ బ్యాంకు నందు సోమవారం నుంచి ఆధార్ సేవలు ప్రారంభమయ్యాయి. కావున చిన్న పిల్లల ఆధార్ కార్డులు, ఆరు సంవత్సరాలు నిండిన పిల్లలకు కూడా ఆధార్ కార్డులు అప్డేట్ చేయబడును, ఫోన్ నెంబర్లు అప్డేట్ చేయబడును, మెదక్ జిల్లా ఆంధ్ర ప్రదేశ్ అని ఉంటే తెలంగాణ సంగారెడ్డి జిల్లా అని మళ్లీ అప్డేట్ చేయబడును, తర్వాత ఆధార్లో కొత్త ఫోటో కూడా అప్డేట్ చేయబడును. కావున ఆసక్తి గలవారు ఫినో పేమెంట్స్ బ్యాంకు నందు వచ్చి అప్డేట్ చేసుకోవాలని బ్యాంకు నిర్వాహకుడు జై భాస్కర్ తెలియజేశారు. పూర్తి వివరాల కోసం ఫోన్ నెంబర్ 8790 479375 నెంబర్ కి కాల్ చేయగలరని కోరారు.

## తరాలుగా సాగు చేసుకుంటున్న భూమిపై యజమాన్య పు హక్కులు కల్పించండి

## జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం

## మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ ..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. దుప్చర్ల గ్రామం బొమ్మరాసపేట్ మండలం నాటి మహబూబ్నగర్ నేటి వికారాబాద్ జిల్లాలోని గల గ్రామస్తులు ముఖ్యంగా దళితులు దాదాపుగా 200 సంవత్సరాల నుంచి దుప్చర్ల గ్రామంలో గల పెద్దవాగు సమీపాన దాదాపుగా 40 ఎకరాల మిగులు భూమిని ఈ నిరుపేదలు వాళ్ళ పూర్వికులు నుండి సాగు చేసుకుని బ్రతుకుతూ నాటి నుంచి నేటి వరకు యాజమాన్యపు హక్కుల కోసం తిరగని ప్రభుత్వ కార్యాలయాలు లేవు అయినను వారికి యాజమాన్యపు హక్కులిచ్చి వారికి న్యాయం చేసినటువంటి ఏ అధికారి కూడా లేడు.

సోమవారం ఎంఆర్ పి ఎస్ ప్రధాన కార్యదర్శి సుభాష్ మరియు మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ గారికి ఈ పేద రైతుల విన్నపాన్ని వినతిపత్రం రూపంలో విన్నవించడం జరిగింది..ఈ కార్యక్రమం లో రైతులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు డుమ్మా..



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : ప్రజా సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రజావాణి (%ూతీఖుయఖుఙుఅఱ%) కార్యక్రమం నిర్వహిస్తున్నది. ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్లతోపాటు మండల రెవెన్యూ కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో ఉంటూ ప్రజల విజ్ఞప్తులను స్వీకరిస్తారు. అయితే కొన్నిచోట్ల అధికారుల అలసత్వంతో ఈ కార్యక్రమం అభాసుపాలవుతున్నది.

మల్యాల మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు డుమ్మా కొట్టారు. ఉదయం 10.50 గంటలు దాటినప్పటికీ ఏ ఒక్క శాఖ అధికారి కూడా రాకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అధికారులు డుమ్మా కొడితే అర్జీలను ఎవరికి ఇవ్వాలని అడుగుతున్నారు. ఈ విషయమై మండల తాసిల్దార్ వసంతను వివరణ కోరేందుకు ప్రయత్నించగా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లినట్లు సిబ్బంది తెలిపారు.

### బారికేడ్ల మధ్య ఇరుక్కుపోయిన ఆర్టీసీ బస్సు.. ఇబ్బందులుపడ్డ ప్రయాణికులు




సత్యమేవ జయతే - వరంగల్ వరంగల్ : వరంగల్ నుంచి ప్రయాణికులతో ఖమ్మం వెళుతున్న ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సు (TG03T1321) శివనగర్ అండర్ బ్రిడ్జ్ బారికేడ్ల మధ్య ఇరుక్కుపోయింది. బస్సు పై ఎత్తుగావున్న భాగం కొంత పాక్షికంగా దెబ్బతింది. బారికేడ్లకు తగిలిన విషయం గుర్తించిన డ్రైవర్ వెంటనే బస్సును నిలిపివేశాడు.పరిస్థితిని గమనించి బస్సును ముందుకు తీసుకువెళ్లడానికి టైర్లలో గాలిని తొలగించి బయటకు తీశారు. అండర్ బ్రిడ్జి కింద బస్సు ఇరుక్కుపోవడంతో సుమారు అరగంట పాటు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. వాహనదారులు ఇబ్బంది పడకుండా ట్రాఫిక్ పోలీసులు భారీ వాహనాలను దారి మళ్లించారు.

# విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్నాయని.. హాజీపూర్లో హరితహారం చెట్ల నరికివేత



సత్యమేవ జయతే - ఆదిలాబాద్ ఆదిలాబాద్ : హరిత తెలంగాణ లక్ష్యానికి విద్యుత్ అధికారులు తూట్లు పొడుస్తున్నారు. కరెంట్ తీగలకు అడ్డుగా వస్తున్నాయని పచ్చని చెట్లను విచణారహితంగా నరికివేస్తున్నారు. విద్యుత్ వైర్లను తాకుతున్న కొమ్మలను కాకుండా మొత్తం కొమ్మలను నరుకుతూ మోడుగా మారుస్తున్నారు. గ్రామాలు పచ్చదనంతో ఫరిడవిల్లాలనే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణకు హరితహారం కార్యక్రమం చేపట్టింది. ఇందులో భాగంగా రహదారులకు ఇరు వైపులా పెద్దఎత్తున మొక్కలను నాటింది. ప్రస్తుతం అవి ఏపుగా పెరిగి పచ్చదనంతోపాటు నీడను పంచుతున్నాయి.

అయితే హాజీపూర్ మండల కేంద్రం నుంచి టీకనపల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో కరెంటు తీగలకు అడ్డుగా వస్తున్నాయని విద్యుత్ శాఖ అధికారు ఇటీవల చెట్లను నరికి వేశారు. అయితే చెట్లను నరకాలంటే అటవీ శాఖ అధికారుల అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. వివాహాది శుభకార్యాలకు అడవి నుంచి పాల పొరుకను తీసుకొచ్చి పచ్చని పందిరి వేస్తారు. ఆలా తెచ్చుకొనే గ్రామాల రైతులకు జరిమానా విదిస్తున్న అటవీ శాఖ అధికారులకు చెట్ల నరికి వేత కనిపించటం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

## అందరు ఉన్న అనాథలా మరిన గట్టమ్మ..

## ముదిమి వయసులో దాతల సాయం కోసం ఎదురు చూపు



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : ముదిమి వయసులో మనుములు, మనమరాళ్లతో సతోషంగా గడపాల్సిన ఆ వృద్ధురాలిని విధి వంచించింది. రక్తం పంచుకుని పుట్టిన బిడ్డలు ఉన్నా కూడా బుక్కెడు బువ్వ, గుక్కెడు నీళ్ల కోసం ఆ తల్లి పరుల సాయం కోసం ఎదురు చూస్తున్నది. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ అనాథగా మారిన ఆ వృద్ధురాలి జీవితం దినదినగండం నూరేళ్ల ఆయుష్షుగా మారింది. ఆ అభాగ్య జీవికి మానవతా హృదయంతో స్పందించి కొంతమంది అండగా నిలిచి గూడు కల్పించారు.

వివరాల్లోకి వెళ్తే..అందరు ఉన్నా ఓ అవ్వను అనాథలా తయారు చేసింది పేదరికం. పెద్దపల్లి జిల్లాలోని మండలం పెద్దకల్వల గ్రామానికి చెందిన శ్రీరాం పోచాలు-గట్టమ్మ దంపతులకు నలుగురు సంతానంలో ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అందరికి పెళ్లిళ్లు అయిపోయి వారికి పిల్లలు కాగా ఎవరి పందాన వారు బతుకుతున్నారు. కొడుకులు రాజేశం, లింగయ్యలు కల్లుగీస్తూ కులవృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న క్రమంలో వారి తండ్రి శ్రీరాం పోచాలు అనారోగ్యంతో దాదాపు 10 ఏండ్ల క్రితం మృతి చెందడంతో అప్పటి నుంచి గట్టమ్మ(85)కు కష్టాలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే ఆ కుటుంబానికి పెద్దకొడుకుగా ఉన్న రాజేశం అనారోగ్యం బారిన పడి మృతి చెందాడు. కొంత కాలానికి చిన్నకొడుకు లింగయ్య తాడిచెట్టుపై నుంచి పడడంతో మృతి చెందాడు. ఆర్థికంగా చితికి పోయిన కుటుంబాలకు మరింత ఆర్థిక భారం పెరిగింది. దీంతో గట్టమ్మను నా అని ఆదుకునే వారే కరవు కావడంతో కొంతమంది గ్రామస్తులు మానవత్వంతో స్పందించారు. గట్టమ్మ కోసం బడిపక్కన గోడవెంట టార్పాలిన్ కవర్లు, పరదాలతో పందిరివేసి ఆశ్రయం కల్పించారు. అయితే వర్షాకాలంలో ముసురు వానలు, గాలి దమారాలు వస్తే ఆ చిన్న గూడు కూడా చెదిరిపోయే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వంతో పాటు ఎవరైనా దాతలు ముందుకొచ్చి గట్టమ్మకు కూడు, గూడు కల్పించి మానవత్వంతో ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి..



సత్యమేవ జయతే - పెద్దపల్లి పెద్దపల్లి : శతాబ్ద కాలంగా కార్మికవర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లుగా తీసుకొచ్చి వాటి అమలుకు నిరసనగా వచ్చే 9న సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు తెలిపారు. కలెక్టరేట్ మీటింగ్ హాల్లో కలెక్టర్ కోయ శ్రీహర్షకు సోమవారం సమ్మె నోటీస్ అందజేశారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. 4 లేబర్ కోడ్లను అమలు చేసేందుకు బీజేపీ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19(1)సీ, ఆర్టికల్ 21, 24, 39(డీ)కి విరుద్ధమైన కోడ్స్ అమలు జరిగితే కార్మికులు ఉద్యోగ భద్రత, ఉపాధి కోల్పోతారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరిగే సమ్మెలో సింగరేణి, ఎన్టీపీసీ, బసంత్నగర్ తదితర పరిశ్రమంలో పనిచేసే కార్మికులు, సంఘటిత సంఘటితరంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు వీ చందర్, జిల్లా ఉపాధ్యక్షులు మేకల సతీష్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్, టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇసంపల్లి రాజేందర్, జిల్లా అధ్యక్షుడు తోకల రమేష్, ఐఎఫ్టీయూ నాయకులు కృష్ణ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేయాలి



సత్యమేవ జయతే - కొత్తగూడెం

కొత్తగూడెం : అబద్దపు, మోసపూరిత వాగ్దానాలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం టైం పాస్ రాజకీయాలతో ప్రజల జీవితాలతో ఆడుకుంటుందని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను, 420 హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన్నప్పటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లోని వార్డులు మొత్తం మురికికుపంగా మారాయని, మురికి గుంటల వద్ద కనీసం బ్లీచింగ్ చల్లే నాథుడు కూడా లేరని ఆవేదన వ్యక్తం చేశారు.

వర్షాకాలం సీజన్ కావడంతో ముఖ్యంగా గ్రామాల్లో దోమలు, ఈగలతో ప్రజలు విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందని, బ్లీచింగ్ చల్లే పరిస్థితి కూడా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాగే గ్రామాల్లో వీధి దీపాలు వెలిగే పరిస్థితి లేదని విమర్శించారు. అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, పైలట్ ప్రాజెక్ట్గా తీసుకున్న గ్రామ పంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్లను నియమించి తక్షణమే అక్కడ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మేనేజర్కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వేముల ప్రసాద్ బాబు, పల్లపు రాజు, పార్టీ సీనియర్ నాయకులు ఎండి.హుస్సేన్, రామిళ్ల మధుబాబు, ఖాజభక్ష్, మాజీద్, మునీర్, షమ్మీ, మొయినుద్దీన్, పూర్ణచందర్, అజ్మీరా విజయ్, తుంగ కనకయ్య, ఆర్ శ్రీనివాస్, శ్రీదేవి, శైలజ, కోమల, సుందర్ పాసి, ఆశ, మాధవి, స్వర్ణ, లక్ష్మి, కమల, విజయ, జి. విజయ, సుహాని, మహేశ్వరి, రమణ, శ్రావణ్, నసీమా, మహబూబ్, షేక్ బాజీ, షేక్ బిబి, సత్యవతి, షేక్ కమరన్నిస, అశోక్, సూరి, మజీద్, కాజా, నగేశ్, నాగరాజు, బాబు జానీ, షణ్ముఖ, సిద్దు, బన్ను, అమన్, రాజ మల్లయ్య పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



# పెండింగ్ బిల్లులు చెల్లించాలని కలెక్టరేట్ ఎదుట విద్యార్థుల ధర్నా

సత్యమేవ జయతే : నిజామాబాద్ నిజామాబాద్ : బెస్ట్ అవైలబుల్ స్కూల్ పెండింగ్ బిల్లులు చెల్లించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల బెస్ట్ అవైలబుల్ స్కీం కింద చదువుతున్న ఎస్సీ, ఎస్టీ వెనుకబడిన సామాజిక వర్గం విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 26,000 మంది విద్యార్థులు ఈ స్కీంలో చదువుతుండగా ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు 300 కోట్ల రూపాయల ఫీజు బకాయిలు పాఠశాలలకు చెల్లించకపోవడంతో పాఠశాలల యజమాన్యం ప్రస్తుత విద్యా సంవత్సరంలో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద విద్యార్థులను చదువుకోడానికి అనుమతించకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అయోమయంలో పడిందన్నారు. పాఠశాలలు ప్రారంభమై 12 రోజులు గడుస్తున్నా కూడా విద్యాసంస్థల నుంచి తల్లిదండ్రులకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాచారం లేదన్నారు. ప్రభుత్వం తరఫునుంచి రావాల్సిన బకాయి రావడంలేదని, కావాలనుకుంటే ఫీజులు చెల్లించి పాఠశాలకు పంపాలని లేనిపక్షంలో పిల్లల్ని పాఠశాల తీసుకురావద్దని యాజమాన్యం చెప్పడంతో గత్యంతరం కలెక్టర్‌కు తమ గోడు విన్నవించుకోవడానికి వచ్చామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం బకాయిలు చెల్లించి పిల్లలను ఆదుకోవాలన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు కలెక్టర్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు.



# కాంగ్రెస్ పాలనలో పడకేసిన పారిశుధ్యం : మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

సత్యమేవ జయతే – ఇల్లెందు

ఇల్లెందు : కాంగ్రెస్ పాలనలో పారిశుధ్యం పడకేసిందని, ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దిండిగల రాజేందర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు పిలుపుమేరకు ఇల్లెందు నియోజక వర్గం పరిధిలో అన్ని పంచాయతీ కార్యాలయాల ముందు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ధర్నా నిర్వహించి వినతిపత్రాలు అందజేశారు. ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ముందుగా జగదాంబ సెంటర్ దిండిగాల కార్యాలయం నుండి మోటార్ సైకిల్ ర్యాలీ ప్రారంభించి పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, గోవిందు సెంటర్ మీదుగా పార్టీ శ్రేణులు మున్సిపల్ కార్యాలయం చేరుకున్నారు. మున్సిపల్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో హరిప్రియ నాయక్, దిండిగల రాజేందర్ పాల్గొని మాట్లాడారు.

గత 18 నెలలుగా కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించిన అభివృద్ధి పనులను మళ్లీ ప్రారంభిస్తూ ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక ఇల్లెందు నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఒక్క పని కూడా ప్రారంభించలేదన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక శ్రద్ధతో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా, ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా శానిటేషన్ కార్యక్రమాలతో, సైడ్ డ్రైనేజీల్లో నీరు నిల్వకుండా చెత్తాచెదారం తొలగించే కార్యక్రమం నిర్వహించింది. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ముందస్తు కార్యక్రమాలు ఏమి జరపకుండానే గతంలో నిర్వహించిన పనులు అన్నిటిని బంద్ పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు దుయ్యబట్టారు. ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలన్నారు.

అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ అంకుశావల్లికి మున్సిపాలిటీ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, సుదర్శన్ రంగనాథ్, లాల్ సింగ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, వార్డు కౌన్సిలర్, 2వ వార్డు కటకం పద్మావతి, శ్యామల మాధవి 5 వార్డు, తోట లలిత శారద ఆరో వార్డు, జెకె శ్రీను 11వ వార్డు, సంద బిందు 14వ వార్డు, చీమల సుజాత 17వ వార్డు, యలమందల వీణ వాసు ఐదో వార్డు, వాంకుడు తార 24 వ వార్డు, కడగంచి పద్మ 13వ వార్డు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



# విద్యా, వైద్య రంగంలోని అవినీతిపై ఉక్కుపాదం మోపాలి



సత్యమేవ జయతే – హనుమకొండ

హనుమకొండ : విద్యా, వైద్యంలో జరుగుతున్న అవినీతిపై ఉక్కు పాదం మోపాలని అవినీతి దళారి నిర్మూలన సంస్థ వ్యవస్థాపకుడు పుల్లూరి కుమారస్వామి డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. విద్య, వైద్యం రంగాలు నేడు కార్పొరేట్ రంగానికి చెందిన వ్యక్తులకు కాసుల వర్షం కురిపిస్తుంది. అధికారుల అలసత్వం, అవినీతి కారణంగా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ రెండు రంగాలు సామాన్య ప్రజలకు అందకుండా అందని ద్రాక్షల కార్పొరేట్ శక్తులకు బంగారు గుడ్లు పెట్టే బాతుల వ్యాపారమైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో సైతం మానవతా విలువలను పక్కన పెడుతూ రోగుల పరిస్థితి ఎరగాచుపెడుతూ అవసరం లేని చికిత్సలు, స్కాన్లు ఖరీదైన మందులు ఐసియుల పేర్లు చెబుతూ కోట్ల రూపాయల దోచుకుంటున్నారని విమర్శించారు. కొన్ని ప్రైవేట్ దవాఖానల్లో అర్హతలలేని డాక్టర్స్ పనిచేయటం బాధాకరం అన్నారు. విద్యారంగానికి వస్తే ప్రైవేట్ స్కూల్స్ కాలేజీల్లో హంగులు ఆర్భాటాలు చేస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను ఆర్థికంగా నష్టపరుస్తూ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయకుండా ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో సరైన వారినే ఎన్నుకోవాలన్నారు. అలాగే అవినీతి నిర్మూల కోసం ప్రభుత్వం కఠిన చట్టాలు తీసుకువస్తూ ప్రతి జిల్లాలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్వరంగల్ జిల్లా ఉమ్మడి అధ్యక్షులు సుద్దాల అనిల్ కుమార్, వరంగల్ జిల్లా కన్వీనర్ గాదగోని శ్రీనివాస్, జీకే రవి, కే బాబురావు , అంబాల ఆనందం, కే.ప్రశాంతు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం : ఎంపీ మల్లురవి

సత్యమేవ జయతే – మహబూబనగర్ మహబూబనగర్ : అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్, వెల్దండ గ్రామాల్లో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు ఎంపీ ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు వస్తాయని ఎవరూ అధైర్యపడవద్దని తెలిపారు.రాష్ట్రంలో పేదలందరికి సొంతింటి కలను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్, నాయకులు భూపతి రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్, సంజీవ్ కుమార్, వెంకట్ రెడ్డి, హరికిషన్, కేశమల్ల కృష్ణ, జర్పుల శ్రీను, రషీద్, జక్కుల శ్రీను యాదవ్ తదితరులు ఉన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పేదలకు లబ్ధి.. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్



సత్యమేవ జయతే – హుజురాబాద్ హుజురాబాద్ : సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా ఆపదలో ఉన్న పేదలకు లబ్ధి చేకూరుతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలు, రెండు పట్టణాలకు చెందిన 198 మంది లబ్ధిదారులకు రూ.75లక్షల67వేల విలువ గల చెక్కులను సోమవారం లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## డంపింగ్ యార్డ్ ఏర్పాటును విరమించుకోవాలని కలెక్టర్ కు వినతి



సత్యమేవ జయతే – హుజురాబాద్ హుజురాబాద్ : హుజురాబాద్ మండలం సిర్సపల్లి శివారులో డంపింగ్ యార్డ్, విద్యుత్ ఉత్పత్తి కర్మాగార ఏర్పాటును తక్షణమే విరమించుకోవాలని కరీంనగర్లో జరిగిన ప్రజావాణిలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, గ్రామస్తులు కలిసి సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు వల్ల సిర్సపల్లితో పాటు చుట్టుపక్కల పది గ్రామాల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని, శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో పాటు అనేక రకాల అనారోగ్య సమస్యలకు లోనయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

అలాగే, ఈ ప్రాంత రైతులు వ్యవసాయ భూములు నష్టపోయే అవకాశం ఉందని, భూసారం తగ్గి పంటల దిగుబడి తగ్గిపోతుందని తెలిపారు. ప్రాజెక్టును తక్షణమే ఆపివేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ ఈ అంశంపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ పీఏసీఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండారెడ్డి, హుజురాబాద్ మండల వైస్ ఎంపీపీ బండి రమేష్, బీజేపీ రాష్ట్ర నాయకులు సింగిరాల రామరాజు, పోతిరెడ్డిపేట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చెన్నోజు రమేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి ఎడ్ల బిక్షపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఏఐఎస్‌పీఎస్‌పీ ఆధ్వర్యంలో ధర్నా



సత్యమేవ జయతే – వరంగల్ వరంగల్ : పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ వరంగల్ కలెక్టరేట్ ఎదుట ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కొత్త పెన్షన్ పద్ధతి ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎసరుపెట్టే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఫైనాన్స్ బిల్లులో చేర్చి ఆకస్మాత్తుగా ఈ ఏడాది మార్చి నెల 25వ తేదీన లోకసభలో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించారని తెలిపారు.

కొత్త పద్ధతి పెన్షన్ విధానాన్ని అడ్డుకోవాలని ఉద్దేశంతో ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ ఉద్యమ నిర్మాణానికి నడుం బిగించిందని, ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ఒకే రోజు అన్ని జిల్లాల కలెక్టర్ల ద్వారా ప్రధానమంత్రి కి లేఖలు పంపేందుకు శ్రీకారం చుట్టినట్లు పెన్షనర్లు తెలిపారు. వేల సంఖ్యలో పెన్షనర్ల సంతకాలు సేకరించి వాటిని కలెక్టర్ ద్వారా ప్రధానమంత్రకి పంపిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ సత్య శారదకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు కే సుధీర్ బాబు, ఎన్ సదానందం, పెద్దయ్య, మనోహర్, వీరస్వామి, వీరయ్య, సాంబయ్య, ప్రకాష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ చేయాలని బ్యాంక్ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా



సత్యమేవ జయతే – ములుగు ములుగు : పూర్తిగా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ములుగు మండలంలోని జంగాలపల్లి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజాద్ పాషా మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా రెండు లక్షల లోపు రుణాలన్నింటిని మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలన్నారు. జిల్లాలో కేవలం 30 శాతం మంది రైతులకు మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్నాయని, కావున పాణి నకల్ ద్వారా తీసుకున్న రుణాలు కూడా మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జిల్లాలో కేవలం ఆయా బ్యాంకుల పరిధిలో రైతులకు 60 శాతం మంది రైతులకు మాత్రమే రుణాలు మాఫీ అయినాయని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయాలని లేనిచో రైతాంగం ఎన్నికల్లో బుద్ధి చెప్తారని ఆయా ప్రభుత్వాలను హెచ్చరించారు. ధర్నా అనంతరం యూనియన్ బ్యాంక్ జంగాలపల్లి మేనేజర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంకిడి కృష్ణయ్య, ఆర్ బిక్షపతి, ఆవుల ఐలయ్య, ఎండీ అబ్దుల్ నబీ, తోట శాంతమ్మ, మహారాజు నారాయణ, లక్ష్మి పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు :

సత్యమేవ జయతే – నల్గొండ

నల్గొండ : ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం భూదాన్ పోచంపల్లి మండలం జలాల్‌పూర్ గ్రామం పరిధిలోని 80 సర్వే నంబర్లలోని భూమిలో నిరుపేదలు, గ్రామస్తులు గుడిసెలు వేశారు. ఈ విషయం తెలిసిన ఆర్డీఓ సంఘటన ప్రదేశానికి చేరుకుని బాధితులతో మాట్లాడారు. ప్రభుత్వం సర్టిఫికెట్ ఇస్తే లీగల్ అవుతుందని, లేకుంటే భూమిని ఆక్రమిస్తే చట్టరీత్యా శిక్షార్హులవుతారన్నారు. గ్రామంలో అర్హులైన పేదలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ అధికారులకు దరఖాస్తు చేసుకుంటే జిల్లా కలెక్టర్‌కు పంపించి వారి ఆదేశాల మేరకు సర్వే చేసి అర్హులైన పేదలను గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేయడం పొరపాటు అని, వెంటనే తొలగించాలని సూచించారు. కాగా తమ గ్రామానికి చెందిన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, భూమిలేని పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చేంతవరకు గుడిసెలు తొలగించేది లేదని బాధితులు డిమాండ్ చేశారు. తమ గ్రామానికి చెందిన భూమిలో వేరే వ్యక్తులకు కేటాయిస్తున్నారని, అధికారులకు పలుమార్లు దరఖాస్తు చేసుకున్నామని, నేటికీ ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 25న తాసిల్దార్ కార్యాలయం వద్దకు వచ్చి అర్హులైన పేదలందరు అధికారులకు దరఖాస్తులు సమర్పిస్తామని తెలిపారు. జలాల్‌పూర్ చెరువులో పడి యువకులు చనిపోయినా నేటికి రక్షణ చర్యలు చేపట్టలేదన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు తమపై నిర్లక్ష్యం వహిస్తున్నారని, పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఆదుకోవాలని బాధితులు కోరారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ పి.శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ గౌడ్, ఎంపీఓ మజీద్, ఎం ఆర్ ఐ గుత్తా వెంకట్ రెడ్డి, ఎస్ఐ కంచర్ల భాస్కర్ రెడ్డి, నాయకులు గోరంటి ప్రదీప్ రెడ్డి, నక్క శ్రీనివాస్ రెడ్డి, పాలకూర ఆగయ్య, ప్రసాదం విష్ణు, కోట రామచంద్రారెడ్డి, మంచాల మధు, బైరు బాలరాజు, గుండ్ల భాస్కర్, పర్వతం రంగయ్య, శాపాక స్వామి, బైరు శివాజీ, గుండ్ల శ్రీరాములు, గుండ్ల మహేశ్, పరమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.





# మేకల అభినవ్ స్ఫూర్తిగా క్రీడల్లో రాణించాలి :
# ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

సత్యమేవ జయతే – కోదాడ కోదాడ : కోదాడ పట్టణ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో చాటిన చదరంగం క్రీడాకారుడు మేకల అభినవ్‌ను ఆదర్శంగా తీసుకుని యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. సోమవారం అభినవ్ 35వ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆయన కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిన్న వయస్సులో అభినవ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం క్రీడా ప్రపంచానికి తీరని లోటన్నారు. ఆయన పేరుతో నిర్మించిన స్టేడియాన్ని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

– విద్యార్థినికి సన్మానం

పది పరీక్షా ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానం సాధించిన విద్యార్థిని తాళ్లూరి రేఖాశ్రీని ఎమ్మెల్యే నగదు బహుమతితో సత్కరించి, ఉపాధ్యాయులను అభినందించారు. భవిష్యత్‌లో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించేందుకు మండల విద్యాధికారి, హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల క్రీడా మైదానంలో అంతర్జాతీయ మాదక ద్రవ్య, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.డి సలీం షరీఫ్, ఎడమ కాల్వ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మినారాయణరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ తిరుపతమ్మ, సుధీర్, వైస్ చైర్మన్ ఎస్కె బషీర్, పార సీతయ్య, పైడిమర్రి సత్యబాబు, మేకల వేంకటేశ్వర్లు,



అరుణ, ఎస్.కె నయీం, దొంగరి శ్రీను, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం, మైనార్టీ ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పంది తిరపతయ్య, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ముఖాముఖీ

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.

వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా..రేపు సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు

ఒక పండుగలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రైతు వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు

ఇందుకు నోడల్ అధికారులు గా మండల స్థాయి అధికారులు నియమించి రైతు వేదికల వద్దకు ప్రజాప్రతినిధులు రైతులు



చేరుకునేలా ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఈ రోజు వరకు 2,62,669 మంది రైతులకు 7 ఎకరాల వరకు రూ.318.45 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదేవిదంగా కోడంగల్ నియోజక వర్గానికి సంబంధించి 53,765 రైతులకు రూ .68.4 కోట్ల రూపాయలు 7 ఎకరాలకు వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని , మిగతా రైతులకు రెండు రోజులలో జమ చేయడం జరుగుతుందన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించే కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా నుండి 5 బస్సులు ఏర్పాటు చేయడము జరిగిందని, వికారాబాద్ నుండి 2 బస్సులు, తాండూర్ 1, పరిగి- 1 , కోడంగల్ %-% 1 చొప్పున మొత్తం 5 బస్సులకు 250 మంది రైతులను తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేయడము జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు.







సత్యమేవ జయతే, జూన్ 23, కుత్బుల్లాపూర్ ప్రతినిధి: బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సూరారం విశ్వకర్మ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే. శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు సూరారం కాలనిలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కాలానివాసులు, స్థానిక నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ఆయన స్నేహితులు, అభిమానులు, పాత్రికేయులు పాల్గొని కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్బంగా పలువురు కాలనీ వాసులు మాట్లాడుతూ..గత కొన్నేలుగా సూరారం విశ్వకర్మ కాలనిలో అధ్యక్షులుగా కొనసాగడంతో పాటు ఎ సమస్య ఉన్న తన సమస్యగా భావించి



వెంటనే పరిష్కారం కోసం పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి ఎల్లప్పుడు ఇలాగే ప్రజాసేవలో ఉండాలని పలువురు కొనియాడారు. ఆ భగవంతుడు ఆశీస్సులు ఎల్లప్పుడు అయనపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలానివాసులు, ఆయన స్నేహితులు, అభిమానులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయురాలి ఔదార్యం.. టెన్త్ విద్యార్థులకు నగదు అందజేత



సత్యమేవ జయతే – వరంగల్ రూరల్ వరంగల్ రూరల్ : ఏటూరునాగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉపాధ్యాయురాలు వరలక్ష్మి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. తాను ఎక్కువకాలం పనిచేసిన పాఠశాలలోని విద్యార్థులంతా తనవారే అనుకుని మనస్తత్వం కలిగిన వరలక్ష్మి విద్యార్థులను ప్రోత్సహించేందుకు ముందుకు రావడం గమనార్హం. తాను పనిచేసిన పాఠశాలలో పదవ తరగతిలో 500 పైగా మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి నగదును ప్రకటించారు. ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులై 500 పైగా మార్కులు సాధించిన 19 మందికి నగదు అందించారు.

ఈ మేరకు స్థానిక సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రాజకుమార్ లు విద్యార్థులకు ఈ నగదును సోమవారం అందజేశారు.

ఇదిలా ఉండగా 19 మంది విద్యార్థుల్లో పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు రూ.6,000, రూ.5,000, రూ.4,000 చొప్పున అందించారు. అత్యధిక మార్కులు సాధించి ప్రథమ శ్రేణిలో నిలిచిన రామ హర్షిత్ కు రూ.6,000, ద్వితీయశ్రేణిలో ఉత్తీర్ణత సాధించిన జాడి రాధికకు 5,000, తృతీయ శ్రేణిలో ఎండీ జాస్మిన్ కు 4,000 అందజేశారు. మిగతా 16 మందికి రూ.1000 చొప్పున అందించారు. ఈ సందర్భంగా సీఐ,ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యంలో చదువుకొని ముందుకు సాగాలని సూచించారు.

పెద్ద మొత్తంలో విద్యార్థులకు నగదు అందజేసేందుకు ముందుకు వచ్చిన వరలక్ష్మి ఉపాధ్యాయురాలిని ఈ సందర్భంగా ప్రశంసించి ఆమె సేవలను కొనియాడారు. ఉపాధ్యాయురాలును ఆదర్శంగా తీసుకొని మరి కొంతమంది కూడా ముందుకు వచ్చి విద్యార్థులను ప్రోత్సహిస్తే భవిష్యత్తులో వారు మంచి మార్కులు సాధించడంతో పాటు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబశివరావు, వివేకానంద విద్యానికేతన్ పాఠశాల విద్యానికేతన్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెండ్యాల ప్రభాకర్ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : అర్హులైన పేదలందరికీ సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నల్లగొండ జిల్లా నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు యడవల్లి వల్లభ్‌రెడ్డి అన్నారు. నిడమనూరు మండలంలోని బొక్కమంతలపహాడ్, ఊట్కూరు, నందికొండవారిగూడెం, గుంటిపల్లి, బంటువారిగూడెం, వేంపాడు, నారమ్మగూడెం, వడ్డెరిగూడెం, పార్వతీపురం, రాజన్నగూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులను సోమవారం వారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లబ్ధిదారులు ఇందిరమ్మ పథకాన్ని సద్వినియోగం చేసుకుని సొంతింటి కలను నెరవేర్చుకోవాలన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం పక్కా ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు పక్కా ఇండ్ల మంజూరు ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ ఏఈ మేఘన, నాయకులు ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు నర్సింగ్ విజయ్ కుమార్, నర్సింగ్ కృష్ణయ్య, యడవల్లి నరేందర్‌రెడ్డి, షేక్ జానీపాషా, రూపని కృష్ణ, సిరిషాల యాదగిరి పాల్గొన్నారు.

## : డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి



సత్యమేవ జయతే – చర్లపల్లి చర్లపల్లి : చర్లపల్లి డివిజన్ పరిధిలో డ్రైనేజీ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని జీహెచ్ఎంసీ స్టాడింగ్ కమిటి సభ్యురాలు, డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని మారుతినగర్‌లో ఆమె కాలనీవాసులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మాట్లాడుతూ.. కాలనీలోని నాలా ప్రక్కన రక్షణగా ప్రహరి గోడ నిర్మాణం పనులు చేపడుతామన్నారు. అదేవిధంగా కాలనీలోని ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారుల నిర్మాణం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీభవన్ ముందు గొర్రెలతో యాదవుల నిరసన.. ఎందుకంటే..!



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయమైన గాంధీభవన్ ముందు యాదవ సామాజిక వర్గానికి చెందిన పలువురు నిరసన ప్రదర్శనకు దిగారు. తమ సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా తమ గొర్రెలు, మేకలకు వైద్య సదుపాయం, బీమా సదుపాయం కల్పించాలని కోరారు.

మొత్తం 30 గొర్రెలు, ఐదు మేకలతో యాదవ సామాజిక వర్గానికి చెందిన కొందరు గాంధీభవన్‌కు చేరుకున్నారు. తమ సామాజిక వర్గానికి మంత్రి పదవి కావాలని, గొర్రెలకు, మేకలకు వైద్య, బీమా సౌకర్యాలు కల్పించాలి అంటూ నినాదాలు చేశారు.

# 100% రిజల్ట్స్ సాధించిన విద్యార్థులకు పారితోషకం









సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని సిరిపురం జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో చదివి పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించిన ఎనిమిది విద్యార్థిని విద్యార్థులకు గ్రామానికి చెందిన పెద్దలు రామచంద్ర రెడ్డి, నరేందర్, గోపాల్, సురేష్, తగిన పారితోషకం ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవం కలిగినటువంటి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు చదువు పట్ల అంకిత భావంతో పనిచేయడం జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని వారు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి మంచి ర్యాంకు సాధించడమే కాకుండా ఉన్నత చదువు చదివి ఉపాధ్యాయులకు గ్రామానికి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, మాజీ సర్పంచ్ మచ్చ నరేందర్, పాండు గౌడ్, నరేష్ గౌడ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీ లో అంబేద్కర్ అభయ హస్తం కరపత్రం విడుదల



**రౌండ్ టేబుల్ సమావేశానికి విద్యార్థి జే ఏ సి నాయకులకు ఆహ్వానం.**
**అంబేద్కర్ అభయహస్తం సాధనకై చలో**

**హైదరాబాద్.**

సత్యమేవ జయతే,జూన్ 23, కుత్బుల్లాపూర్ ప్రతినిధి :హైదరాబాద్, సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జూన్ 26 న జరిగే చేవెళ్ల ఎస్సీ,ఎస్టీ డిక్లరేషన్ పై రౌండ్ టేబుల్ సమావేశము విజయవంతం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ ఆవరణలో దళిత గిరిజన ఆదివాసీ జే ఏ సి నాయకులు, మహా ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ,జే ఏ సి నాయకులు, విద్యార్థి జే ఏసి నాయకుల ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా మహా ఎమ్ ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ల ముందు చేవెళ్ల ఎస్ సి, ఎస్ టీ డిక్లరేషన్ లో అంబేద్కర్ అభయ హస్తం తెలంగాణా లో ప్రతి ఎస్ సి ఎస్ టీ కుటుంబానికి 12 లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తామని,అలాగే అదే డిక్లరేషన్ లో ఎస్ టీ ఆదివాసీల కుటుంబాల అభివృద్ధి కోసం 12 అంశాలను ప్రకటించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 17 నెలలు గడిచిన పై వాగ్దాన్ని అమలు పర్చడం లో నిర్లక్ష్యం వహిస్తూ వస్తున్నారు కావున వెంటనే చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించాలని మహా ఎమ్ఆర్ పీ ఎస్ గా డిమాండ్ చేస్తున్నామని ప్రభుత్వానికోరారు.
ఈ కార్యక్రమంలో మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకురి సురేందర్ సన్ని మాదిగ, బివైకెఎఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందేల వెంకటేష్, మహా ఎంఆర్పిఎస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు ముత్యపాగ శ్రీశైలం మాదిగ తదితరులు పాల్గొనారు.

# వెంకమ్మగూడ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.. ప్రభుత్వ పాఠశాలల్లో చేరికపై ఎంఈఓ లక్ష్మణ్ నాయక్

సత్యమేవ జయతే – షాబాద్
షాబాద్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని షాబాద్ మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణ్ నాయక్ అన్నారు. సోమవారం షాబాద్ పరిధిలోని వెంకమ్మగూడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపించాలని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్స్ అందించడం జరుగుతుందని, దీని ద్వారా విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు ఎంతో మెరుగుపడుతున్నాయని చెప్పారు.
వెంకమ్మగూడ గ్రామంలోని విద్యార్థులు అందరూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ అవ్వడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఈ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల్ని జాయిన్ చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సింహాద్రి నాయుడు, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి క్రిష్ణ, అంజయ్య, అంగన్వాడి టీచర్ వినోద, గ్రామస్తులు నర్సింహులు, బుచ్చయ్య, కుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.
– విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించేలా.. రైతులకు వరి విత్తనాల పంపిణీ
శంకర్‌పల్లి మండల పరిధిలోని గోపులారం గ్రామంలో క్షేత్రస్థాయిలో రైతులకు మద్దతుగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గండిపేట్‌కు చెందిన రాక్ వెల్ ఇంటర్నేషనల్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి గ్రామంలో వర్షాకాలం వరి సాగు కోసం అవసరమైన నాణ్యమైన వరి విత్తనాలను రైతులకు అందజేశారు.
ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై ఈ సహాయాన్ని స్వీకరించారు. రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో విద్యార్థుల్లో సహానుభూతి, సామాజిక బాధ్యత పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పొడవు శ్రీనివాస్ తెలిపారు. ఈ విధంగా విద్యార్థులకు రైతుల కష్టాలు, పండించే ప్రక్రియపై అవగాహన కలిగితే భవిష్యత్తులో వారు వ్యవసాయం పట్ల గౌరవం కలిగి ఉంటారు అని ఆయన అన్నారు.
రాక్ వెల్ పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. రైతు దేశానికి వెన్నుముక, రైతులు పండించకపోతే ఆహారం ఉండదు. కేవలం విత్తనాలే కాదు, భవిష్యత్తులో మరిన్ని విధాలుగా మద్దతుగా.. సమాజపట్ల బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దే అవకాశం కలిగిందని వారు పేర్కొన్నారు. గ్రామస్థులెవ్వరూ ఈ సేవా కార్యక్రమాన్ని మరువలేరని, ఇలాంటి ఉదార చర్యలు మరెన్నో జరగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ తేజ, అనిల్ కుమార్, వినాయక్, గ్రామ పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు కృషి

సత్యమేవ జయతే – చర్లపల్లి చర్లపల్లి : చర్లపల్లి డివిజన్ పరిధిలో డ్రైనేజీ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని జీహెచ్ఎంసీ స్టాడింగ్ కమిటి సభ్యురాలు, డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని మారుతినగర్‌లో ఆమె కాలనీవాసులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మాట్లాడుతూ.. కాలనీలోని నాలా ప్రక్కన రక్షణగా ప్రహారి గోడ నిర్మాణం పనులు చేపడుతామన్నారు. అదేవిధంగా కాలనీలోని ప్రధాన



రహదారులతోపాటు అంతర్గత రహదారుల నిర్మాణం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.
డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుం బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్ వాడి టీచర్లతో బి ఎల్ ఓ అదనపు డ్యూటీలు రద్దు చేయాలని, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు, వికారాబాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేసిన అంగన్ వాడి టీచర్ లు...







.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేసి తహసీల్దార్ లక్ష్మి నారాయణ కు మెమో రండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్ వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భారతి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ లో పనిచేస్తున్న అంగనవాడి లతో ఎలక్షన్స్ బిఎల్ఓ అదనపు డ్యూటీలు వేస్తున్నారు. మా యూనియన్ ఫలితంగా సర్కులర్ జీవోలు ఇచ్చారు. అట్టి జీవోలను ఇప్పటికే జిల్లా కలెక్టర్ గారికి తహసీల్దార్ అందరికీ ఫిర్యాదు చేశాం. అయినా ఎన్నికల డ్యూటీలు చేయాలని ఐసిడిఎస్ అధికారులు ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది ఇబ్బందులు గురిచేస్తున్నారు.అదనపు డ్యూటీలు రద్దు చేయాలని అధికారుల వేధింపులు ఆపాలి అదనపు డ్యూటీలు రద్దు చేయాలని ధర్నా అనంతరం మెమో రండం ఇవ్వడం జరిగింది. అదనపు డ్యూటీ లు రద్దు చెయ్యనిచో జిల్లా వ్యాప్తంగా ధర్నా చేయడం జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్, భారతీ మనోహర్, విజయలక్ష్మి సంతోష బుజ్జమ అందాలు స్వరూప రాణి కవిత నిర్మల కవిత యాదమ్మ సునంద రేణుక కవిత తదితరులు పాల్గొన్నారు

## నాణ్యతలేని ఎరువులను విక్రయిస్తే కేసులు నమోదు




సత్యమేవ జయతే – జహీరాబాద్ జహీరాబాద్ : జహీరాబాద్ పట్టణంలోని మండలం కేంద్రంలోని ఎరువులు, విత్తనాల దుకాణాలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి లావణ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక దుకాణంలో విక్రయిస్తున్న ఎరువులను ఆమె పరిశీలించారు. అనంతరం వ్యవసాయ అధికారి లావణ్య మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన విత్తనాలు, క్రిమి సంహారక మందులు విక్రయించాలని ఆదేశించారు.
రైతులకు రశీదు తప్పకుండా ఇవ్వాలన్నారు. నాణ్యతలేని ఎరువులను విక్రయిస్తే కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతీ దుకాణాలలో స్టాక్ బోర్డు పట్టిక, ప్రైస్ బోర్డు దుకాణం ఎదుట ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ప్రతీ రశీదుపైన క్రిమి సంహారక మందులు తీసుకున్న రైతు సంతకం తీసుకోవాలన్నారు.
దుకాణంలో విక్రయిస్తున్న ఎరువుల నాణ్యతను పరిశీలించేందుకు శాంపుల్ సేకరించి హైదరాబాద్ ల్యాబ్‌కు పంపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఆమెతోపాటు మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు



సత్యమేవ జయతే – నల్గొండ నల్గొండ : అర్హులైన పేదలందరికీ సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని నల్లగొండ జిల్లా నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు యడవల్లి వల్లభ్‌రెడ్డి అన్నారు. నిడమనూరు మండలంలోని బొక్కమంతలపహాడ్, ఊట్కూరు, నందికొండవారిగూడెం, గుంటిపల్లి, బంటువారిగూడెం, వేంపాడు, నారమ్మగూడెం, వడ్డెరిగూడెం, పార్వతీపురం, రాజన్నగూడెం గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులను సోమవారం వారు ప్రారంభించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లబ్ధిదారులు ఇందిరమ్మ పథకాన్ని సద్వినియోగం చేసుకుని సొంతింటి కలను నెరవేర్చుకోవాలన్నారు. అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం పక్కా ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. అనంతరం లబ్ధిదారులకు పక్కా ఇండ్ల మంజూరు ఉత్తర్వులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ ఏఈ మేఘన, నాయకులు ముంగి శివమారయ్య, కొండా శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచులు నర్సింగ్ విజయ్ కుమార్, నర్సింగ్ కృష్ణయ్య, యడవల్లి నరేందర్‌రెడ్డి, షేక్ జానీపాషా, రూపని కృష్ణ, సిరిషాల యాదగిరి పాల్గొన్నారు.

# మంత్రి " జూపల్లి" గారు మీ కంటి కి.. మేము కనిపించుట లేదా..?





మంత్రి గారు మీ కంటి కి మేము కనిపించుట లేదా..?
మా సేవలు మీకు అవసరం లేదా..? అని కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు,కరుడు కట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నేతలు కొల్లాపూర్ శాసనసభ్యులు, మంత్రి జూపల్లి కృష్ణారావు ను ప్రశ్నిస్తున్నారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తున్న పలువురు సీనియర్ నాయకులను కాదని కొల్లాపూర్ శాసనసభ్యులు మంత్రి జూపల్లి కృష్ణారావు ఇటీవల నామినేటెడ్ పదవులైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవు లకు తన వర్గ నేతలుగా ముద్రపడిన గత బిఆర్ఎస్ పార్టీ నాయకులకే కేటాయించడం పట్ల కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ లోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు తమలో తాము మదన పడుతూ మంత్రి మహాశయ మేము మీకు కనిపించుట లేదా ..? అని ప్రశ్నిస్తున్నారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో గతం లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రము గా కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో ఉన్న ఏకైక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ని గతం లో జరిగిన కొల్లాపూర్ మునిసిపాలిటీ ఎన్నికలలో అప్పటి కొల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ అసమతి నాయకుడిగా ఉన్న జూపల్లి కృష్ణారావు వర్గము లో ఉండి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేసి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ కొల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ అయిన కొల్లాపూర్ మున్సిపాలిటీ కేంద్ర నివాసి పట పర్ల శ్రీదేవి గౌడ్ ను మంత్రి జూపల్లి కృష్ణారావు నామినేటెడ్ గా ఎన్నిక చేశారు.

అలాగే కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో మరో రెండు మండల కేంద్రాలైన వీపనగండ్ల , పెద్దకొత్తపల్లి మండల కేంద్రాల ను కూడా వ్యవసాయ మార్కెట్ కమిటీ లు నూతనము గా ఏర్పాటు చేస్తూ ఆయా మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సుదర్శన్ రెడ్డి, దండు నరసింహలను మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేటెడ్ చేశారు.

కాగా ఇన్నాళ్లుగా కాంగ్రెస్ పార్టీ నుండి నామినేటెడ్ పదవులైనా తమకు లభిస్తాయని గత 30 ఏళ్లుగా ఏ పార్టీలకు వెళ్లకుండా అధికారము ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీలోని సీనియర్ నాయకులకు నామినేటెడ్ పదవుల కు మంత్రి జూపల్లి కృష్ణారావు తమ పేర్లను ప్రతిపాదన చేయకుండా గతం లో తన వర్గ నాయకులుగా బి ఆర్ ఎస్ పార్టీ లో కొనసాగుతూ వచ్చి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నాయకులను మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు గా ఎంపిక చేయడం పట్ల కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ అసంతృప్తులను వ్యక్తం చేస్తున్నారు. కొత్త నీరు వచ్చి పాత నీరును పారదోలినట్లు ఎన్నో ఎండ్లుగా కాంగ్రెస్ పార్టీకి అంకితమై కేవలం అందిస్తున్న తమ సేవలను మంత్రి జూపల్లి కృష్ణారావు గుర్తించకుండా తాను ఏ పార్టీ లోకి జంపు అయితే, ఆ పార్టీ ఈ పార్టీ లోకి తన తో పాటు జంప్ అవుతూ తన వెంట వచ్చిన కొత్త వ్యక్తులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు గా ఎంపిక చేయడం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులమైన తమ ను చులకన చేయడం తక్కువ గా అంచనా చేయడమే మంత్రి జూపల్లి కృష్ణారావు అభిమతం గా ఉన్నదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ అసంతృప్తులను వ్యక్తం చేస్తూన్నారు. చింత సచ్చినా పులుపు చావదు అన్నట్లు తమకు పదవులు రాకున్నా తాము కాంగ్రెస్ పార్టీని విడిపోయేది లేదని కానీ తమ అసంతృప్తులు మంత్రి జూపల్లి కృష్ణారావు కు సెగ తగలక తప్పదు అని, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ నామినేటెడ్ పదవులు రాక మంత్రి జూపల్లి కృష్ణారావు చులకన కు గురైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ లో తాము బాధపడుతూ తమ బాధలను, అసంతృప్తులను వ్యక్తం చేస్తున్నారు.

# ఎందరు జర్నలిస్టులు చస్తే... ఇండ్ల స్థలాలు ఇస్తారు...?



దమ్మిడి ఆదాయం లేకున్నా.. గంట పురుషత్ లేకున్నా అహర్ నిశ లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన అనుసంధానం గా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగు లోకి తెస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజల దరి కి చేరుస్తూ నిత్యం శ్రమజీవులు గా పనిచేస్తున్న ఎందరో జర్నలిస్టులు అశువులు భాస్తున్నా ప్రభుత్వం, పాలకులు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం లేదని కొల్లాపూర్ లో జర్నలిస్టులు తమ బాధలను వ్యక్తం చేశారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలనే డిమాండ్ తో ఈ నెల 25వ తేదీన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) ఆధ్వర్యం లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం లో జర్నలిస్టులు తలపెట్టిన "రిలే నిరాహార దీక్షల" కార్యక్రమ ఏర్పాట్ల సన్నాహక సమావేశము ను జర్నలిస్టులు సోమవారం రోజు కొల్లాపూర్ లో నిర్వహించారు.

ఇట్టి సమావేశం లో టిడబ్ల్యూజేఎఫ్ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్. రామచందర్, కన్వీనర్ జలకము మదిలేటి, జిల్లా నాయకులు యస్.పి. మల్లికార్జున సాగర్ లు మాట్లాడుతూ కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లో గత 40 ఏళ్లుగా పనిచేస్తున్న ఎంతో మంది విలేకరులకు ప్రభుత్వ పరం గా ఈ నాటికి ఎలాంటి ఇళ్ల స్థలాలను ఇండ్లను మంజూరు చేయలేదని వారన్నారు.

దమ్మిడి ఆదాయం లేకున్నా గంట పురుషత్ లేకుండా 24 గంటలు ప్రజా సమస్యలను వెలుగు లోకి తెస్తు, ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ చేరుస్తూ నిత్య శ్రామికులుగా శ్రమిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ పరం గా ఇండ్ల స్థలాలను మంజూరు చేయుటలో కొల్లాపూర్ కు గత 30 ఏళ్లుగా ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యులు, మంత్రి ఎలాంటి కృషి చేయడం లేదని వారన్నారు.

సంపాదన లేని జర్నలిస్టులు ప్రైవేటు గా ఇండ్లను కిరాయి తీసుకుని అందులో జీవిస్తూ ఇండ్ల కిరాయిలు కట్టలేక కుటుంబాన్ని పోషించుకోలేని ఆర్థిక ఇబ్బందులకు తట్టుకోలేక గతం లో సీనియర్ జర్నలిస్టులు గుర్నాథరావు , కొట్ర శివయ్య, మారమునగాల వెంకటరమణ, నిరంజన్ తదితర జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారని వారన్నారు.

ఇలా ఇంకా ఎంతమంది జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోతే ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తారో...? అర్థం కావడం లేదని జర్నలిస్టులు తమ బాధలను వ్యక్తం చేశారు.

కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని జర్నలిస్టులకు గతం లో కొల్లాపూర్ ఎమ్మెల్యే కొత్త వెంకటేశ్వరరావు, కొత్త రామచంద్రరావు ల హయాము లో ప్రస్తుత ఆర్టీసీ డిపో వెనుక ఉన్న ప్రభుత్వ స్థలం లో , అలాగే కటికనేని మధుసూదన రావు కొల్లాపూర్ ఎమ్మెల్యే గా ఉన్న సమయం లో ప్రస్తుత కొల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ముందున్న ప్రభుత్వ స్థలము లో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను మంజూరు చేశారు.

అయితే అలా మంజూరైన స్థలాలలో జర్నలిస్టులు ఇండ్లను నిర్మించుకునే లోగానే ఆ తర్వాత వచ్చిన పాలకులు, కొల్లాపూర్ ఎమ్మెల్యే, మంత్రి జూపల్లి కృష్ణారావు జర్నలిస్టులకు ప్రభుత్వ పరం గా కేటాయించిన ఇండ్ల స్థలాలను రద్దు చేస్తూ తమకు అనుకూలం గా ఉన్న వ్యక్తులకు, వ్యవస్థల ఏర్పాటు కు అట్టి స్థలాలను మార్పిడి చేసుకున్నారని విలేకరులు తెలియజేశారు.

ఆ తర్వాత కొల్లాపూర్ ఎమ్మెల్యే గా, రాష్ట్ర మంత్రి గా కొనసాగుతూ వచ్చిన జూపల్లి కృష్ణారావు 30 ఏళ్ల ప్రజా ప్రాతినిధ్యం లో కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ప్రభుత్వ పరం గా ఇండ్ల స్థలాలను మంజూరు చేయించ లేక పోయారని జర్నలిస్టులు తెలియజేశారు. ఆ తర్వాత కొల్లాపూర్ ఎమ్మెల్యే గా ఎన్నికైన బీరం హర్షవర్ధన్ రెడ్డి (బి ఆర్ ఎస్ ) హాయాము లో గుడ్డి లో మెల్ల గా జర్నలిస్టుల డిమాండ్ మేరకు కొల్లాపూర్ మండలము చౌట బెట్ల గ్రామ శివారు లో ఉన్న సర్వే నెంబర్ 72 లో జర్నలిస్టుల కు ఇండ్ల స్థలాల పంపిణీ కొరకు ప్రభుత్వ స్థలము ను అధికారులు సేకరించి అట్టి స్థలము ను జర్నలిస్టులకు పంపిణీ చేయడానికి ప్రొసిడింగ్స్ కూడా విడుదల చేయించారని జర్నలిస్టులు తెలియజేశారు.

అయితే సర్వే నెంబర్ 72 లోని ప్రభుత్వ స్థలాలను జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరు కొరకు పంపిణీ చేసే లోగా నే ఎన్నికలు రావడం తో జర్నలిస్టుల ఇళ్లస్థలాల పంపిణీ కార్యక్రమం అప్పటికప్పుడు వాయిదా పడినది. ఆ తర్వాత కొల్లాపూర్ ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రి గా తిరిగి ఎన్నికైన జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్ లోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను పంపిణీ చేస్తానని జర్నలిస్టులకు పలుమార్లు హామీలు ఇచ్చినా ఆయన ఎమ్మెల్యే గా మంత్రి గా గతం లో 30 ఏళ్లు, ప్రస్తుతం రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఈనాటి కీ కూడా సర్వేనెంబర్ 72లో సేకరించి ప్రొసీడింగ్స్ కూడా విడుదల చేసి ఉన్న అట్టి స్థలం లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల నిర్మాణం కొరకు స్థలాలను మంజూరు చేయక, జర్నలిస్టుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని జర్నలిస్టులు తమ బాధలను వ్యక్తం చేశారు. కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గం లో సొంత ఇంటి నిర్మాణాలు లేక జర్నలిస్టులు గత 35 ఏళ్లు గా పడుతున్న ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను దృష్టి లో పెట్టు కొని ఇప్పటికైనా కొల్లాపూర్ శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని గతం లో స్థలము సేకరించి ఉన్న సర్వేనెంబర్ 72 లోని ప్రభుత్వ స్థలాలను కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను మంజూరు చేయిస్తూ పక్కా గృహ నిర్మాణం ల కొరకు వెంటనే ఇళ్ల స్థలాలను మంజూరు చేయించి గతంలో కొల్లాపూర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీని మంత్రి జూపల్లి కృష్ణారావు నిలబెట్టుకోవాలని టిడబ్ల్యూజేఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎస్. రామచందర్, కన్వీనర్ మద్దిలేటి, జిల్లా నాయకులు ఎస్పీ మల్లికార్జున సాగర్ లు తదితర జర్నలిస్టులు కొల్లాపూర్ శాసనసభ్యులు, మంత్రి జూపల్లి కృష్ణారావుకు విజ్ఞప్తి చేస్తు, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా ఇండ్ల నిర్మాణాల కొరకు స్థలాలు మంజూరు చేయాలనే డిమాండ్ తో జర్నలిస్టులు ఈనెల 25వ తేదీన కొల్లాపూర్ లోని ఆర్డీవో కార్యాలయం ముందు నిర్వహించ తలపెట్టిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమములో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని జర్నలిస్టులందరూ సంఘాలకు అతీతం గా పాల్గొని ప్రభుత్వ పరం గా ఇండ్ల స్థలాలు మంజూరు చేసేటందుకు కృషి చేయాలని సమావేశం లో రామచందర్, మద్దిలేటి, మల్లికార్జున సాగర్ తదితర జర్నలిస్టులు కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం లోని జర్నలిస్టు సోదరులకు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశం లో రామచందర్, మద్దిలేటి, మల్లికార్జున సాగర్ లతో పాటు కురుమయ్య, కారంగి గోవిందు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల ఊపిరి, సిపిఐ ఎర్రజెండా

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాల నరసింహ




పజా సమస్యలపై ప్రతిఘటన పోరాటాలకు కార్యకర్తలు శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ పిలుపునిచ్చారు.సోమవారం నాడు బిజినపల్లి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 18వ, మండల మహాసభ సందర్భంగా డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ విగ్రహం కాడ పార్టీ జెండా ఏం బాల నరసింహ సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జెండాను ఎగరవేశారు, అనంతరం ఎం జె ఆర్ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీనిర్వహించారు, కామ్రేడ్ బాల రసింహ ఆవిష్కరించారు. అనంతరం బిజినపల్లి మండల కేంద్రంలో జరిగిన 18వ, మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా ఎం బాల నరసింహ సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాల్గొని మాట్లాడారు. దేశంలో బిజెపి అధికారం చేపట్టిన తర్వాత మత ఘర్షణలు పెట్టరేగిపోయి మతసామరస్యానికి ఆటంకంగా ప్రమాదకరంగా మారాయి అన్నారు. నల్లధనం వెలికితీత, ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు అమలు, ధరలను నియంత్రణ అన్నింటినీ గాలికి మోడీ సర్కార్ వదిలేసిందన్నారు. నిరంతరం ప్రజల పక్షాన పోరాడేది భారత కమ్యూనిస్టు పార్టీ ఒక్కటేనని ఆయన చెప్పారు. వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. దేశంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో దళితులు మహిళలు మన ప్రాణాలకు రక్షణ కరువైందని అలాగే ఇటీవల మిషన్ గర్ పేరున హింసకాండ కు పాల్పడుతూ మావోయిస్టులను దారుణంగా హమారుస్తుందని, చెంచు గిరి జనులను హత్య చేస్తుందని అటవీ ప్రాంతాన్ని ఖాళీ చేయించి ఆ సంపదను వేల కోట్ల రూపాయలు చేసే విలువైన సంపదను ఆదాని అంబానీలకు నిస్సిగ్గుగా కట్ట పెడుతుంది అన్నారు. దేశంలో ఇప్పటికీ 40% పైగా ప్రజలకు సెంటు భూమిలేదన్నారు. ఒకనాడు కమ్యూనిస్టు పార్టీ పోరాడు కాంగ్రెస్ మెడలు వంచి గైరాన్ సీలింగ్ భూములను పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే మన్మోహన్ సింగ్ ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, అటవీ హక్కుల సంరక్షణ చట్టం కమ్యూనిస్టు పార్టీ సాధించి వేయనని ఆయన పేర్కొన్నారు. దేశం కి రాష్ట్రానికి బిజెపి విధానాలు అతి ప్రమాదకరంగా తయారైనయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా రాజ్యాంగానికి వ్యతిరేకంగా మోడీ సర్కార్ విధానాలు కొనసాగుతున్నాయని వీటిని ప్రతిఘటించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను సక్రమంగా అమలుపరచడం లేదన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇలా 6 గ్యారంటీలన్నీ ఏవి సక్రమంగా అమలు పరచకుండా పక్కన పెట్టిందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ ఇవ్వాలని, కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయాలని, కొత్తగా పింఛన్లు ఇవ్వాలని, పెంచి ఇస్తామన్న హామీని అమలు పరచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆగస్టు ఒకటి రెండు తేదీలలో కల్వకుర్తి పట్టణంలో సిపిఐ జిల్లా మహాసభలు నిర్వహించి తలపెట్టినట్లు వాటి జయప్రదానికి ప్రతి కార్యకర్త ప్రతి అభిమాని కృషి చేయాలని తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి, వార్ల వెంకటయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈర్ల,చంద్రమౌళి, టీ నరసింహ,, ఈర్ల చంద్రమౌళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, సిపిఐ మండల కార్యదర్శి పి ,కృష్ణ జీ , ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి మల్లేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేసుమొల్ల శివకృష్ణ, సిపిఐ మండల తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్. పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వడ్ల వెంకటేష్ గౌడ్



24 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తత్రయ కాలనీ లో 18 లక్షల అంచనా వ్యయంతో మరియు పాపమ్మ కాలనీ లో 20 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభించనున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారు జి.ఎచ్.ఎం.సి ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, షౌకత్ అలీ మున్నా, పోశెట్టిగౌడ్, జగదీష్, అశోక్, రామకృష్ణ, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరాన్ పై అమెరికా యుద్ధ దాడులను తీవ్రంగా వ్యతిరేకించండి

## జూన్ 24 తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ నిరసన ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేయండి

## యంసిపిఐ (యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు



గత రెండు మూడు రోజులుగా ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ కు అండదండగా సాగిస్తున్న భయంకరమైన యుద్ధ దాడులను ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని రాష్ట్ర కార్యదర్శి గాదగోన రవి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో కోరినారు. ఓంకార్ భవన్ బాగ్ లింగం పల్లి హైదరాబాద్ యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన ఈ ప్రకటనలో.అమెరికా ఇజ్రాయిల్ యొక్క అనైతిక రెచ్చగొట్టే విధానం ద్వారా మొత్తం ఆసియా ఖండాన్ని యుద్ధ మంటల్లోకి నెట్టడమే కాకుండా ఈ యుద్ధోన్మాద చర్య ప్రపంచ శాంతికి కూడా విఘాతం కలిగిస్తుందని అన్నారు. ఇజ్రాయులకు అండగా అమెరికా ఇరాన్ పై యుద్ధం కు దిగిందని మొత్తం ప్రపంచానికి తెలుసు. ఇజ్రాయిల్ ప్రపంచ శాంతి కాముకులను ప్రజలను ఐక్యరాజ్యసమితి, భద్రతామండలి తో సహా అన్ని అంతర్జాతీయ సంస్థలను అగౌరవపరచడం ద్వారా పాలిస్తీనీయన్ల ను ఊచకోత కోసి విధ్వంసం సృష్టించడమే కాకుండా మధ్య ప్రాచ్యం లోని అన్ని దేశాలను యుద్ధం లోకి నెట్టింది. దీనికి విరుద్ధంగా అమెరికా నిఘా విభాగం అధికారి తులసి గబ్బర్డ్ ఇరాన్ అనుబాంబు తయారు చేయలేదని ఈ సంవత్సరంలో మూడుసార్లు ప్రకటించారు. ఆ సామర్థ్యం ఇరానుకు లేదని అన్నారు ఐ ఏ ఈ ఏ ( అంతర్జాతీయ అణుశక్తి) ఇరాన్ ఎటువంటి అనుబాంబులను తయారు చేయడం లేదని దాని అన్ని అణు విద్యుత్ ఉత్పత్తి సౌకర్యాల తనిఖీ లో అన్ని విధాలుగా సహకరిస్తుందని ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రేసి మూడు రోజుల క్రితం అన్నారు. ఇరాన్ అను ఆయుధాల వ్యాప్తి నిరోధక ఒప్పందం ( %చీూ%) పై కూడా సంతకం చేసింది. ఐక్యరాజ్యసమితిలోనూ అనుబాంబులను తయారు చేయనని ఇరాన్ హామీ ఇచ్చింది కానీ అన్ని న్యాయ సూత్రాలను , ఐక్యరాజ్యసమితిని, భద్రతా మండలిని ధిక్కరించి అమెరికా చేస్తున్న యుద్ధ దాడులను భారత ప్రభుత్వం దృఢంగా నిలబడి వ్యతిరేకించాలి.ప్రపంచ శాంతికాముకులందరినీ ఏకం చేసి అమెరికా యుధోన్మాదాన్ని నివారించాలని యంసిపిఐ(యు )తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది.

దేశ రాష్ట్ర ప్రజల సంఘీభావాన్ని కోరుతూ జూన్ 24వ తేదీన ఇరాన్ పై అమెరికా ఏకపక్ష సామ్రాజ్యవాద యుద్ధోన్మాద దాడులను వ్యతిరేకిస్తూ ఎక్కడికక్కడ ఆందోళన కార్యక్రమాలను చేపట్టాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తున్నది.

## మిల్లర్ల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తాను...



రైతు మిల్లర్ల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తూ, రైస్ మిల్లర్ల ఆర్థిక అభివృద్ధికి తన వంతు గా కృషి చేస్తానని నాగర్ కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన ఆకుతోట నవీన్ కుమార్ శెట్టి అన్నారు.

నాగర్ కర్నూల్ జిల్లా లోని రైస్ మిల్లర్ల సంఘ అధ్యక్షునిగా కొల్లాపూర్ పట్టణ నివాసి ఆకుతోట నవీన్ కుమార్ శెట్టి ఏకగ్రీవము గా ఎన్నికయ్యారు.

ఈ సందర్భం గా కొల్లాపూర్ లో నవీన్ కుమార్ శెట్టి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా లోని కొల్లాపూర్, అచ్చంపేట, నాగర్ కర్నూల్, కల్వకుర్తి తాలూకాలలో 102 రైస్ మిల్లర్లు ఉన్నట్లు ఇట్టి రైస్ మిల్లర్ల కు ఏమైనా సమస్యలున్నా, వాటి పరిష్కారం కొరకు తన వంతు గా కృషి చేస్తానని అలాగే రైస్ మిల్లర్ల ఆర్థిక అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆకుతోట నవీన్ కుమార్ శెట్టి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం కోశాధికారిగా ఉంటూ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఆకుతోట నవీన్ కుమార్ శెట్టి కి కొల్లాపూర్ ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆకుతోట సుదర్శన్ శెట్టి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆకుతోట శేషయ్య శెట్టి, సవాళ్ల శివ నారాయణ శెట్టి, గుడిపాటి సూర్యనారాయణ శెట్టి లు తమ అభినందనలను తెలియజేశారు.

## తరగతి గదులు నూతన నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గారు



మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డులో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతన తరగతి గదులు నిర్మాణానికై శంకుస్థాపన చేసిన మన ప్రియతమ నేత ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు, పార్లమెంట్ సభ్యులు డాక్టర్. మల్లు రవి గారు..
అనంతరం కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారు,బాలాజీ సింగ్ టీపీసీసీ అధికార ప్రతినిధి
ఎక్స్ జడ్పీ వైస్ చైర్మన్ గారు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మాజీ కౌన్సిలర్స్, 3 వ వార్డు మాజీ కౌన్సిలర్, మాజీ సర్పంచ్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు..

సత్యమేవ జయతే



## ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన వంతెనలు ఇవి..

# దూరం నుంచి చూసినా గుండె గల్లంతే..!







మయన్మార్:ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకర వంతెనలు అనేకం ఉన్నాయి. అలాంటి ప్రదేశాలకు వెళ్లాలంటే గుండె ధైర్యం ఎక్కువగా ఉండాలి. లేదంటే, దూరం నుంచి చూస్తేనే గుండె గుబేల్ మంటుంది. ఇక అలాంటి ప్రమాదకర వంతెనపై ప్రయాణిస్తే.. ఇక అంతే. పై ప్రాణాలు పైకే పోవటం ఖాయమనే చెప్పాలి..అలాంటివి ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన వంతెనల గురించి ఇక్కడ ఘూసా, నేపాల్ వేలాడే వంతెన: ఘూసాస్ హ్యాంగింగ్ బ్రిడ్జ్ అనేది ఫెడరల్ డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ నేపాల్‌లోని ఘూసా పట్టణానికి సమీపంలో ఉన్న నదీ పరీవాహక ప్రాంతం పైన ఇటీవల నిర్మించిన, భయానక వంతెన. అత్యంత ఇరుకైన ఈ వంతెన దాని కింద ప్రవహించే నదికి చాలా ఎత్తులో ఉంది. – ఘూసా, నేపాల్ వేలాడే వంతెన: ఘూసాస్ హ్యాంగింగ్ బ్రిడ్జ్ అనేది ఫెడరల్ డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ నేపాల్‌లోని ఘూసా పట్టణానికి సమీపంలో ఉన్న నదీ పరీవాహక ప్రాంతం పైన ఇటీవల నిర్మించిన, భయానక వంతెన. అత్యంత ఇరుకైన ఈ వంతెన దాని కింద ప్రవహించే నదికి చాలా ఎత్తులో ఉంది.

వంతెన, మయన్మార్: ప్రపంచంలోనే అతి పొడవైన టేకు చెక్క వంతెన, మాండలే ప్రాంతంలోని అమరాపుర టౌన్‌షిప్‌లో ఉంది. 1,200 మీటర్ల వంతెన 1850లో నిర్మించబడింది. ఇది ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, పొడవైన టేకువుడ్ వంతెనగా భావిస్తున్నారు. వందలాది మంది గ్రామస్తులు, సన్యాసులు పనికి వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చే సమయంలో వంతెనను ఉపయోగిస్తారు. ఇక్కడ ప్రయాణించాలంటే సూర్యోదయం ఉన్నప్పుడే వెళ్లగలం. వంతెన, మయన్మార్: ప్రపంచంలోనే అతి పొడవైన టేకు చెక్క వంతెన, మాండలే ప్రాంతంలోని అమరాపుర టౌన్‌షిప్‌లో ఉంది. 1,200 మీటర్ల వంతెన 1850లో నిర్మించబడింది. ఇది ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, పొడవైన టేకువుడ్ వంతెనగా భావిస్తున్నారు. వందలాది మంది గ్రామస్తులు, సన్యాసులు పనికి వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చే సమయంలో వంతెనను ఉపయోగిస్తారు. ఇక్కడ ప్రయాణించాలంటే సూర్యోదయం ఉన్నప్పుడే వెళ్లగలం. – మంకీ బ్రిడ్జెస్, వియత్నాం: మెకాంగ్ డెల్టా వియత్నాం మంకీ బ్రిడ్జ్‌లకు ప్రసిద్ధి చెందింది. ఇది మెకాంగ్ డెల్టా టూర్‌లలో ప్రతి విదేశీ యాత్రికుడికి మరపురాని అనుభూతిని అందిస్తుంది. దాదాపు ప్రతి దేశం స్థానిక ప్రజల సంస్కృతి ఆచారాలను ప్రతిబింబించే విలక్షణమైన వంతెనలను కలిగి ఉంది. ముఖ్యంగా వియత్నాంలోని మెకాంగ్ డెల్టా ప్రాంతంలో, చాలా మంది ప్రయాణికులు ప్రమాదకరమైన గేమ్‌లో పాల్గొంటున్నట్లుగా భావించే విచిత్రమైన వంతెనలు ఉన్నాయి. (ఫోటో క్రెడిట్:%జఱఅవ్‌ఖుఎమంకీ బ్రిడ్జెస్, వియత్నాం: మెకాంగ్ డెల్టా వియత్నాం మంకీ బ్రిడ్జ్‌లకు ప్రసిద్ధి చెందింది. ఇది మెకాంగ్ డెల్టా టూర్‌లలో ప్రతి విదేశీ యాత్రికుడికి మరపురాని అనుభూతిని అందిస్తుంది. దాదాపు ప్రతి దేశం స్థానిక ప్రజల సంస్కృతి ఆచారాలను ప్రతిబింబించే విలక్షణమైన వంతెనలను కలిగి ఉంది. ముఖ్యంగా వియత్నాంలోని మెకాంగ్ డెల్టా ప్రాంతంలో, చాలా మంది ప్రయాణికులు ప్రమాదకరమైన గేమ్‌లో పాల్గొంటున్నట్లుగా భావించే విచిత్రమైన వంతెనలు ఉన్నాయి. ×ఝ ఝశ్రీశ్రీవఎ ఎఱఅవ దీతీఱఅస్త్రవం, జీు%– ఇయా వ్యాలీ వైన్ బ్రిడ్జెస్, జపాన్: ఇయా వ్యాలీ దాని వేలాడే వైన్ వంతెనలకు ప్రసిద్ధి చెందింది. దీనిని కజురాబాషి అని పిలుస్తారు. ఇవి ఇయా నదిపై వేలాడుతుంది. గతంలో, ఇయా లోయలో నది మీదుగా ప్రజలను, సరుకులను రవాణా చేయడానికి పర్వత తీగలతో (కజురాబాషి) 13 సస్పెన్షన్ వంతెనలు అవసరం. లోపలి లోయలో లోతుగా, మనుగడలో ఉన్న రెండు వంతెనలు ఇప్పటికీ ఒకదానికొకటి అనుకుని ఉన్నాయి.– ఇయా వ్యాలీ వైన్ బ్రిడ్జెస్, జపాన్: ఇయా వ్యాలీ దాని వేలాడే వైన్ వంతెనలకు ప్రసిద్ధి చెందింది. దీనిని కజురాబాషి అని పిలుస్తారు. ఇవి ఇయా నదిపై వేలాడుతుంది. గతంలో, ఇయా లోయలో నది మీదుగా ప్రజలను, సరుకులను రవాణా చేయడానికి పర్వత తీగలతో (కజురాబాషి) 13 సస్పెన్షన్ వంతెనలు అవసరం. లోపలి లోయలో లోతుగా, మనుగడలో ఉన్న రెండు వంతెనలు ఇప్పటికీ ఒకదానికొకటి అనుకుని ఉన్నాయి.

– హుస్సేనీ హ్యాంగింగ్ బ్రిడ్జ్, పాకిస్థాన్: హుంజా నది హిమానీనదాల జలాల్లో ప్రయాణించి, కారాకోరం శ్రేణి కఠినమైన ప్రకృతి దృశ్యాన్ని కలుపుతూ ఉండే హుస్సేనీ హ్యాంగింగ్ బ్రిడ్జ్ సున్నితమైన దారాన్ని పోలి ఉంటుంది. దట్టమైన గాలులకు తాడు, చెక్క పలకల బ్రిడ్జి మొత్తం ఊగిపోతుంది. (ఫోటో క్రెడిట్: వికీమీడియా కామన్స్) % హుస్సేనీ హ్యాంగింగ్ బ్రిడ్జ్, పాకిస్థాన్: హుంజా నది హిమానీనదాల జలాల్లో ప్రయాణించి, కారాకోరం శ్రేణి కఠినమైన ప్రకృతి దృశ్యాన్ని కలుపుతూ ఉండే హుస్సేనీ హ్యాంగింగ్ బ్రిడ్జ్ సున్నితమైన దారాన్ని పోలి ఉంటుంది.

దట్టమైన గాలులకు తాడు, చెక్క పలకల బ్రిడ్జి మొత్తం ఊగిపోతుంది. (ఫోటో ేఘాలయ, భారతదేశంబీ లివింగ్ రూట్ వంతెనలు: మేఘాలయలోని అత్యంత అందమైన స్పష్టమైన వారసత్వ ప్రదేశాలలో లివింగ్ రూట్ వంతెనలు ఉన్నాయి. ఇవి ఇటీవలే తాత్కాలిక యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో చేర్చబడ్డాయి. (ఫోటో క్రెడిట్: వికీమీడియా కామన్స్)మేఘాలయ, భారతదేశంబీ లివింగ్ రూట్ వంతెనలు: మేఘాలయలోని అత్యంత అందమైన స్పష్టమైన వారసత్వ ప్రదేశాలలో లివింగ్ రూట్ వంతెనలు ఉన్నాయి. ఇవి ఇటీవలే తాత్కాలిక యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశాల జాబితాలో చేర్చబడ్డాయి.

## కుక్కకు గిన్నిస్ బుక్ లో స్థానం... స్పెషల్ ఏంటంటే..




పోర్చుగీస్ : ప్రపంచంలోనే అతి పెద్ద శునకం పుట్టినరోజు వేడుకకు సంబంధించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఈ పార్టీ అనేక విధాలుగా ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు అనేక దేశాల నుంచి అతిథులు వచ్చారు.

కుక్కకు గిన్నిస్ బుక్ లో స్థానం

పోర్చుగీస్ లో బాబీ అనే ఓ కుక్క 20 లేదా 25 సంవత్సరాలు జీవించడం కాదు..ఏకంగా 31వ పుట్టినరోజు జరుపుకుని గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించుకుంది. మే 11న బాబీకి 31 ఏళ్లు నిండాయి. అయితే ఆ కుక్క పుట్టినరోజు వేడుక మే 13న జరిగింది. ఈ పార్టీకి వంద మందికి పైగా అతిథులు వచ్చారు.

కుక్కకు 31వ బర్త్ డే వేడుక

బాబీ అనే కుక్క పుట్టినరోజును యజమాని కోస్టా ఘనంగా జరిపారు. ఇరుగుపొరుగువారిని ఆహ్వానించి మటన్, చికెన్ , చేపలతో భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాబీకి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను కోస్టా వెల్లడించారు.

అలెంటెజో జాతి కుక్క

పోర్చుగీస్ రాఫిరో డో అలెంటెజో జాతికి చెందిన మగ కుక్క. పోర్చుగల్‌లోని కాంక్విరాస్ గ్రామానికి చెందిన లియోనెల్ కోస్టా అనే మహిళ ఈ కుక్కను పెంచుకుంటోంది. కోస్టా తల్లిదండ్రులు మే 13, 1992న కుక్కను తమ ఇంటికి తీసుకువచ్చారు. ఇప్పటి వరకు బాబీని బంధించలేదని కోస్టా తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బాబీ పేరు నమోదైంది. బాబీకి ప్రపంచంలోనే అతి పెద్ద కుక్క అనే బిరుదు లభించింది.

15 – 20 ఏళ్లు మాత్రమే ..

సాధారణంగా కుక్కలు 15 నుండి 20 సంవత్సరాలు మాత్రమే జీవిస్తాయి. కుక్కలు 25 సంవత్సరాలు జీవించాయంటే అది చాలా అరుదని చెప్పాలి. అయితే కొన్ని శునకాలు రెండు లేదా మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం జీవించాయంటే అద్భుతం అని చెప్పాలి.

బాబీ ఇంకా ఆరోగ్యంగానే ఉంది

31 ఏళ్ల తర్వాత కూడా బాబీ ఆరోగ్యం బాగానే ఉందని కోస్టా చెప్పారు. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో బాబీ పేరు నమోదు చేయడానికి ముందు, బాబీ మెడికల్ సర్టిఫికేట్‌ను తనిఖీ చేశారు. ఇందులో బాబీ పుట్టిన సంవత్సరం 1992 అని పేర్కొన్న తరువాత పురాతన కుక్క అని బిరుదు ఇచ్చారు.

రికార్డ్ బ్రేక్

ఇది జరిగిన రెండు వారాల తర్వాత, గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ పోర్చుగల్‌లో బాబీ అనే కుక్కను భూమి మీద అత్యధిక కాలం జీవించి ఉన్న కుక్కగా రికార్డును బద్దలు కొట్టింది. ఇప్పటి వరకు అత్యధిక కాలం జీవించి ఉన్న కుక్క ఆస్ట్రేలియాకు చెందిన బ్లూ (19-10-1939) పేరిట ఉంది.దాదాపు శతాబ్దం పాటు ఈ రికార్డు కొనసాగింది. బ్లూ రికార్డును బాబీ బద్దలు గొట్టింది. 1992లో పోర్చుగీసు ప్రభుత్వం రికార్డుల్లో పుట్టిన తేదీ నమోదు అయింది. బాబీ నాలుగు మగ కుక్కపిల్లలలో ఒకటిగా జన్మించింది.

## వామ్మో ఇదెక్కడి అరాచకం.. లోన్ ఇచ్చిన వ్యక్తినే ఏకే-47 గన్‌తో కాల్చి చంపిన కానిస్టేబుల్

ఉగాండ రాజధాని కంపాలలో దారుణం చోటుచేసుకుంది. లోన్ వివాదంపై ఓ కానిస్టేబుల్ బ్యాంకులో పనిచేసే భారతీయుడ్ని తుపాకితో కాల్చి చంపడం కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే ఇవాన్ వాబ్‌వైర్(30) అనే కానిస్టేబుల్ టీఎఫ్ఎస్ అనే ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో డైరెక్టర్‌గా పనిచేసే భండారి అనే వ్యక్తి వద్ద రూ.46 వేలు లోన్ తీసుకున్నాడు.

ఉగాండ రాజధాని కంపాలలో దారుణం చోటుచేసుకుంది. లోన్ వివాదంపై ఓ కానిస్టేబుల్ బ్యాంకులో పనిచేసే భారతీయుడ్ని తుపాకితో కాల్చి చంపడం కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళ్తే ఇవాన్ వాబ్‌వైర్(30) అనే కానిస్టేబుల్ టీఎఫ్ఎస్ అనే ఫైనాన్షియల్ సర్వీసెస్‌లో డైరెక్టర్‌గా పనిచేసే భండారి అనే వ్యక్తి వద్ద రూ.46 వేలు లోన్ తీసుకున్నాడు. అయితే మే 12న కానిస్టేబుల్ ఇవాన్ ఆ కంపెనీకి వచ్చాడు. తనకిచ్చిన లోన్ డబ్బులు పెరిగాయని చెప్పాడు. దీంతో అతనికి భండారి మధ్య వివాదం చెలరేగింది. దీంతో కోపంలో ఉన్న ఇవాన్ ఆఫ్ డ్యూటీలో ఉండగానే తన వద్ద ఉన్న ఏకే 47 తుపాకితో.. భండారిపై పలు రౌండ్లు కాల్పులు జరుపగా అతను అక్కడిక్కడే మృతి చెందాడు.

ఆ తర్వాత ఇవాన్ ఆ ఏకే 47 తుపాకిని అక్కడే విడిచిపెట్టి పారిపోయాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. హత్య జరిగిన ప్రాంతంలో సుమారు 13 బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఇవాన్ కోసం గాలించి ఎట్టకేలకు అతడ్ని అరెస్టు చేశారు. అయితే గతంలో ఇవాన్‌కు మానసిక స్థితి సరిగా లేకపోవడంతో రెండు సార్లు ఆస్పత్రిలో కూడా అడ్మిట్ అయ్యాడు. ఐదేళ్ల క్రితమే అతను తుపాకీలు వినియోగించకుండా నిషేధం కూడా విధించారు. కానీ ఇవాన్ మాత్రం ఆఫ్ డ్యూటీలో ఉండగానే తన రూమ్‌లో ఉంటున్న తోటి కానిస్టేబుల్ నుంచి తుపాకిని దొంగిలించి.. భండారిపై కాల్పులు జరిపినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ ఘటనపై ఉగాండ అధ్యక్షుడు యోవేరి ముసెవాని



స్పందించారు. ఆఫ్ డ్యూటీలో ఉన్న పోలీస్‌కు తుపాకిని ఎలా వచ్చింది. పోలీసులు వాటిని ఎక్కడ దాచారు అనే విషయాలపై సమాధానం చెప్పాలంటూ భద్రతా సిబ్బందిని డిమాండ్ చేశారు.

## సరికొత్త రికార్డు సృష్టించిన శాస్త్రవేత్త.. 76 రోజులుగా సముద్రపు నీటిలోపలే ఆవాసం



నైజీరియా:నీటీ లోపల కొద్దిసేపు ఉండటాన్నే ఎవరూ తట్టుకోలేరు. అలాంటిది ఓ వ్యక్తి దాదాపు 100 రోజులు నీటిలోనే ఆవాసం ఉండి సరికొత్త రికార్డు సృష్టించేందుకు అమెరికాకు చెందిన ఓ ప్రొఫెసర్ ప్రయత్నిస్తున్నాడు. అయితే ఇప్పటివరకు ఆయన సుమారు 76 రోజులుగా సముద్రపు నీటి అడుగు భాగంలో నిర్మించిన ఆవాసంలో ఉంటున్నాడు.

నీటీ లోపల కొద్దిసేపు ఉండటాన్నే ఎవరూ తట్టుకోలేరు. అలాంటిది ఓ వ్యక్తి దాదాపు 100 రోజులు నీటిలోనే ఆవాసం ఉండి సరికొత్త రికార్డు సృష్టించేందుకు అమెరికాకు చెందిన ఓ ప్రొఫెసర్ ప్రయత్నిస్తున్నాడు. అయితే ఇప్పటివరకు ఆయన సుమారు 76 రోజులుగా సముద్రపు నీటి అడుగు భాగంలో నిర్మించిన ఆవాసంలో ఉంటున్నాడు. మార్చి 1న ఫ్లోరిడాలోని కీ లార్గోలో సముద్ర జలాల్లో 30 అడుగుల దిగువన స్కూబా డైవర్స్ కోసం ఏర్పాటుచేసిన ఆవాసంలోకి ప్రొఫెసర్ జోసెఫ్ డిటూరి ప్రవేశించారు. అయితే ఇద్దరు ప్రొఫెసర్లు ఇదే ప్రాంతలోని నీటీ అడుగున 73 రోజుల పాటు జీవించి రికార్టు నెలకొల్పారు. అయితే ఇప్పుడు వారి రికార్డును కూడా జోసెఫ్ డిటూరి ప్రవేశించారు.

అయితే 100 రోజులు పూర్తైన తర్వాతే బయటకు వస్తానని జోసెఫ్ డిటూరి చెబుతున్నారు. తన ఆవాసంపై పీడనాన్ని తగ్గించే సాంకేతిక ఏర్పాట్లేవీ లేకుండానే ఆయన అక్కడ ఉంటున్నారు. విద్య, వైద్య, సముద్ర పరిశోధనల్లో భాగంగా నీటి అడుగున నివసించే ఈ వసతిని 'మెరైన్ రిసోర్సెస్ డెవలప్‌మెంట్ అనే ఫౌండేషన్ ఏర్పాటు చేసింది. తీవ్రమైన ఒత్తిళ్లకు మానవ శరీరం ఎలా స్పందిస్తుందనే విషయంపై పరిశోధనలో భాగంగా ఈ ప్రయోగాన్ని చేస్తున్నట్లు ప్రొఫెసర్ జోసెఫ్ పేర్కొన్నారు. మరో ఆసక్తికర విషయం ఏంటంటే నీటి అడుగు నివాసం నుంచే ఆయన సౌత్ ఫ్లోరిడాలోని దాదాపు 2500 మంది వర్సిటీ విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నారు.

## గరిట తిప్పింది.. గిన్నీస్ రికార్డుకెక్కింది! కాకపోతే 4 రోజులు నాన్‌స్టాప్ వంటచేసింది



నైజీరియా: నైజీరియాకు చెందిన ఓ మహిళా చెఫ్ నాన్?స్టాప్‌గా ?100 గంటల పాటు వంట చేసి సోమవారం (మే 15) గిన్నీస్ రికార్డు బ్రేక్ చేసింది. ఇప్పటి వరకు భారత చెఫ్ లతా టాండన్ అనే మహిళ పేర ఉన్న 87 గంటల 45 నిమిషాల రికార్డును నైజీరియన్ చెఫ్ తిరగరాసింది... నైజీరియాకు చెందిన ఓ మహిళా చెఫ్ నాన్?స్టాప్‌గా ?100 గంటల పాటు వంట చేసి సోమవారం గిన్నీస్ రికార్డు బ్రేక్ చేసింది. ఇప్పటి వరకు భారత చెఫ్ లతా టాండన్ అనే మహిళ (2019) పేర ఉన్న 87 గంటల 45 నిమిషాల రికార్డును నైజీరియన్ చెఫ్ తిరగరాసింది. నైజీరియాకు చెందిన హిల్డా బాసి అనే మహిళ గత గురువారం నుంచి నాన్?స్టాప్‌గా వంద గంటల పాటు ఆమె వంట చేసింది. లండన్ కాలమానం ప్రకారం.. గత మధ్యాహ్నం 3 గంటలకు వంట చేయడం ప్రారంభించిన బాసి రాత్రి 7.45కు వంద గంటలకు వంట పూర్తి చేసి రికార్డు నెలకొల్పింది. ఇన్ని గంటలసేపూ ఏం వండిందా..? అనేకదా అనుమానంగా చూస్తున్నారు. ఒక్కటేమిటి నైజీరియా ప్రత్యేక వంటకాలన్నింటినీ చేసేసింది. సూప్‌లు, టొమాటో రైస్ వంటి పలు డిష్‌లు తయారు చేసింది. 12 గంటలు నాన్?స్టాప్ వంట చేసి, ఓ గంట సేపు విశ్రాంతి తీసుకునేది. ఆ గంట సమయంలోనే స్నానం, మెడికల్ చెకప్‌లు పూర్తి చేసుకునేది. ఇలా రాత్రింబగళ్లు కష్టించి వంద గంటలు వంట చేసి దేశంలో సెన్సేషన్‌గా మారింది బాసి. లెక్కి ప్రాంతంలో ఆమె రికార్డు కోసం చేస్తున్న ప్రయత్నాన్ని వీక్షించేందుకు వేలాది మంది తరలివచ్చారు. పాటలు పాడుతూ ఆమెను ప్రోత్సహించారు. వంద గంటలు పూర్తి కాగానే అభినందనలతో బాసిని ముంచెత్తారు. ఆన్‌లైన్‌లోపూ ఆమె వంటల ప్రోగ్రాంను లైవ్ ప్రసారం చేశారు. రికార్డు నెలకొల్పగానే నైజీరియా అధ్యక్షుడు ముహమ్మదు బుహారీ సైతం బాసిని అభినందిస్తూ ట్వీట్ చేశారు.ఆడవారి సంకల్ప బలం చాటిచెప్పేందుకే ఈ సుదీర్ఘ వంటల కార్యక్రమాన్ని చేపట్టినట్లు బాసి తెల్పింది. ఆఫ్రికా సమాజంలో సరైన ప్రాధాన్యం పొందలేకపోతున్న మహిళలకు సంఘీభావంగా ఈ రికార్డు నెలకొల్పినట్లు వివరించింది. తన ప్రయత్నం ద్వారా నైజీరియా యువత సంకల్పం గురించి ప్రపంచానికి చాటిచెప్పాలనుకున్నట్లు మీడియాకు తెల్పింది. ఇక అన్ని గంటలపాటు చేసిన వంటలను అక్కడకు చూడటానికి వచ్చిన వారికి ఫ్రీగా వడ్డించింది బాసి.

# భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!

విదేశీ పంటలను కూడా భారతదేశంలో రైతులు విస్తారంగా సాగుచేస్తున్నారు. లాభాలు వచ్చే ఏపంటైనా సరే రైతులు తమకున్న కమతంలోనే సాగు చేస్తు దిగుబడులను పొందుతు మార్కెట్ లో లాభాలను చవిచూస్తున్నారు. ఇండోనేషియా, సింగపూర్ దేశాలకే పరిమితమైన చెకుర్మనీస్, ప్రస్తుతం భారత్‌లో కూడా సాగు చేస్తున్నారు.
దీన్ని శాశ్వత ఆకు కూరగా పిలుస్తారు. ఇది అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిస్తుంది. దీనిలో అనేక పోషకాలు ఉండటంతో ఔషధాల తయారీతో కూడా దీనిని వాడుతున్నారు. ఈపంటను కేరళలలో పెంచుతున్నారు. దీనిని పెరటి మొక్కగా కూడా పెంచుతారు. కంటి సమస్యల నివారణకు, జ్వరం తగ్గడానికి దీనిని ఎక్కువగా వాడుతారు.

**ఒక్కో మొక్క రూ.25**

చెకుర్మనీస్ మొక్క విదేశాలలో బాగా విస్తరించింది. అంతేకాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని దేశ విదేశాలకు ఈమొక్క బాగా పాకింది. దీనిలో విటమిన్ %ఝ% ఎక్కువగా ఉంటటం వల్లన ఇది కంటి సమస్యలను నివారిస్తోంది. దీని ఆకులతో పశువుల మేతగాను, కోళ్లకు మేతగాను దీనిని వాడుతున్నారు. అంతేకాకుండా సలాడ్, సూప్ గా వాడుతున్నారు. చెకుర్మనీష్ మొక్క అన్ని రకాల నేలల్లో పెరుగుతుంది. ఇది కొంతవరకు నీడను తట్టుకోగలదు. కాండం కటింగ్ ద్వారా మరియు తాజా విత్తనాల ద్వారా కూడా వేస్తారు.



**వ్యవసాయంలో రక్షక పంటల ప్రాముఖ్యత.!**

ఈమొక్కలు వెంకటరామన్నగూడెం, హార్టీకల్చర్ రీసెర్చ్ స్టేషన్, డా. వై.యస్.ఆర్. హార్టీకల్చర్ యూనివర్సిటీలో అందుబాటులో ఉన్నాయి. ఒక్కో మొక్కను రూ. 25/-కు విక్రయిస్తున్నారు. వరుస నుండి వరస దూరం 30 సెం.మీ. మరియు మొక్క నుండి మొక్క మధ్య దూరం 10-15 సెం.మీ ఉండాలి. ఒక మొక్కకు వార్షిక దిగుబడి 3 కిలోల ఆకులు మరియు హెక్టారుకు 30 టన్నుల ఆకులను సంవత్సరంలో పండించవచ్చు.

## వానాకాలంలో పశువుల్లో తర్వగా వచ్చే వ్యాధులు.!



పశువులకు సోకే వ్యాధుల్లో గొంతు వాపు ప్రమాదకరమైనది. ఈవ్యాధిని గురక వ్యాధి అని కూడా పిలుస్తారు. వర్షాకాలంలో పశువులకు సూక్ష్మజీవుల వలన సంక్రమిస్తుంది. ఇది పశువుల్లో తొలకరి వర్షాలు పడినప్పుడు కలుషితమైన నీరు మేత ద్వారా రోగనిరోధక శక్తి తగ్గి వ్యాధులు వ్యాధి బారిన పడతాయి. వర్షాకాలంలో వ్యాధి ఎక్కువగా దున్నలు గేదెలలో వస్తోంది. నీరసంగా ఉన్న పశువులకు వ్యాధి త్వరగా సోకుతోంది. పల్లపు ప్రాంతాలలో వర్షపు నీరు నిలిచే ప్రాంతాలలో ఈవ్యాధి ఎక్కువగా వస్తుంది. ఇది అంటువ్యాధి ఇతర పశువులకు సోకుతుంది. ఈవ్యాధి పాడిపశులకు సోకితే రైతు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఈవ్యాధి పాశ్చరెల్లా ముల్లోసిడా అనే సూక్షజీవి వల్లన వస్తుంది. ఈ సూక్ష్మజీవి ప్రధానంగా ఉష్ణ దేశాల్లో వ్యాపించి ఉంటుంది.

**పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా వ్యాధి**

రాష్ట్రంలో ఈసూక్ష్మజీ వ్యాప్తి చెందినందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున తగు జాగ్రత్తగా వ్యవహరించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రాంతాలలో పాడి గేదెలు ఆవులు వ్యాధి బారిపడినట్లు చెప్తున్నారు. ఎనిమిది నెలల నుంచి రెండేళ్లలోపు ఉన్న పశువులకు వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గొంతు వాపు వ్యాధి బారిన పశువులను మిగతా పశువులతో కలిపి ఉంచితే వ్యాధి వ్యాప్తి చెందుతుంది. ఒకే పాకలో ఉంచకుండా వాటిని వేరు చేయాలి. వ్యాధి సోకిన పశువు తిన్న గడ్డిని ఆర్యోగ్యకరమైన పశువు తిన్నడం వల్లన ఈవ్యాధి సోకే ఆవకాశం ఉంటుంది. వ్యాధి సోకిన పశువు నోటి నుంచి కారే చొంగ ద్వారా కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ఒక ప్రాంతం నుంచి వేరొక ప్రాంతానికి పశువులను రవాణా చేసినప్పుడు వ్యాధి సోకుతుంది.

**భారత దేశానికి పాకిన విదేశీ మొక్క చెకుర్మనీస్.!**

**ప్రతి ఏటా టీకాలు వేయించాలి..**

వ్యాధికారక సూక్ష్మజీవులు పశువుల శరీరంలోనికి ప్రవేశించిన రెండు నుంచి ఐదు రోజుల్లోపు వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. జర్వం తీవ్రత 14 డిగ్రీల వరకు ఉంటుంది. చర్మం వదులుగా ఉన్న చోట ద్రవం చేరి గొంతు బాగా ఉబ్బి ఉంటుంది. చేతితో గట్టిగా ఒత్తితే గుంట మాదిరిగా ఏర్పడుతోంది. కళ్ళ నుంచి నీరు ముక్కు నుంచి ద్రవం కారుతోంది. పశువులకు శ్వాస తీసుకోవడం కష్టం అవుతుంది. ముక్కు నుంచి రసపూరితమైన ద్రవాలు కారుతూ ఉంటాయి. ఊపిరితిత్తులు శ్వాస వాహికలో పుండ్లు ఏర్పడి చీము చేరుతోంది. విపరీతంగా దగ్గు వస్తోంది. పశువు ఆయాస పడుతూ శ్వాస పిలుస్తోంది. శ్వాస మరీ కష్టమై నాలుక బయటకు తీస్తోంది. ఒక్కోసారి వ్యాధి సోకిన పశువు లక్షణాలు 24 గంటల్లోపు మృత్యువాత పడే అవకాశం ఉంటుంది. ప్రయోగశాలలో రక్త పరీక్ష చేయించి బైపోలర్ గ్రామ్ నెగిటివ్ బ్యాక్టీరియాని గుర్తించడం వలన వ్యాధిని నిర్ధారిస్తారు. పశువు చనిపోయిన తర్వాత శవపరీక్ష చేసి కూడా వ్యాధిని నిర్ధారించవచ్చు. వర్షాకాలం ముందు జూన్, జూలైలో పశుసంవర్ధక శాఖ ప్రభుత్వం వారు ఉచితంగా అందించే వ్యాధినిరోధక టీకాలు వేయించాలి. ఆతర్వాత ప్రతి ఏటా వ్యాధి నివారణ కోసం టీకాలు వేస్తూ ఉండాలి.

## వేరుశనగ కాయలను నిల్వఉంచేటప్పుడు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు.!



భారతదేశంలో పండించే ముఖ్యమైన నూనగింజల్లో వేరుశనగ ప్రధానమైనది. ప్రస్తుతం అనేక ప్రాంతాలలో వేరుశనగ కోతలు ప్రారంభమైనాయి. కొన్నిచోట్ల వేరుశనగ కోతలు పూర్తయ్యాయి. కోతలు పూర్తయిన తర్వాత సరైన జాగ్రత్తలు పాటిస్తేనే ఈవిత్తనాన్ని రాబోయే ఖరీఫ్ లో విత్తనం కోసం వాడుకోవచ్చు. లేదంటే విత్తనం పుచ్చు పట్టి పనికి రాకుండా పోతుంది.
ఈబాధల నుండి విముక్తి పొందాలంటే రైతులు వేరుశనగ కోతలు మొదలుకొని నిల్వ చేసేంతవరకు తగు జాగ్రత్తలు పాటించాలి. వేరుశెనగను 70- 80% మొక్కల ఆకులు, కొమ్మలు, పసుపు వర్ణం గా మారి, కాయ డొల్ల లోపలి భాగం నిలువుగా మారినప్పుడు కోయాలి. కోత సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి.

**కోత తర్వాత జాగ్రత్తలు**

కోసిన పంటను తగిన తేమ వచ్చేవరకు మొక్కనుండి కాయలు వేరు చేయుటకు ముందు ఎండబెట్టాలి. ఇది రెండు విధాలుగా చేయవచ్చు, కాయలు పైభాగానికి వచ్చినట్లు వేరుశనగ మొక్కలను చిన్న చిన్న కుప్పలుగా వేయాలి.
లేదా మొక్కలను కర్రలకు కట్టి కాయలు పక్కకు వచ్చేటట్లు చేసి ఎండబెట్టవచ్చు. కాయలలో ఎక్కువ తేమశాతం ఉండే ఎండలో ఆరబెట్టకుండా తేమని 7-8 శాతానికి తీసుకురావాలి. ఇందుకుగాను వేడి గాలిని వదిలి పరికరాన్ని ఉపయోగించడం వలన కాయలను ఎక్కువ ఎండలో ఎండబెట్టుకోకుండానే తేమను తగు శాతానికి తీసుకురావచ్చును. కాయలను కదిలిస్తే ఘళ్ళుమని శబ్దం వచ్చినప్పుడు కాయలు బాగా ఎండినట్లు అర్థం.

**వేరుశనగలో రసం పీల్చు పురుగుల సమగ్ర యాజమాన్యం.!**

కాయలు పూర్తిగా ఎండక ముందే వర్షం వస్తే, వర్షం ఆగిన తర్వాత కాయలు మరల ఎండబెట్టాలి. లేదంటే శిలింద్రం త్వరగా ఆశిస్తోంది. రబీ కాలంలో పీకేటప్పుడు వాతావరణ ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువగా ఉంటుంది.
అలాంటప్పుడు కాయలను నేరుగా ఎండలో ఆరబెట్టకూడదు. నీడలో అరబెట్టాలి. ఎండబెట్టేటప్పుడు వేరే రకాల కాయలు కలవకుండా చూసుకోవాలి. విత్తనం కోసం ముదిరిన కాయలను నిల్వ చేసుకోవాలి.

**గాలి వెలుతురు బాగా ఉండాలి.**

కాయలను నిల్వ చేయడానికి శుభ్రమైన లోపల పాలిథీన్ లైనింగ్ ఉన్న గోనెసంచులను వాడాలి. కాయలను నింపిన సంచులను గాలి వెలుతురు బాగా ఉన్న గదిలో ఉంచాలి. బస్తాలను నేరుగా నేలపై పెట్టకుండా ఒక అడుగు ఎత్తు చెక్క బల్లను పరిచి వాటి మీద మూటలను ఒకదానిపై ఒకటి పది బస్తాలు చొప్పున ఒక వరుసలో ఉంచాలి. కాయలు ఎక్కువ కాలం మొలకెత్తే శక్తిని కోల్పోకుండా ఉండాలంటే నిల్వ చేసే ఉష్ణోగ్రత తక్కువ ఉండాలి కాయలను నెలకొకసారి పరిశీలించి పురుగు ఉధృతిని బట్టి క్రిమిసంహారక మందులను కొట్టాలి.

# ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యం కూడా.!

ఏ పంట వేసిన కేవలం జీవనోపాధి కోసం మాత్రమే, ఏ ఆహారం తీసుకున్నా ఆరోగ్యం కోసం మాత్రమే. ఆరోగ్యమే ఆనందం. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యానికి పునాది మాత్రం రసాయన రహిత సేంద్రియ పంటలే. హరిత విప్లవం నుంచి నేటి వరకు ప్రపంచాన్ని పట్టి పీడించే రసాయన పద్ధతులపై క్రమంగా విముఖత పెరుగుతుంది. ప్రపంచమంతా నేడు సేంద్రియ జపం చేస్తోంది. సకల అనర్థాలకు మూలమైన రసాయన ఎరువులు, పురుగుమందులకు దూరంగా ఉంటూ ప్రకృతి పర్యావరణ విధానాలకు ఆదరణ చూపుతున్నారు. రసాయనక సాగులో ఉన్న లోపాలను గుర్తించి ప్రకృతి బాట పట్టిన రైతులు ఎందరెందరో. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఆరోగ్య సంక్షోభం, అనార్యోగం. కాలుష్యం అనేది నాణ్యమైన ఆహార ఉత్పత్తుల కొరత వంటి అంశాలు ఎంతో మందిని ప్రకృతి వ్యవసాయం వైపు నడిపిస్తున్నాయి.

**ఆరోగ్యమే మహాభాగ్యం**

జనాభా వేగంగా పెరుగుతుంది. జనాభా ఆహార అవసరాలు తీర్చేందుకు పెద్ద ఎత్తున ఆహార పంటల సాగు చేస్తున్నారు. అయినా ఒక్కసారి వరదలు, కరువు, చీడపీడల వల్ల పంట నష్టం తప్పడం లేదు. ఇలాంటి సమయంలో కూరగాయలు, ధాన్యం ధరలు పెరిగిపోయి జనం గగ్గోలు పెడుతున్నారు. అనారోగ్యాలకి కారణమయ్యే మందుల పంటలు వద్దనుకునే వారికి పరిష్కారం మిద్దె తోట. ఇది ఇంటి పంట లోగిళ్లకి అందమే కాదు ఆరోగ్యానికి వరం కూడా. ఒకప్పుడు చిరు దివ్వెగా మొదలైన మిద్దెతోట నేడు కాంతి పుంజమై ప్రకాశిస్తోంది. నగరవాసులు అంతా ఒకర్ని చూసి మరొకరు స్ఫూర్తి పొంది మిద్దె తోటలను విస్తరింప చేస్తున్నారు.తోట పని మాకు చేత కాదు, మావల్ల కాదన్న వారు కూడా మేము సైతం అంటూ ముందుకు వస్తున్నారు. నేడు ప్రతి నగరంలో డాబా సేద్య దారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. సొంతింటి పంటకు మించిన మాధుర్య వంట లేదంటే పంటలు పండిస్తున్నారు. ఇంటికి కావాల్సిన పండ్లు కూడా పండిస్తూ ఇంటి పంట రుచులు ఆస్వాదిస్తున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వేసే మిద్దె తోటలు ఇప్పుడు పట్టణాలకు కూడా పాకాయి. ఉన్న కొద్దిపాటి స్థలంలోనే ఆకుకూరలు, పండ్లతోటలు వేస్తూ లాభాలు పొందడమే కాకుండా ఆరోగ్యాన్ని పొందుతున్నారు.

**డాబాలపై సేంద్రియ సాగు**

కూరగాయలు కొనడానికి అయ్యే ఖర్చులు తగ్గించుకోవడం, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెరటి తోటల పెంపకమే మార్గం. పట్టణ ప్రాంతాలలో పోషక పదార్థాల నిచ్చే కూరగాయలను పెంచి అందరికి ఆదర్శం అవుతున్నారు. పెరుగుతున్న జనాభాను, పోషకాహార లోపాన్ని, కూరగాయల ధరలను దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన తాజా కూరగాయల్ని, ఆకుకూరల్ని, పండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు ఇంటి దివ్యవరం. పెరటి తోటల పెంపకం%ొా% డాబా పైన సేంద్రీయ పద్ధతిలో కూరగాయలను పండించుకొని తాజా ఆహారాన్ని కొంతవరకు పొందవచ్చు.
గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లోని డాబాలపై సేంద్రియ సాగు ద్వారా టి అవసరాలకు సరిపడే కూరగాయలు పండించుకోవచ్చు. అంతే కాదు ఖాళీ స్థలం ఎక్కువగా ఉంటే లక్షల్లో ఆర్జించవచ్చు. టెర్రస్ గార్డెన్ గురించి చాలా మందికి తెలుసు. కానీ భవనాలపై చిన్న చిన్నగా ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఇంటిల్లిపాదికీ కావాల్సిన కూరగాయలు పండ్లు పండించుకోవచ్చు. ఎలాంటి పురుగు మందులు, రసాయనాలతో పనిలేకుండా సేంద్రియ పద్దతిలో ఆరోగ్యకరమైన ఉత్పత్తులను తీయవచ్చు. కేవలం వ్యవసాయ పొలాల్లోనే కాదు, ఖాళీ జాగాలో, ఇంటి పైకప్పు పైన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు సాగు ద్వారా ధరలను కూడా నియంత్రించవచ్చని వ్యవసాయ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఇంటి పైకప్పుపై కనీసం వంద చదరపు అడుగుల స్థలంలో కూడా ఏటా 300 కిలోల కూరగాయల దిగుబడి తీయవచ్చని పరిశోధనల ద్వారా తేలింది.



**వ్యవసాయ భూములపై ఒత్తిడి తగ్గించాలి**

పెరుగుతున్న జనాభా ఆహార అవసరాలను తీర్చేందుకు సాగు భూములపై ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో భూములు సారాన్ని కోల్పోతున్నాయి. మరోవైపు పట్టణాలు వేగంగా విస్తరించడంతో సాగు భూమి తగ్గిపోతుంది. వీటికి తోడు ఎల్ నినో, లానినో ప్రభావంతో వరదలు, కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయి. వీటిని అధిగమించి ఆహార అవసరాలు తీర్చుకోవాలంటే పెరటి సేద్యం, మిద్దె సేద్యం తప్పనిసరి, పట్టణాల్లో, గ్రామాల్లో ఏ కొద్ది ఖాళీ స్థలం ఉన్న అందులో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేసుకోవాలి.
ఖాళీ స్థలాలు అందుబాటులో లేకుంటే ఇంటి పై కప్పులపై కూరగాయల సాగు చేపట్టవచ్చు. విశ్రాంత ఉద్యోగులు, గృహిణులే కాదు, వారాంతంలో ఉద్వయోగులు గార్డెన్ లో పని చేయడం ద్వారా ఆరోగ్యంతోపాటు, ఇంటికి కావాల్సిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు పండించుకోవచ్చు. ఎక్కువ ఖాళీ స్థలం, ఇంటి పై కప్పు అందుబాటులో ఉంటే నెలకు కనీసం రూ.10 వేల నుంచి లక్షల్లో ఆర్జించవచ్చు.

**పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు**

పట్టణాల్లో నివసించే వారికి గ్రామాల్లో లాగా అంతగా ఖాళీ స్థలం ఉండదు. అయితే ఉన్న స్థలంలోనే పెరటి తోటల పెంపకాన్ని చేపట్టవచ్చు. దీనివల్ల ఆహ్లాదకరమైన వాతావరణం తో పాటు, రసాయనాల ప్రభావం లేని కూరగాయలను పొందవచ్చు. పరిసరాల ప్రాంతాల్లో ఉన్నటువంటి ఖాళీ స్థలాల్లో పెరటి తోటల పెంపకానికి ఉద్యానశాఖ సన్నాహాలు చేస్తున్నారు. కూరగాయల పెంపకం పై బడి పిల్లలకు అవగాహన కల్పించడంతో పాటు పిల్లలు మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే కూరగాయలను పండించవచ్చు.

**ఏడాది పొడవునా కల్తీ లేని కూరగాయలను తినవచ్చు.**

రోజురోజుకు కూరగాయల రేట్లు పెరుగుతున్న నేపథ్యంలో పెరటి తోట సాగు విధానం అందరికీ అనుకూలంగా ఉంటుంది.. పెరటి తోటల పెంపకంలో ఎట్టి పరిస్థితిలోనూ విషపూరితమైన రసాయన మందులు వాడరాదు. పెంపకంలో చిన్న చిన్న పద్ధతులు పాటించడం ద్వారా మంచి దిగుబడి తో పాటు నాణ్యమైన కూరగాయలను పొందవచ్చు.పెరటి తోటల పెంపకం వలన ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఏడాది పొడవునా కూరగాయలు పొందవచ్చు.కల్తీ లేని కూరగాయలను ఇంట్లోనే తక్కువ ఖర్చుతో పొందవచ్చు. అధిక పోషక విలువలు కలిగిన తాజా కూరగాయలు లభిస్తాయి..కుటుంబ సభ్యులకు, చిన్న పిల్లలకు మొక్కల పై ఆరోగ్యం పైన పోషక విలువలు కలిగిన ఆహార నియమాలపై అవగాహన పెంచవచ్చు. పెరటి మొక్కల పెంపకం వలన మానసిక ఉల్లాసమే కాక, శారీరక వ్యాయామానికి కూడా ఉపయోగపడుతుంది.

**అసలు ఏం చేయాలి**

సాగుచేసే పెరటి తోటల విషయంలో చాలా శ్రద్ధ తీసుకోవాలి. ముందుగా పశువుల ఎరువు వేసి నేలను చదును చేయాలి. తర్వాత పాదులు తీసుకుని విత్తనాలను సరైన దూరంలో విత్తుకోవాలి. విత్తిన వెంటనే తేలికపాటి నీటి తడులు ఇవ్వాలి. ఐదారు రోజులకు ఒకసారి నీటి తడులు ఇవ్వాలి. వేడి వాతావరణం లేకుండా చూసుకోవాలి. ఎప్పటి కప్పుడు కలుపు సమస్య లేకుండా ఎండ, సూర్యరశ్మి తగిలేలా చూసుకోవాలి. తోటలకు నీటి వసతి దగ్గర ఉండే విధంగా చూసుకోవాలి. విత్తనాలు విత్తేటప్పుడు సరైన దూరం పాటించాలి.టమాటా మొక్కలు నాటిన వెంటనే కర్రలతో లేదా స్టేకింగ్‌తో ఊతం ఏర్పాటు చేయాలి. జాతి కూరగాయలైన కాకర, బీర, సొర వంటి వాటికి పందిర్లు పాకించాలి. ఇంటి పైకప్పుపై నేరుగా మట్టి పోసి సాగు చేయడం సాధ్యం కాదు. అందుకే కుండీలు ఏర్పాటు చేసుకోవాలి. లేదా పాలిథిన్ షీట్ కవర్ వేసుకుని చిన్ని చిన్న గదులు తయారు చేసుకోవాలి. వర్షపు నీరు, మొక్కలకు పోసిన నీడి తడి ఇంటి పైకప్పుకు చేరకుండా జాగ్రత్తలు పాటించాలి. ఇంకా కొంచెం పెట్టుబడి పెట్టగలిగితే షేడ్ నెట్, పాలీహౌస్ ఏర్పాటు చేసుకోవచ్చు. ఇలాంటి ఏర్పాట్లు చేసుకుంటే ఏడాదంతా కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు దిగుబడి తీయవచ్చు. మీ ఇంటి అవసరాలకే కాదు. మీ కాలనీ లోని అందరి అవసరాలు తీర్చవచ్చు. డబ్బు కూడా సంపాదించవచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో టెర్రస్ గార్డెన్ చేసే వారికి రాయితీపై పరికరాలు కూడా అందజేస్తున్నారు.

# శ్రీ వేంకటేశ్వర దివ్యచరిత్ర-2

## భృగువు చరిత్ర:



భృగువు బ్రహ్మమానసపుత్రులలో ఒకడుడు.
ఇతని పుత్రుడుడు కవి. పౌత్రుడు అసురులకు గురువు అయిన శుక్రాచార్యులు.
భార్గవ వంశ మూలపురుషుడు అయిన భృగువు బ్రహ్మ హృథయ స్థానం నుండి జన్మించెను
ఇదికాక ఇతనికి ఖ్యాతివలన ధాత, విధాత అని ఇరువురు కొడుకులు కలిగిరి. అందు ధాతకు మృకండుఉడు, విధాతకు ప్రాణుఉడును జన్మించిరి.
ప్రాణుని కొడుకు వేదశిరుఉడు. వేదశిరుని కొడుకు ఉశేనస్సు. మృకండుని కొడుకు మార్కండేయుఉడు.
భృగు మహర్షి ప్రజాపతులలో నవ బ్రహ్మలలో అగ్రజుడు కనుక ఆయన అత్యంత శక్తివంతుడే కాకుండ సకల దేవతలకు సకల ఋషులకు మానవులకు పూజ్యుడు
వారుణ యాగమున అగ్ని తేజమున జన్మించెను కనుక "వారుణీ విద్య" కు అధిపతి అయ్యారుఇతఉడు భాగీరథీ దక్షిణతీరమున మహాపద్మము అనియెడు పురమునందు ఉండెనుఅతని భార్య పులోమ గర్భవతిగా ఉన్నప్పుడు, ఒకనాడు భృగువు "నేను నదీ స్నానానికి వెళ్ళొస్తాను, ఈలోగ నువ్వు నిత్యాగ్నిహోత్రానికి అవసరమిన సామాగ్రి కూర్చుము" అని చెప్పి వెడలినాడు.
పులోమ హోమగుండంలో అగ్ని వెలిగించి, మిగతా పనులు చేసుకుంటూ వుండగా
పులోముడు అను రాక్షసుడు, అక్కడికి వచ్చి ఆమెను చూసి కామించి, ఆమె గురించి అగ్నిదేవున్ని అడుగుతాడు.
" నేను నిజం చెప్పిన పులోమకి హాని కలుగును, అబద్ధము చెప్పిన నాకు అసత్య దోషము అంటును అని" అని అగ్నిదేవుడు యోచించి
చివరికి నిజమ చెప్పాలనే నిర్ణయంతో, ఆమె భృగు మహర్షి భార్య పులోమ అని చెప్తాడు.
పులోముడు ఆమెను పెళ్ళి కాకముందు ప్రేమిస్తాడు
కాని పులోమ తిరస్కరిస్తుంది.
ఇప్పుడు సమయం వచ్చిందని ఆమెను చెరబట్టాలని నిశ్చయించి
పేద్ద వరాహంగా మారి ఆమెను తన భుజాలపై వేసుకుని పారిపోవడానికి ప్రయత్నించగా
ఆమెకు ప్రసవం జరిగి మగ పిల్లవాడు జన్మిస్తాడు
అతనే చ్యవనడు, అత్యంత శక్తి మంతుడు
ఆ బాలుడు కోపంతో పులోమున్ని చూడగానె, మంటలలో పులోముడు కాలిపోతాడు.
అప్పుడు పులోమ ఆ పిల్లవాని తీసుకొని ఆశ్రమానికి పోయి జరిగిందంతా భృగువు కి చెప్తుంది.
భృగువు కోపంతో నీ గురించి ఎవరు చెప్పారు అని అడుగుగా అగ్నిదేవుడు చెప్పాడు అని పులోమ చెప్తుంది.
అగ్నిదేవుడు నేను అబద్ధం చెప్పిన పాపం చుట్టుకుంటుందని నిజం చెప్పాను అని
పలుకగా భృగువు " ఇక నుండి నువ్వు సర్వభక్షకునివి అగుదువు" అని శపిస్తాడు.
అప్పుడు అగ్నిదేవుడు "నేను సర్వభక్షకున్ని అయిన, దేవతలకు హవిస్సులు ఎలా తెసుకెళ్ళలి" అని, తన మంటలను ఆపివేస్తాడు.
ఇక హోమాలు, దేవతలకు హవిస్సులు లేకపోవడంతో బ్రహ్మదేవుడు అగ్ని దగ్గరికి వచ్చి
"ఓ అగ్నిదేవా, భృగువు శాపం ప్రకారం నువ్వు సర్వభక్షకునివే,
కానీ నీ పవిత్రత పోలేదు కావున నువ్వు ఎప్పటిలాగే దేవతలకు హవిస్సులు చేరవేస్తూండు"
అని చెప్పగా అగ్నిదేవుడు అంగీకరిస్తాడు
ఇంతటి శక్తి మంతుడు ఆ భృగు మహర్షి అంతే కాక
భగవద్గీతలో శ్రీ కృష్ణ పరబ్రహ్మ భృగువు గురించి ఇలా పలికెను
శ్లో: మహర్షీణాం భృగురహం గిరామస్మ్యక మక్షరం!
యజ్ఞానాం జపయజ్ఞోస్మి స్థావరాణాం హిమాలయం!!
మహర్షులలో భృగుమహర్షిని నేనే
అక్షరములలో ఓంకారమును నేనే
యజ్ఞములలో జపయజ్ఞము నేనే
స్థావరములలో హిమాలయమును నేనే యని పరమాత్మ పలికెను
అనగా శ్రీ మహా విష్ణువే "భృగు మహర్షి" యని అవగతమవుతున్నది
తన తపఃశక్తిచే తన పాదమునఒక నేత్రం మొలిచేలా చేసుకున్నమహా విశిష్టత కలిగిన మహాత్ముడు భృగు మహర్షి
ఆందువల్ల త్రిమూర్తులను పరీక్ష జేయగల కార్యమాయన మాత్రమే నిర్వర్తింపగలడు అని నిశ్చయించినారు
తక్కిన మునులు కూడా "భృగువును పంపినచో పని చక్కబడును" అని ఏకీభవించిన వారయి వారి ఆమోదమును తెలిపిరి.
భృగువు తన పై బెట్టిన దుష్కర కార్యసాధనకై వారి వద్ద శెలవు గైకొని వెడలినాడు..
నిత్యనిర్మల గోవిందా, నీలమేఘశ్యామా గోవిందా, పురాణపురుష గోవిందా, పుండరికాక్ష గోవిందాబీ
గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా, గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా.
శ్రీవేంకటేశ్వరునిదివ్య లీలల లో మరికొన్ని తదుపరి సంపుటిలో తెలుసుకుందాం.

# విజయవాడ కనకదుర్గమ్మ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెజవాడ కనకదుర్గమ్మ కొలువ్కైన (ఇంద్రకీలాద్రి) శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం. అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకి.. అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. ఇక్కడ శ్రీచక్ర అధిష్ఠాన దేవత దుర్గమ్మగా వెలసింది! కోరినవారికి వరాలిచ్చే కొంగు బంగారంగా 'బెజవాడ కనకదుర్గ'గా వాసికెక్కింది. ఈ దుర్గ గుడి క్షేత్ర పాలకుడు.. ఆంజనేయస్వామి. అందుకే ఇక్కడికొచ్చే భక్తులు ముందుగా హనుమను దర్శించుకొని.. ఆపై అమ్మవారిని.. మల్లేశ్వరస్వామివారిని దర్శించుకుని.. ఆశీస్సులు పొందుతుంటారు.

**ఇంద్రకీలాద్రి స్థలపురాణం**

త్రైలోక్యమాత.. దుర్గాదేవి లోకకంటకుడ్కైన మహిషాసురుడిని సంహరించిన అనంతరం.. ఇంద్రాది దేవతల కోరికపై పరమ పవిత్రమైన ఇంద్రకీలాద్రి మీద మహామహిమాన్వితమైన మహిషాసుర మర్దిని రూపంలోనే స్వయంభువుగా వెలిసింది. ఇక్కడే 12వ శతాబ్దంలో విష్ణువర్ధన మహారాజు అమ్మవారిని కొలిచినట్లు శాసనాలు చెబుతున్నాయి. విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణ దేవరాయలు అమ్మవారిని దర్శించుకున్నట్లు చరిత్రలో ఉంది. ఉగ్ర స్వరూపిణిగా ఉన్న అమ్మవారిని శంకరాచార్యులు దర్శించుకుని శ్రీచక్రం వేసి శాంతి స్వరూపిణిగా మార్చారని స్థలపురాణంలో ఉంది.పరిసరాల్లోని ఉపాలయాలు: ఇంద్రకీలాద్రిపై అమ్మవారి ఆలయంతో పాటు మల్లేశ్వరాలయం, క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వరాలయం, నటరాజస్వామి ఆలయం ఉన్నాయి. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఈ ఆలయాలను సందర్శించి భక్తితో పూజలు చేస్తారు.

**దర్శన సమయాలు**

వేకువజామున 4 గంటల నుంచి 9 గంటల వరకు అమ్మవారిని దర్శనం చేసుకోవచ్చు. మధ్యాహ్నం భోగం సమయంలో కాసేపు దర్శనాన్ని నిలిపివేస్తారు.

ఆలయంలో చేసే ప్రధాన పూజలు: ఇంద్రకీలాద్రిపై ఖడ్గమాల, లక్ష కుంకుమార్చన, స్వర్ణపుష్పాలతో అర్చన, శ్రీ చక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం ప్రధానపూజలు.

ఖడ్గమాల పూజ తెల్లవారుజామున 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ సేవలో పాల్గొనే భక్తులు రూ. 516 చెల్లించి వేకువజామున 4 గంటలకు ఆలయానికి చేరుకోవాలి. రెండుగంటల పాటు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ పూజ జరుగుతుంది. ఒక టిక్కెట్టుపై దంపతులను అనుమతిస్తారు.

మిగతా పూజలకూ రుసుం.. రూ. 516 మాత్రమే. ఈ పూజలు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు జరుగుతాయి. ఒక టిక్కెట్టుపై దంపతులు పాల్గొనవచ్చు. ఈ పూజల కోసం ఉదయం 8 గంటలకే ఆలయానికి చేరుకోవాలి. ప్రధానమైన పూజల్లో స్వర్ణపుష్ప పూజ ఒకటి. ప్రతి గురువారం సాయంత్రం 5.15 గంటల నుంచి 6.30 గంటల వరకు అమ్మవారి అంతరాలయంలో 108 స్వర్ణపుష్పాలతో జరిగే ఈ పూజలో భక్తులు రూ. 2,500 చెల్లించి పాల్గొనవచ్చు. కేవలం ఏడు టిక్కెట్లు మాత్రమే ఇస్తారు.

రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 6.30 గంటల వరకు హారతుల సమయం. ఈ సమయంలో అమ్మవారి హారతులు తిలకించేందుకు రూ. 200 టిక్కెట్టు తీసుకుంటే.. ఒక టిక్కెట్టుపై ఇద్దరు చొప్పున అనుమతిస్తారు. స్థలాభావం కారణంగా కేవలం 20 టిక్కెట్లు మాత్రమే రోజూ సాయంత్రం 4 గంటల నుంచి దేవస్థానం అధికారులు కౌంటరులో విక్రయిస్తారు. దసరా ఉత్సవాలు, భవానీదీక్షలు, బ్రహ్మోత్సవాల సమయంలో కాకుండా ఈ పూజలు నిర్వహించుకోవచ్చు. పూజలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి శేషవస్త్రం, రవిక, లడ్డూప్రసాదం అందజేస్తారు.

దేవస్థానంలో నిర్వహించే పూజలు: ఇంద్రకీలాద్రిపై దేవస్థానంలో పరిమిత దినాల్లో నిర్వహించే ప్రత్యేక పూజల్లో భక్తులు ఉచితంగా పాల్గొనవచ్చు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు దర్బారు సేవ, ఆదివారం సాయంత్రం 7 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక సేవలు జరుగుతాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు కృష్ణానదీ తీరాన దుర్గాఘాట్‌లో కృష్ణమ్మకు పంచహారతులు ఇస్తారు. ఈ హారతులను భక్తులంతా తిలకించవచ్చు. దసరా రోజుల్లో భవానీలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తారు.

అన్నప్రసాద వితరణ: 1991 నుంచి ఇంద్రకీలాద్రిని దర్శించుకునే భక్తులకు శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తోన్నారు. భక్తులు అందించిన విరాళాలను బ్యాంకుల్లో డిపాజిట్ చేసి వాటిపై వచ్చే ఆదాయంతో రోజూ 5 వేల మందికి ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అన్నప్రసాద వితరణ చేస్తున్నారు.

రవాణా సౌకర్యాలు: విజయవాడ.. రైలు.. రోడ్డు.. విమాన మార్గాల్లో అనుసంధానమై వుంది. కోల్‌కతా- చెన్నై జాతీయరహదారిపై ఉన్న నేపథ్యంలో విజయవాడకు దేశం నలుమూలల నుంచి రోడ్డుమార్గంలో చేరడం చాలా సులభం. ఆపై ఇక్కడి పండిట్ నెహ్రూ సెంట్రల్ బస్‌స్టేషన్ నుంచి ఇంద్రకీలాద్రిపైకి ప్రతి 10 నిమిషాలకో సిటీ/మెట్రో బస్సు చొప్పున ఉన్నాయి. అలాగే ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయి. సొంత వాహనాల ద్వారా అమ్మవారి సన్నిధికి చేరుకోవచ్చు. అలాగే విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ మెట్రో బస్సులతో పాటు ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు విస్తృతంగా లభిస్తాయి. గన్నవరం విమానాశ్రయం ద్వారా కూడా సుదూర ప్రాంతాల వారు సులభంగా విజయవాడ-ఇంద్రకీలాద్రిని చేరవచ్చు.వసతి సౌకర్యం: ఇంద్రకీలాద్రిపై మేడపాటి గెస్ట్‌హౌస్.. ఇంద్రకీలాద్రి గెస్ట్‌హౌస్‌ల్లో కలిపి మొత్తం (ఏసీ.. నాన్ ఏసీ) 55 గదులు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. వీటిని రోజుకు కనిష్ఠంగా రూ. 500 నుంచి గరిష్ఠంగా రూ. 1200 చొప్పున రుసుంతో కేటాయిస్తారు. ఇవి కాకుండా విజయవాడ నగరంలో పలు ప్రభుత్వ.. ప్రైవేటు వసతిగృహాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో వసతి గురించి భక్తులు ఇబ్బంది పడాల్సిన పనిలేదు. మరిన్ని వివరాలకు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం వెబ్‌సైట్‌ను చూడవచ్చు.

# కాలభైరవుడు ఎవరు? శివాలయం బయట ఎందుకు ఉంటాడు?

**కాలభైరవుడిని పరమేశ్వరుడి పరిపూర్ణ అవతారంగా భావిస్తారు. బ్రహ్మవిష్ణువులను ఆవహించిన అజ్ఞానాన్ని తొలగించడానికి రుద్రుడి భృకుటిలోంచి పుట్టిన ఆ మహాశక్తిమంతుడు... దుష్టశిక్షకుడిగా, గ్రహపీడల్ని తొలగించే దేవుడిగా పూజలు అందుకుంటున్నాడు. వారణాసికి కాలభైరవుడే క్షేత్రపాలకుడు.**



**భైరవః పూర్ణ రూపోహి శంకరస్యపరాత్మనః**
**మూఢాస్తంవై నజానంతి మోహితాశ్శివమాయయా**

.అంటుంది శతరుద్రసంహితం. శివపురాణమూ, కాశీఖండమూ కాలభైరవుడి గొప్పదనాన్ని కొనియాడాయి. భైరవుడిని స్మరించుకోవడానికైనా ఓ యోగం ఉండాలంటారు. పక్కనే కాలభైరవక్షేత్రం ఉన్నా చాలా సందర్భాల్లో మనం పట్టించుకోం. లోపలికెళ్లాలన్న ఆలోచనా రాదు. అందుకో కారణం ఉందంటారు ఆధ్యాత్మికవేత్తలు. పరమశివుడు మనల్ని ఓరకమైన మాయాలో పడేస్తాడట. దీంతో... కాలభైరవుడి మహత్తును అర్థం చేసుకోలేకపోతామట. ఆ మాయాపొర తొలగిననాడు... పరమేశ్వరుడి పూర్ణాంశ అయిన కాలభైరవుడు కళ్ళెదుట దర్శనమిస్తాడు. కాలభైరవ ఉపాసన ప్రాచీనమైంది. భైరవుడిని పూజిస్తే గ్రహ దోషాలూ, అపమృత్యు గండాలూ తొలగిపోతాయనీ ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయనీ మంత్రశాస్త్రం చెబుతోంది. కాశీ మహానగరం, ఉజ్జయిని తదితర ప్రాచీన క్షేత్రాల్లో కాలభైరవుడి ఆలయాలున్నాయి.

**ఎవరీ కాలభైరవుడు...**

శివపురాణంలో కాలభైరవ వృత్తాంతం ఉంది. ఓసారి మహర్షులకు ఈశ్వర తత్వాన్ని అర్థం చేసుకోవాలన్న జిజ్ఞాస కలిగింది. ఎవరు చెబుతారా అని ఆలోచించారు. సృష్టికర్తను మించిన బ్రహ్మజ్ఞాని ఎవరుంటారు? నేరుగా బ్రహ్మ తపస్సు చేసుకుంటున్న మేరు పర్వతానికి వెళ్లారు. బ్రహ్మదేవుడు కూడా ఆ నిగూఢ రహస్యాన్ని తప్పక బోధిస్తానని మాటిచ్చాడు. అంతలోనే...సృష్టికర్త చుట్టూ ఓ మాయాపొరను సృష్టించాడు పరమేశ్వరుడు. దీంతో, మనసులో ఏ మూలనో ఉన్న అహంకారం బయటికొచ్చింది. 'పిచ్చి మహర్షులూ! పరమతత్వం గురించి చెప్పేదేముంది? నేనే ఆ మహాతత్వాన్ని. స్వయంభువును నేను. విధాతను నేను. సృష్టిస్థితిలయ కారకుడినీ నేను. మీ ప్రశ్నకు జవాబు కూడా నేనే..' అంటూ ప్రగల్భాలు పలికాడు. అక్కడే ఉన్న విష్ణుమూర్తికి ఆ మాటలు వినిపించాయి. మాయకే మాయలు నేర్పగలిగిన విష్ణుమూర్తిని కూడా మాయాపొర కమ్మేసింది. 'కాదుకాదు...నేనే గొప్ప' అంటూ వాదానికి దిగాడు. ఇద్దరూ కలసి వేదాల దగ్గరికెళ్లారు. వేదాలు పురుషరూపాన్ని ధరించి 'యదంతస్థాని భూతాని యత్సర్వం ప్రవర్తరే...' - సకల ప్రాణుల్నీ తనలో లీనం చేసుకున్నవాడ్కైన రుద్రుడే పరమతత్వం అంటూ ఆ వేదపురుషుడు పరమేశ్వరుడిని కొనియాడాడు. ఓంకారం కూడా శివుడే సర్వేశ్వరుడని నిర్ధారించింది. అంతలోనే...దివ్యతేజస్సుతో ముక్కంటి ప్రత్యక్షం అయ్యాడు. ఆ ఆకారాన్ని చూసి బ్రహ్మ ఐదో తల ఫక్కున నవ్వింది. దీంతో శివుడు ఆగ్రహంతో వూగిపోయాడు. భృకుటి ముడిపడింది. అందులోంచి భయంకరమైన ఆకారంతో ఓ కాలపురుషుడు ఆవిర్భవించాడు. అతడే కాలభైరవుడు. భయంకరంగా ఉంటాడు కాబట్టి భైరవుడన్న పేరొచ్చింది. పాపాల్ని పరిహరించేవాడిగా 'పాపభక్షు' అయ్యాడు. కాలభైరవుడికి కాశీనగరం మీద ఆధిపత్యాన్ని ప్రసాదించాడు మహాదేవుడు. శివుడి ఆదేశాన్ని అనుసరించి ...తన వేలిగోటితో బ్రహ్మ ఐదో తలను తెగ నరికేశాడు కాలభైరవుడు. కానీ, ఆ తల కిందపడిపోకుండా భైరవుడి చేతికి అంటుకుపోయింది. అంతలోనే విష్ణువు చుట్టూ తిరుగుతున్న మాయ కూడా తొలగింది. శివతత్వాన్ని నోరారా మెచ్చుకున్నాడు. దీంతో, నాగభూషణుడు శాంతించి విష్ణుమూర్తిని ఆలింగనం చేసుకున్నాడు. చేతికి అంటుకున్న బ్రహ్మకపాలాన్ని మాత్రం కాలభైరవుడు వదిలించుకోలేకపోయాడు. ముల్లోకాలూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. కాశీనగరంలో కాలుపెట్టగానే, మహాద్భుతం జరిగినట్టు...కపాలం వూడిపడింది. దీంతో కాలభైరవుడు ఆనంద తాండవం చేశాడు. కాశీక్షేత్రంలోని ఆ ప్రాంతమే 'కపాలమోచన' దివ్యతీర్థంగా ప్రసిద్ధమైంది. ఇక్కడ పితృదేవతలకు తర్పణాలు ఇస్తారు. ఈ తీర్థానికి ఎదురుగా కాలభైరవుడు కొలువుదీరాడు. స్థానికులు 'లాట్ భైరవ' అని పిలుచుకుంటారు. ఈ క్షేత్రంలో మహాభైరవాష్టమిని ఘనంగా జరుపుతారు. కార్తికమాసంలోని కృష్ణపక్ష అష్టమినే...కాలాష్టమిగా, కాలభైరవ జయంతిగా జరుపుకుంటారు. మార్గశిర కృష్ణపక్ష అష్టమిని మహాభైరవాష్టమిగా నిర్వహించుకునే వారూ ఉన్నారు. ఆ రోజు కాలభైరవుడి సన్నిధిలో జాగరణ చేస్తారు.

పరమశివుడి ఆదేశం ప్రకారం...కాలభైరవుడే కాశీ క్షేత్రాధిపతి. ఏ ఆలయానికి వెళ్లినా ముందుగా క్షేత్ర పాలకుడిని సందర్శించుకోవడం ఆచారం. ఇక్కడ అష్టభైరవుల ఆలయాలున్నాయి. విశ్వనాథుడి ఆలయానికి కొద్దిదూరంలో కాలభైరవమూర్తి దర్శనమిస్తాడు. రకరకాల భయాలతో బాధపడేవారు ఇక్కడ రక్షరేకులు కట్టించుకుంటారు. దేవుడికి నైవేద్యంగా మద్యాన్ని సమర్పిచడం ఈ క్షేత్ర ప్రత్యేకత. మణికర్ణికాఘాట్ ప్రాంతంలో కాలభైరవుడిని మశాన్ (శ్మశాన)బాబాగా కొలుస్తారు. ఉజ్జయినిలో వెలసిన కాలభైరవుడు కూడా మహాశక్తిమంతుడని భక్తుల విశ్వాసం. ఢిల్లీ నగరంలోనూ కాలభైరవ క్షేత్రం ఒకటుంది.

# సైనసైటిస్‌కు స్వస్తి



**వాన చినుకులకు కొందరు మురిసిపోతారు. కానీ మరికొందరు భయపడతారు. వర్షంలో తడిస్తే ఆరోగ్య సమస్యలు ఎక్కడ వస్తాయోనని వారి బాధ. చలికి.. చల్లగాలికి.. వర్షానికి అలా వేధించే సమస్యే సైనసైటిస్. చూడడానికి చిన్న సమస్యగానే కనిపించినా ఇది ప్రమాదకరమైంది. దీనినెలా గుర్తించాలి? చికిత్స ఏంటి? తీసుకోవాల్సిన జాగ్రత్తలేంటి? తెలుసుకొని సైనస్‌కు స్వస్తి పలుకుదాం.ఆధునిక జీవనశైలి సైనసైటిస్ సమస్యను తీవ్రతరం చేస్తున్నది. ప్రతి పదిమందిలో ఐదుగురు సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. వ్యాధి నిరోధక శక్తి లోపించడం కూడా దీనికి కారణం అవుతున్నది. వాతావరణంలో మార్పులు వస్తే కొందరు ఎక్కడ తమకు సైనసైటిస్ సమస్య వస్తుందేమోనని భయపడుతున్నారని చెప్తున్నారు సౌత్ కొరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఉల్సాన్ నిపుణులు. జీవనశైలి మార్చుకుంటే ఈ సమస్యను ప్రారంభంలోనే అధిగమించవచ్చు అని చెప్తున్నారు.**



సైనసైటిస్ అంటే?: కపాలంలో గాలితో నిండిన కుహరాన్ని సైనస్ అంటారు. మ్యూకస్ మెంబ్రేన్ అనే మెత్తటి పొరతో సైనస్ కప్పబడి పలుచటి ద్రవపదార్థాన్ని తయారుచేస్తుంది. ఇది మనం ఊపిరి పీల్చినప్పుడు శరీరంలోకి ప్రవేశించిన గాలికి సరైన ఉష్ణోగ్రత, తేమ కల్పిస్తుంది. కపాలంలోని ఎముకల్లో గాలి ఉండడం వల్ల వాటి బరువు తగ్గించడంలో క్రియాశీలకంగా పనిచేస్తుంది. అంతేకాదు.. మనం మాట్లాడినప్పుడు శబ్దం రావడానికి కూడా ఇది ఉపయోగపడుతుంది. కొన్నిసార్లు ఎలాంటి పొర అడ్డులేకుండా సైనస్ నేరుగా ముక్కు రంధ్రంలోకి తెరుచుకుంటుంది. ఆ సమయంలో స్రవించిన స్రావాలు వాటి మార్గంలో అడ్డుపడటం వల్ల శ్వాస సమస్యలు ఏర్పడుతాయి. దీనినే సైనసైటిస్ అంటారు.

**లక్షణాలు** : తలనొప్పి, ముక్కు దిబ్బడ, నీరు కారడం, దగ్గు, జలుబు సైనసైటిస్ లక్షణాలు. వాతావరణం మారినప్పుడల్లా వైరస్, బాక్టీరియా, ఇన్ఫెక్షన్ల వల్ల సైనసైటిస్ వస్తుంటుంది.

ఎన్ని రకాలు? : సింపుల్‌గా చెప్పాలంటే కళ్లు, ముక్కు, పక్కభాగం ఎముకల్లో ఉండే సన్నని గాలితో నిండిన సైనస్ భాగం ఇన్ఫెక్షన్లతో వాచిపోవడాన్ని సైనసైటిస్ అంటారు. దీనిలో ఫ్రాంటల్, పారానాసల్, ఎత్మొయిటల్, మ్యాగ్జిలరీ, స్ఫినాయిడల్ వంటి రకాలు ఉన్నాయి. కానీ ముఖ్యంగా వీటిని మూడు రకాలుగా చెప్తారు. ఒక్కో దశలో ఒక్కో రకమైన తీవ్రతతో ఉంటుంది.

1. **అక్యూట్ సైనసైటిస్**
2. **సబ్ అక్యూట్ సైనసైటిస్**
3. **క్రానిక్ సైనసైటిస్**

అక్యూట్ సైనసైటిస్ వారం రోజులుంటుంది. సబ్ అక్యూట్ 4-8 వారాలుంటుంది. క్రానిక్‌ను దీర్ఘకాలిక సైనసైటిస్ అంటారు. ఇది 8-10 వారాలు బాధిస్తుంది. ఇండియాలో కన్నా అమెరికాలో సైనసైటిస్ సమస్యలు ఎక్కువ అని సర్వేలు చెప్తున్నాయి. 2.4 లక్షల మంది అమెరికన్లు సైనసైటిస్‌తో బాధపడుతున్నారట. వ్యాధిని తేలికగా తీసుకోవడమే వ్యాధి తీవ్రతకు కారణంగా చెప్పుకోవచ్చు. ఆపరేషన్ చేసినా కూడా సరైన జీవనశైలి లేకపోతే ఈ సమస్య మళ్లీ వచ్చే ప్రమాదం ఉంది.

ఎలాంటి సమస్యలు?: సైనసైటిస్ వల్ల సైనస్ భాగంలో తీవ్రమైన ఒత్తిడి, నొప్పి కలుగుతాయి. చీముతో కూడిన స్రావాలు ముక్కు నుంచి బయటకు వస్తాయి. ముక్కు దిబ్బడగా ఉంటుంది. ముక్కులో ఇన్ఫెక్షన్లు మొదలవుతాయి. కొన్నిసార్లు సూక్ష్మజీవులు ఎక్కువగా ఉన్న నీళ్లలో ఈత కొట్టడం వల్ల అవి సైనస్‌లోకి ప్రవేశించి వ్యాధిని కలిగిస్తాయి. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరిన్ ఎక్కువగా ఉంటే కూడా ఆ గాలి ముక్కు రంధ్రాల ద్వారా సైనస్‌లోకి చేరి మ్యూకస్ మెంబ్రేన్ వాచిపోతుంది. దంతాలలో వచ్చే ఇన్‌ఫెక్షన్ వల్ల కూడా సైనస్ సమస్యలు వస్తాయి. దీర్ఘకాలికంగా సైనసైటిస్ వ్యాధితో బాధపడే వారు కనురెప్పల వాపు, కనుగుడ్లు పక్కకు జరిగి ఉండటం, కన్ను నరం దెబ్బతిన్నపుడు చూపు కోల్పోవడం, వాసన తెలియక పోవడం, తరచూ జ్వరం రావడం, ఎదుగుదల లోపాలు వంటి సమస్యలు వస్తాయి.

ఇతర సమస్యలూ కారణమే: వేరే ఇతర ఆరోగ్య సమస్యలు ఉంటే వాటి వల్ల కూడా సైనసైటిస్ సోకుతుంది. పుష్టికరమైన ఆహారం తీసుకోకపోవడం, చికెన్ పాక్స్, కోరింత దగ్గు, డయాబెటీస్ సమస్యలు ఉన్నట్లయితే సైనసైటిస్ వస్తుంది. చాలా కేసుల్లో సైనసైటిస్ వైరల్ ఇన్‌ఫెక్షన్‌గా మారుతుంది. తర్వాత బాక్టీరియా చేరి సైనస్ సమస్యగా మారుతుంది. ఈ హానికర సూక్ష్మజీవుల్లో స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, హీమోఫిలస్ ఇన్‌ఫ్లూయెంజా, స్టెఫైలోకోకస్ ఆర్‌ఈయస్ వంటి వాటివల్ల కూడా సైనసైటిస్ సమస్య వస్తుంది. మ్యూకోసల్ మెంబ్రేన్, సైనస్ ఎముకల మీద కూడా ప్రభావం వల్ల.. దంతాలకు ఉన్న అంటు సైనస్‌లకు వ్యాపించడం వల్ల సైనసైటిస్ సమస్య వస్తుంది.వ్యాధి నిర్ధారణ: ముఖం భారంగా ఉండటం, తలనొప్పి, గొంతులోకి ద్రవం కారటం, చెవిలో చీము పట్టడం, కోపం, మానసిక స్థైర్యం కోల్పోవటం, అలసట, విసుగు, పనిపై శ్రద్ధ లేకపోవటం వంటి లక్షణాలు వరుస క్రమంలో ఉంటే సైనసైటిస్‌గా గుర్తించాలి. దీనిని సీటీ స్కానింగ్, ఎక్స్‌రే ద్వారా నిర్ధారిస్తారు.

**కారణమేంటి?**

సైనస్‌లో సరైన వెంటిలేషన్ లేకపోవడం ముఖ్య కారణం. సాధారణంగా సైనస్‌లో మ్యూకస్ ద్రవాలు సీలియరీ మూమెంట్ వల్ల ఆస్టియాను చేరి అక్కడ నుంచి ముక్కు రంధ్రాల్లోకి చేరుతాయి. ఇది జరుగకుండా సైనస్‌లో తయారయ్యే పదార్థాలు నిల్వ ఉండి విధులకు ఆటంకం కలిగిస్తాయి. ముఖ్యంగా నాసికా కవచం, స్ఫుటం నిర్మాణంలో తేడాలు ఏర్పడతాయి. కొందరికి ముక్కులోని ద్రవాల చిక్కదనం వల్ల కూడా ఈ సమస్య వస్తుంది. ఒకసారి సైనసైటిస్ వచ్చి మ్యూకోసా దెబ్బతింటే పదే పదే వచ్చే అవకాశాలు ఉన్నాయి. వాతావరణం తేమగా, చల్లగా ఉన్నప్పుడు వాటి ప్రభావం వల్ల సైనసైటిస్ వస్తుంది.

**చికిత్స:** అమాక్సిసిల్లిన్ లేదా ఆంపిసిల్లీన్ మందులు ఇవ్వవచ్చు. ఓరల్ డ్రిక్సోరాల్, డిమెటాప్ మందులతో కూడా తగ్గుతుంది. స్టీమ్‌ను పీల్చుకొనుట ద్వారా హీట్‌ను కలిగించుట ద్వారా ముక్కు నుంచి స్రావాలు బయటకు రప్పించి ఉపశమనం కలిగించవచ్చు. నాసల్ స్ప్రేలు కొంతవరకు ఉపశమనాన్ని కలిగిస్తాయి. మందులకు తగ్గకపోతే మాత్రం శస్త్రచికిత్స ద్వారా సైనస్‌కు కారణమైన దుర్మాంసాన్ని తొలగించవచ్చు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

- ఎలర్జీ కలిగించే వస్తువులను దూరంగా ఉంచాలి.
- తగిన పోషకాహారం తీసుకోవాలి. వ్యాయామం చేయాలి. తగినంత విశ్రాంతి తీసుకోవాలి. వ్యాధి నిరోధక శక్తి పెంపొందించుకోవాలి.
- శ్వాసకోశ అంటువ్యాధులతో బాధపడుతూ ఉన్న వ్యక్తులకు దూరంగా ఉండాలి.
- శ్వాసకోశ వెలుపలి భాగాల్లో అంటు 7- 10 రోజుల కంటే ఎక్కువ ఉండకుండా చూసుకోవాలి.
- ముక్కు నుండి వచ్చే స్రావాల రంగు మారినా లేదా చెడు వాసన వస్తున్నా డాక్టర్‌ను సంప్రదించాలి.
- టాన్సిలైటిస్‌తో బాదపడుతున్నవారు వెంటనే ఈఎన్‌టీ నిపుణులను సంప్రదించాలి.



## వయసును మరిపించి.. దీర్ఘాయువుకు బాటలు పరిచి..!

శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, పోషకాల గనిగా పేరొందిన మష్రూమ్స్ ఆరోగ్యానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. మష్రూమ్స్‌లో ఔషధ గుణాలు పుష్కలంగా లభిస్తుండటంతో ఇవి ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆహారంగా పేరొందాయి. వయసు మీదపడటం ద్వారా వచ్చే లక్షణాలను దీటుగా నిలువరించి వృద్ధాప్యాన్ని జాప్యం చేయడంలో మష్రూమ్స్ కీలకంగా పనిచేస్తాయని చెబుతున్నారు.ఏజింగ్‌కు అడ్డుకట్ట వేసి ఆరోగ్యానికి మేలు చేకూర్చే యాంటీఆక్సిడెంట్స్ వీటిలో లభిస్తాయి. వీటిని తరచూ తీసుకుంటే దీర్ఘాయువు చేకూరడంతో పాటు ఆరోగ్యంగా వయసు మీరే ప్రక్రియకు తోడ్పాటు అందిస్తాయి. రీషీ మష్రూమ్స్ అనే వెరైటీ పుట్టగొడుగులు ఆరోగ్యం, దీర్ఘాయువును అందిస్తుంది. అందుకే వీటిని దశాబ్ధాలుగా చైనా వైద్య ప్రక్రియల్లో వినియోగిస్తున్నారు.మష్రూమ్స్‌లో దీర్ఘాయువును ప్రేరేపించే ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, వాపు ప్రక్రియను నివారిస్తాయని 2021లో న్యూట్రిషన్ జర్నల్‌లో ప్రచురితమైన పరిశోధన వెల్లడించింది. మష్రూమ్స్ బీపీని తగ్గించడంతో పాటు మధుమేహ నియంత్రణ, కొవ్వును తగ్గించడం, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, ప్రేవుల ఆరోగ్యాన్ని కాపాడటం వంటి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలకు ఉపకరిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## చిన్న పిల్లల్లో ఇమ్యూనిటీ పెరగాలంటే ఏం చేయాలి?



పెద్దలైనా, పిల్లలైనా వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే రోగ నిరోధక శక్తి మెరుగ్గా ఉండాలి. అప్పుడే ఇన్ఫెక్షన్లకు దూరంగా ఉంటారు. అయితే, పసిపిల్లలకు ఇమ్యూన్ సెల్స్ తల్లి పాల ద్వారా వస్తాయి. అలాగే, వయసుకు తగిన వ్యాక్సిన్లు వేయిస్తుంటే, చాలా రకాల ఇన్ఫెక్షన్ల నుంచి పిల్లలను కాపాడుకోవచ్చు. అలాగే పోషకాహారం అందించడం ద్వారా కూడా ఇమ్యూనిటీ పెరుగుతుంది. తల్లి పాలలోని కొలోస్ట్రమ్ పిల్లల్లో ఇమ్యూనిటీని పెంచుతుంది. పుట్టినప్పటి నుంచీ కనీసం ఆరు నెలలపాటు తల్లి పాలు తాగితే వాళ్ల రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందని ఎన్నో అధ్యయనాలు చెప్తున్నాయి.ఖనిజ లవణాలన్నిటిలోకి జింక్ పిల్లల ఇమ్యూనిటీ సిస్టమ్‌పై ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. ఇది బీన్స్, నట్స్ వంటి ప్రొటీన్ ఫుడ్స్‌లో పుష్కలం.తాజా పండ్లు, కూరగాయలు, ఆకుకూరల్లోని యాంటీ ఆక్సిడెంట్స్ కణాలను పాడవకుండా కాపాడుతాయి. వ్యాధుల బారినుంచి రక్షిస్తాయి. బెర్రీస్, బ్రొకోలీ, పాలకూర, ఆవాల ఆకులు (మస్టర్డ్ లీవ్స్) మొదలైన వాటిలో యాంటీ ఆక్సిడెంట్స్ చాలా ఉంటాయి.గట్ హెల్త్ కూడా చాలా ముఖ్యం. జీర్ణ వ్యవస్థ పనితీరు బాగుంటేనే ఇన్ఫెక్షన్లు రాకుండా ఉంటాయి. శరీరంలో మంచి బ్యాక్టీరియా పెరగాలన్నా, పేగు మార్గాలు దృఢంగా ఉండాలన్నా ప్రోబయాటిక్స్ పుష్కలంగా ఉండే ఆహారం పిల్లలకు ఇవ్వాలి. రోజూ పెరుగుతోపాటు ఒక పండు కచ్చితంగా పెట్టాలి. కొంచెం పెద్ద పిల్లలైతే పెరుగులో క్యారెట్, కీరా తరుగు వేసి ఇస్తే ఇష్టంగా తింటారు. పిల్లలకు రోజూ 10 నుంచి 14 గంటల నిద్ర అవసరం. అది కూడా మధ్యలో ఎలాంటి ఆటంకం లేకుండా ఉండాలి. రాత్రి నిద్ర పుచ్చే ముందు గోరు వెచ్చని నీళ్లతో స్నానం చేయించడం, లైట్‌గా మసాజ్ చేయడం, కొంతసేపు పుస్తకం చదివించడం వంటివి చేయాలి. సరిపడా నిద్రపోయే పిల్లలు అంత త్వరగా ఇన్ఫెక్షన్ల బారిన పడరు. యాంటీ బయాటిక్స్ త్వరగా పని చేస్తాయన్న మాట నిజమే. అయినా సరే, వాటికి దూరంగా ఉండాలి. ఎందుకంటే, అవి శరీరంలోని మంచి బ్యాక్టీరియాను పూర్తిగా తొలగిస్తాయి. దానివల్ల పిల్లల్లో రోగ నిరోధక శక్తి తగ్గుతుంది.

## నైట్ షిఫ్ట్ చేస్తున్నారా? ఆరోగ్యం కోసం కచ్చితంగా పాటించాల్సిన రూల్స్ ఇవే!!



**చాలామంది ఐటీ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు రాత్రిళ్లు పని చేస్తూ ఉంటారు. ఇక నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్యం బారిన పడే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు ఏం చేయాలి? ఏం చేయకూడదు? ఇప్పుడు తెలుసుకుందాం. నైట్ షిఫ్ట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్ర ఆపుకోవటానికి ఏది పడితే అది తినటం, తాగటం చేస్తుంటారు. కానీ అది మంచిది కాదు. అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్ర వస్తుందని కాఫీలు, టీలు తాగకూడదు . దీంతో ఉదయం నిద్ర పోవడానికి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉంటుంది. అంతేకాదు అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు శరీరం డీహైడ్రేట్ కాకుండా నీరు ఎక్కువగా తాగాలి . మజ్జిగ, జావా ఇలాంటివి తీసుకోవాలి. దీంతో శరీరం అలసి పోకుండా ఉంటుంది. నైట్ డ్యూటీ చేసే వాళ్ళు రాత్రివేళ మసాలాలు, కొవ్వు అధికంగా ఉండే ఆహారాలు, కార్బోహైడ్రేడ్స్ ఎక్కువగా ఉండే ఆహారాలు తినకూడదు. ఒకవేళ రాత్రి సమయంలో తినాలి అనుకుంటే డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్స్, సలాడ్స్ వంటివి తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.**

హరిహర వీరమల్లు షూటింగ్ లో భారీ అగ్నిప్రమాదం...

ఉదయం, సాయంత్రం కాసేపైనా వ్యాయామం యోగా వంటివి చేస్తే శారీరక, మానసిక సమస్యలు వచ్చే అవకాశం ఉండదు.మద్యపానం అస్సలు మంచిది కాదు. నైట్ షిఫ్ట్ చేసేవాళ్ళు మద్యం సేవిస్తే పని సరిగా చేయలేక ఒత్తిడితో ఇబ్బంది పడతారు.కాబట్టి జాగ్రత్త. ప్రతిరోజూ కాసేపు ఎండ తగిలేలా చూసుకోవాలి. శరీరానికి ఎండ తగలకుండా ఉంటే ఆరోగ్యం పాడవుతుంది. ఇక నైట్ డ్యూటీ చేసే వాళ్ళు నిద్రపోయే సమయాన్ని విభజించుకోవాలి. వాళ్ళు నిద్ర పోవాలి ఉదయం పూట నాలుగు గంటలు, మళ్లీ డ్యూటీ సమయానికి ముందు మరో రెండు మూడు గంటలు నిద్ర పోవాలి. నిద్ర పోవడానికి వీలుగా ఇంట్లో బెడ్ రూమ్ సిద్ధం చేసుకొని, కుటుంబ సభ్యులకు సహకరించవలసిందిగా ముందే చెప్పి పెట్టుకోవాలి. నిద్ర సమయంలో సెల్ ఫోన్ మ్యూట్ పెట్టుకుంటే మంచిది. రాత్రివేళ డ్యూటీ చేసే వాళ్ళు ఇంట్లో పనులు చేయడానికి కూడా నిర్దిష్టమైన సమయాన్ని కేటాయించుకోవాలి. పక్కాగా షెడ్యూల్ చేసుకోవాలి.మధుమేహం, హైబీపీ ఉన్నవారు ఆరోగ్య విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. వైద్యుల సలహా మేరకు మందులు వేసుకోవాలి. శరీరంలో ఏ చిన్న మార్పు కనిపించినా వైద్యుల్ని సంప్రదించి వైద్యుల సూచన ప్రకారం మందులు వాడాలి.

# ఒంటి చేత్తో దేశాలను పాలిస్తున్న మహిళా నాయకులు వీళ్లే..!

తొమ్మిది నెలలలో ఓ బిడ్డకు ప్రాణంపోయగల శక్తి స్త్రీకి ఉంది. కానీ, చట్టసభలలో ఆమె ప్రాతినిధ్యానికి ఉద్దేశించిన బిల్లు మాత్రం మూడు దశాబ్దాలు గడిచినా చట్టరూపం దాల్చలేదు. మొత్తానికి గ్రహణం వీడింది. లోక్‌సభ ఆమోదం పొందింది. అయినా, మహిళ పాలన మనకు కొత్తేం కాదు. తరాలుగా తన నాయకత్వ ప్రతిభను నిరూపించుకుంటూనే ఉన్నదామె. స్వాతంత్ర్యం తర్వాత ఏర్పడిన మొట్టమొదటి క్యాబినెట్‌లో మంత్రిగా కొలువైన అమృత కౌర్ నుంచి ఇప్పటి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వరకు చాలామంది మగువలు దేశానికి ప్రాతినిధ్యంవహించారు. ఇక విశ్వ మహిళలు ఇందిరాగాంధీ, మార్గరెట్ థాచర్, అంగ్‌సాన్ సూకీ, బెనజీర్ భుట్టో తమదైన ముద్రతో అంతర్జాతీయ సమాజాన్ని ప్రభావితం చేశారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళా దేశాధ్యక్షులను కూడా తలుచుకుని తీరాలి.

%పాకిస్తాన్ నుంచి విడివడిన దేశం. ఛాందసం ఒకవైపు, మిలటరీ ప్రాబల్యం మరోవైపు.. అధికార పీఠం పీకనొక్కే ప్రయత్నం చేస్తున్న సందర్భం. ఈ సవాళ్లను తట్టుకుంటూనే 15 ఏళ్లుగా బంగ్లాదేశ్‌ను పాలిస్తున్న షేక్ హసీనాను తల్చుకుంటే చాలు, మహిళల నాయకత్వ సామర్థ్యం పట్ల మన అనుమానాలన్నీ పటాపంచలైపోతాయి. మిలటరీ తిరుగుబాటులో బంగ్లాదేశ్ జాతిపితగా భావించే తండ్రి ముజిబుర్ రెహమాన్‌ను, తల్లిని, కొడుకును, ముగ్గురు సోదరులను కోల్పోయింది. అయినా నిబ్బరంగా రాజకీయాల్లోకి దిగి, తండ్రి వారసత్వాన్ని చాటుకున్నది. తిరుగుబాట్లను తట్టుకుని తిరుగులేని నాయకురాలిగా నిలిచింది. ఆమెకు దీటుగా నిలిచింది కూడా మరో మహిళే.. ఖలీదా జియా! సమర్థ ప్రధానిగా దేశాన్ని గాడిన పెడుతున్నారు హసీనా.

**తాయ్ ఇంగ్ వెన్**

తైవాన్.. ఒక అతిచిన్న దేశం. ప్రచ్ఛన్న యుద్ధంలో, ప్రపంచశక్తుల అహంకారంతో నలిగిపోయిన ప్రాంతం. అయినా ఆ సంక్షోభాల మధ్య నిలదొక్కుకోవడమే కాకుండా ధనిక దేశంగా మారింది. ఈ మార్పును విశ్లేషకులు 'తైవాన్ మిరకిల్' గా పేర్కొంటారు. పక్కనే ఉన్న చైనా ఎప్పుడెప్పుడు తైవాన్‌ను ఆక్రమిద్దామా అని ఎదురుచూస్తూ ఉంటుంది. ఓ పసికూన ప్రపంచశక్తిని ఎదుర్కొని నిలబడి, ముందుకు సాగడం వెనుక ఆ దేశాధ్యక్షురాలు తాయ్ ఇంగ్ వెన్ ఉన్నారు. ఆమె తండ్రి ఓ ఆటో షాప్ యజమాని. తొమ్మిది మంది పిల్లల మధ్య సాధారణ జీవితం గడిపింది. అంచెలంచెలుగా ఎదుగుతూ, ఈ స్థాయికి చేరుకున్నది. దేశ అభివృద్ధిని వేగవంతం చేస్తూ, చైనా కవ్వింపులను నేర్పుగా ఎదుర్కొంటూ, అంతర్జాతీయ సమాజంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ%ా% ప్రపంచంలోని ప్రతిభావంతులైన నాయకుల జాబితాలో చోటు సంపాదించుకున్నది. వారసత్వంతోనే మహిళలు రాజకీయాల్లో విజయం సాధిస్తారనే అపోహను పటాపంచలు చేసింది.

**ఎలిజబెత్ బోన్**

ప్రపంచ యుద్ధం తర్వాత ఫ్రాన్స్ కనీవినీ ఎరుగని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కొవిడ్ దెబ్బకైతే, నిలదొక్కుకోలేకపోయింది. ఈ విలాసదేశాన్ని ఇప్పుడు పేదరికం, నిరుద్యోగం అవహించాయి. ఈ నేపథ్యంలో దేశ ప్రధాని పదవిని చేపట్టిన ఎలిజబెత్ మీదే అందరి ఆశలూ! ఎలిజబెత్‌కు పదకొండేండ్లు ఉన్నప్పుడు.. ఆమె తండ్రి ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ప్రభుత్వ సంరక్షణలో పెరిగింది ఎలిజబెత్. బాగా చదువుకుని ప్రభుత్వ అధికారిగా పాలనకు దగ్గరైంది.

ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన ఐదేళ్లలోనే ప్రధాని పదవి చేపట్టింది. పరిపాలన దక్షతతో.. దేశపరిస్థితులను చక్కదిద్దుతూనే, మైనారిటీ ప్రభుత్వాన్ని నెట్టుకొస్తున్నది. మహిళా నాయకులు ఆర్థిక, రాజకీయ సంక్షోభాల్ని నిలువరించలేరనేవాదనను కొట్టిపారేస్తున్నది ఎలిజబెత్.

**జార్జియా మెలోని**

2022లో ఫోర్బ్స్ పత్రిక 'ప్రపంచంలోనే అత్యంత శక్తివంతులైన మహిళలు' పేరుతో ఓ జాబితాను విడుదల చేసింది. అందులో తొలి పది స్థానాల్లో చోటు దక్కించుకున్న ఏకైక ప్రధాని జార్జియా మెలోని. ఇటలీ నేత. మహిళలు రాజకీయాల్లోకి అనుకోకుండా వస్తారే కానీ, ఆ రంగాన్ని ఉద్దేశపూర్వకంగా ఎంచుకోరు అనే అభిప్రాయాన్ని కొట్టిపారేసే కెరీర్ తనది. కౌమారం నుంచే ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొంటున్నది. 2022లో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత.. 'ఎవరిని నేతగా ఎంచుకోవాలి?' అనే విషయం మీద రోజుల తరబడి తర్జనభర్జన కొనసాగింది. దాన్ని దాటుకుని ప్రధాని పీఠాన్ని అందుకున్నది జార్జియా. కొవిడ్, అక్రమ వలసలు, డ్రగ్స్ లాంటి సమస్యల పట్ల కఠినమైన వైఖరి ప్రదర్శించింది. భారత్ సహా ఎన్నో దేశాలతో మంచి సంబంధాలు కొనసాగించింది. ఇటలీ తొలి మహిళా ప్రధాని కూడా జార్జియానే!

**ఆనా బ్రన్‌బిక్**

ఓ చిన్న దేశం. ప్రపంచ రాజకీయాలను ఎదుర్కొని ముందుకు సాగడమే కష్టం. అందులోనూ చుట్టూ ఎన్నో వివాదాలు. ఇదీ సెర్బియా పరిస్థితి. వేల ఏళ్ల చరిత్ర ఉన్న ఈ దేశం తన సరిహద్దుల్లోని కొసావా, బోస్నియా సమస్యలతో నలిగిపోతున్నది. వాటికి తోడు అటు అమెరికా, ఇటు రష్యా.. ఈ రెండూ కూడా సెర్బియా తమకే మద్దతు ఇవ్వాలని ఆశిస్తుంటాయి. ఇక కొవిడ్ ఓ కొత్త తలపోటు. ఈ నేపథ్యంలో తొలి మహిళా ప్రధానిగా గెలిచారు ఆనా.



అంతేకాదు! స్వలింగ సంపర్కురాలిగా ప్రకటించుకొన్న అతికొద్ది మంది నాయకులలో తనూ ఒకరు. 2017లో పదవిని చేపట్టిన ఆనా ఎన్నో సంక్షోభాల నుంచి దేశాన్ని గట్టెక్కించారు. పార్టీ చేతిలో కీలుబొమ్మ అని ఎగతాళి చేసినా.. వ్యక్తిగతంగా, పాలనాపరంగా లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నారు.

**సాహ్లె వర్క్ జూడ్**

ఆఫ్రికా.. ఆదిమ మానవుడి పుట్టిల్లు అని చెబుతారు. కానీ ఆధునిక ప్రపంచంలో నిలదొక్కుకోలేకపోయింది. అణచివేత, బానిసత్వంతో చీకటి ఖండంగా మారింది. పేదరికం, నిరక్షరాస్యత లాంటి సమస్యలు ఎలాగూ ఉన్నాయి. వాటికి తోడు అనేక అంతర్గత అలజడులు ఆఫ్రికా దేశాలను అతలాకుతలం చేస్తున్నాయి. అలాంటి ఓ గడ్డ.. ఇథియోపియా. ఆ దేశ అధ్యక్షురాలు వర్క్ జూడ్. 35 ఏళ్ల క్రితం రాయబారిగా మొదలైన ఆమె రాజకీయ ప్రయాణం, 2018లో ఆ దేశ తొలి మహిళా అధ్యక్షురాలి స్థాయికి చేరుకుంది. నిర్ణయాల విషయంలో ఎంత కఠినంగా ఉంటుందో, మానవతలో అంత ఉదారంగా వ్యవహరిస్తుందని సాహ్లెకు పేరు. వేల మంది ఖైదీలకు క్షమాభిక్ష పెట్టడమే ఇందుకు ఉదాహరణ. 'మహిళల గురించి నేను మరీ ఎక్కువగా మాట్లాడుతున్నా అనుకుంటున్నారేమో ఇది ఆరంభం మాత్రమే' అంటూ తన ఆశయాన్ని స్పష్టం చేస్తారు వర్క్ జూడ్.

**ఆరంభమే..**

.. వీళ్లు మాత్రమే కాదు. ఐస్‌లాండ్, డెన్మార్క్, జార్జియా, స్లొవేకియా, గ్రీస్, టాంజానియా, హంగేరీ లాంటి దేశాలకూ మహిళలే సారథ్యం వహిస్తున్నారు. పాలనలో ఎవరికీ తీసిపోమని నిరూపిస్తున్నారు. పౌరులను కన్నబిడ్డల్లా తీర్చిదిద్దగలమని, దేశాన్ని ఇంటిలా చక్కదిద్దగలమని చేతల్లో చాటుతున్నారు ఈ నారీ నేతలు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఈ నమ్మకానికి కొనసాగింపు.

# మూగ బంధం







రోడ్డుమీద ఏ ప్రమాదమో జరిగి, తోటి మనుషులకు రక్తమోడుతున్నా తమదారిన తాము వెళ్లే రోజులివి. ఇక, జంతువులకు దిక్కెవరు? మహ్మద్ సుమ మాత్రం.. ఎక్కడ ఏ మూగ జీవికి ఇబ్బంది కలిగినా వెంటనే బయల్దేరి వచ్చేస్తారు. ఎక్కడ ఏ వన్యప్రాణిని అంగడి సరుకులా విక్రయిస్తున్నారని సమాచారం అందినా.. క్షణాల్లో వాలిపోతారు. నోరులేని జీవాలకు బాసటగా నిలుస్తారు. అధికారుల సహకారంతో అక్రమారుల ఆట కట్టిస్తారు.

మహబూబాబాద్‌లోని జగన్ కాలనీ సుమ చిరునామా. కన్నవారు మహ్మద్ సుభాని, సలీమ. ఇద్దరూ సమాజ సేవకులే. 'సృష్టిలోని ప్రతి ప్రాణికి మనిషితో సమానంగా జీవించే హక్కు ఉందని, వాటి స్వేచ్ఛను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒకరిదని నా తల్లిదండ్రులు తరచూ చెప్పేవారు. ఆ మాటలే నన్ను ఇటువైపు నడిపించాయి' అంటారామె. దిక్కులేని పిల్లికూనలు, గాలిపటం మాంజా తగిలి రెకలు విరిగిన రామ చిలుకలు, కుకల బారినపడిన గుడ్ల గూబలు, విద్యుదాఘాతానికి గురైన పావురాలు, రోడ్డు ప్రమాదంలో నడుము విరిగిన ఆవులు.. ఇలా ప్రమాదంలో ఉన్న ప్రతి జీవీ ఆమెకు ఆత్మబంధువే. పశు వైద్యుల సాయంతో చికిత్స అందించడంతో పాటు అవి పూర్తిగా కోలుకునే వరకూ ఆశ్రయం ఇస్తారు.

వన్యప్రాణుల విక్రయాలను నిలువరించి అక్రమారులను అటవీశాఖ అధికారులకు అప్పజెప్పిన సందర్భాలూ అనేకం. విదేశీ వలస పక్షులను, జల్మా జాతి పక్షులను, నక్షత్ర తాబేళ్లను కాపాడి వరంగల్ నగరంలోని వన విజ్ఞాన కేంద్రానికి తరలించిన ఘటనలూ ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన సంచార పశు వైద్యశాల(1962) గురించీ విస్తృతంగా ప్రచారం చేస్తారు సుమ. ఆ చొరవలో భాగంగా మండల పరిధిలోని 21 గ్రామాలలో పాదయాత్ర చేపట్టారు. సుమ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ మహిళా దినోత్సవంనాడు ఘనంగా సన్మానించింది.

# హిందీ చందనం!

పిల్లల కోసం పెద్దలు కథలు రాయడం ఎంత కష్టమో. పిల్లల కోసం పెద్దలు ఆ కథలు చదవడం కూడా అంతే కష్టం. అయితే, ఇష్టం ఉంటే ఏదీ కష్టం కాదని అంటున్నారు గజ్వేల్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయిని డాక్టర్ సిరిసిల్ల చందన. పిల్లల పాఠాల కోసం కథలు చదువుతూ.. చివరికి ఆ కథలపైనే పరిశోధన చేసి డాక్టరేట్ సాధించారామె. హిందీ బాలసాహిత్యంపై తెలంగాణలో జరిగిన తొలి పరిశోధన ఇది. సాధనమున పనులు సమకూరు ధరలోన అన్న మాటను నిజం చేసిన చందన కథ ఇది..చిన్నప్పటి నుంచీ సాహిత్యం అంటే ఇష్టం. హిందీ కథల పుస్తకాలు, కామిక్స్ బాగా చదివేదాన్ని. నాన్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో వారెంట్ ఆఫీసర్‌గా పని చేసేవారు. తరచూ ట్రాన్స్‌ఫర్స్ ఉండేవి. బదిలీ ఉత్తర్వులు వచ్చిన ప్రతిసారీ ఊళ్లు మారేవాళ్లం. ఎంత దూరంలో ఉన్నా సరే.. తరచూ మా సొంతూరు సిరిసిల్లకు వచ్చేవాళ్లం. దీంతో రైలు ప్రయాణాలు ఎక్కువగా ఉండేవి. అదీ రెండుమూడు రోజుల సుదీర్ఘ యాత్రలే. రైల్వే స్టేషన్‌కు వెళ్లగానే నాన్న మమ్మల్ని బుక్ స్టాల్‌కు తీసుకుపోయేవారు. నాకు, అన్నయ్యకు, తమ్ముడికి ఇష్టమైన కామిక్ బుక్స్ కొనిచ్చేవారు. అలా మా రైలు ప్రయాణం.. చందమామ, విక్రమ్ బేతాళ్, సూపర్ మ్యాన్ సిరీస్, సరిత, ఫెమినా తదితర పత్రికలతో హుషారుగా సాగిపోయేది.

**హిందీ ప్రేమ..**

బెంగళూరులోని కేంద్రీయ విద్యాలయలో చదువుతున్నప్పుడు హిందీ టీచర్ ప్రేమా సింగ్‌తో మంచి అనుబంధం ఉండేది. ఆమె పాఠం చెప్పే విధానం బాగా నచ్చేది. పద్యాలను, శ్లోకాలను చక్కగా విశ్లేషించేవారు. ఆ స్ఫూర్తితో ప్రాచీన కావ్యాలు, ప్రేమ్‌చంద్ నవలలు, కథలు చదివాను. హిందీ భాష, సాహిత్యం మీద అభిమానం పెంచుకున్నాను. ఆ ప్రేమ



కాలేజి రోజుల్లో ఇంకా పెరిగింది. బీఏలో హిందీ లిటరేచర్ తీసుకున్నాను. చాలా మంది హిందీలో పాస్ మార్కులు వస్తే చాలనే ధోరణితో ఉంటారు. దీంతో హిందీ టీచర్‌కు ప్రాధాన్యం తగ్గింది. హైస్కూల్‌లో అయిదేళ్లు చదివినా హిందీలో మాట్లాడలేరు. దీనికి మన విద్యా విధానంలోని లోపాలే కారణం. టీచర్లు ఎంతసేపూ భాషను సాహిత్యంతో జోడించి చెబుతున్నారు. ఇంతకు మించి వాళ్లకు అదనపు మెటీరియల్ దొరకట్లేదు. అందువల్లే పిల్లలకు హిందీ నేర్పలేకపోతున్నారు. విద్యార్థులూ నేర్చుకోలేకపోతున్నారు. అందుకు భిన్నంగా మా తరగతి గదిలో కొన్ని ప్రయోగాలు చేశాను. రోజూ పాఠం అయిపోయాక విద్యార్థులతో హిందీలో మాట్లాడిస్తాను. వచ్చినా రాకున్నా కచ్చితంగా మాట్లాడాలి. అలా అయితేనే భాష వస్తుందని వాళ్లను ప్రోత్సహిస్తాను. 'సాటర్‌డే.. ఫన్‌డే' పేరుతో పిల్లలతో చిన్న చిన్న నాటికలు వాటిలోని సంభాషణలు వాళ్ల భాషా సామర్థ్యాన్ని పెంచుతాయి. విద్యార్థులతో నీతికథలు చెప్పిస్తాను. మధ్యలో ఏవైనా తెలుగు పదాలు వాడితే హిందీ పదాలు గుర్తు చేస్తాను. పుట్టిన రోజున చాక్లెట్లు కాకుండా పిల్లల కథల పుస్తకాలు తెమ్మని చెప్తాను. తరగతి గదిలో ఒక దండెం కట్టి, ఆ పుస్తకాలను వేలాడదీస్తాను. పిల్లలు తమకు ఇష్టమైన పుస్తకాన్ని తీసుకుని చదువుకోవచ్చు. నేను పిల్లలకే కాదు టీచర్లకూ పాఠాలు చెప్పాను. ఎన్‌సీఈఆర్‌టీ నేషనల్ రిసోర్స్ పర్సన్‌గా హిందీ టీచర్లకు వీడియో, ఆడియో ఎడిటింగ్, పవర్‌పాయింట్ ట్కస్లెడ్ ప్రజెంటేషన్, డిజిటల్ కంటెంట్ రూపకల్పన గురించి నేర్పించాను. ఎస్‌సీఈఆర్‌టీకి కూడా హిందీ రీసోర్స్ పర్సన్‌గా ఉన్నాను. టీ శాట్ కోసం 25 హిందీ పాఠాలు (డిజిటల్) రూపొందించాను.

**పిల్లల్లా చదివా..**

మధ్యలో ఆగిపోయిన చదువును కొనసాగిస్తూ.. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏ (హిందీ), ఎంఫిల్ పూర్తిచేసి 2018లో పీహెచ్‌డీలో చేరాను. ఆ సమయంలో నేను ఓ విద్యార్థిగా మారిపోయాను. కె. శ్యాంసుందర్ గారు నాకు గైడ్. హిందీ బాలసాహిత్యానికి సంబంధించిన తెలంగాణలో ఏ పరిశోధనా జరగలేదు. నాదే మొదటి ప్రయత్నం. నేషనల్ బుక్ ట్రస్ట్ (ఎన్‌బీటీ) ప్రచురించిన హిందీ బాలసాహిత్యం గురించి నేను పరిశోధన చేశాను. ఇందులో ఎన్‌బీటీ హిందీ బాలసాహిత్య వర్గీకరణ, వివిధ దశలను విశ్లేషించడంతోపాటు పిల్లల ఆలోచనల్లో, సృజనాత్మకతలో వచ్చిన మార్పుల్ని కూడా చర్చించాను.

# అక్షర అర్చన!





శిథిల స్థితిలో నిర్మాణాలు.తాగునీరు లేని తరగతి గదులు. విరిగిన బెంచీలు. ముక్కలైపోయిన కుర్చీలు. పిడికెడు మంది విద్యార్థులు. ఇదంతా ఆమె బాధ్యత తీసుకోవడానికి ముందు మాట. అర్చన నోగూరి ప్రధానోపాధ్యాయురాలి హోదాలో కాలుపెట్టగానే పరిస్థితుల్లో మార్పు వచ్చింది. కొద్దికాలంలోనే అత్యుత్తమ పాఠశాల స్థాయికి చేరింది ఆ సర్కారు బడి. ఆ చొరవకు గుర్తింపుగానే ఆమె జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు.'పాఠశాల సమాజానికి దూరంగా ఉండొద్దు. సమాజంలో ఓ భాగం కావాలి. అంతెందుకు? ప్రభుత్వ పాఠశాలల కోసం సర్కారు చాలా చేస్తున్నది. ఉచితంగా పుస్తకాలు ఇస్తున్నది. మధ్యాహ్న భోజనంలో పోషకాహారం అందిస్తున్నది. యూనిఫామ్ సమకూరుస్తున్నది. టీచర్లు కూడా ఎంతోకొంత చేయగలిగితేనే పిల్లలు అన్ని రకాలుగా ఎదుగుతారు'.. ఇప్పుడే కాదు. విద్యార్థి దశ నుంచీ బోధన రంగం మీద నా నిశ్చితాభిప్రాయం ఇది. ఇరవై మూడేండ్ల క్రితం.. నా కల నిజమైంది. ఏరికోరి ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నాను. చాలా పాఠశాలల్లో పనిచేశాను. పదేండ్ల క్రితం మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం రెబ్బెన పల్లి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయురాలిగా వచ్చాను.

రెండు వేల జనాభా ఉన్న పెద్ద గ్రామం అది. కానీ, పాఠశాలలో 30 మంది విద్యార్థులే ఉన్నారు. దాదాపు మూతపడే స్థితిలో ఉంది. ఒక బడి తలుపులు మూసుకుంటే.. వందల జీవితాలు చీకటి పాలవుతాయి. ఏ విద్యాలయానికీ ఆ దుస్థితి రాకూడదు. ఎలాగైనా మా పాఠశాలను బతికించుకోవాలని నిర్ణయించుకున్నా. ఇక్కడ ఇంగ్లిష్ మీడియం లేకపోవడంతో చాలామంది తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాలకు పంపేవారు. ఇంటింటికీ తిరిగి కన్నవారితో మాట్లాడాను. టీచర్లు లేరు, తాగునీటి వసతి లేదు, కనీసం ఇంగ్లిష్ మీడియం ఉన్నా పంపేవాళ్లం.. ఇలా రకరకాల కారణాలు చెప్పారు. గ్రామసభ నిర్వహించి అందరి సహకారం కోరాను. సానుకూల స్పందన వచ్చింది. ఆ భరోసాతో బడి సమీపంలోని ఎస్సీ కాలనీలో ప్రతి కుటుంబాన్నీ కలిశాను. ఆర్థిక భారంతో పిల్లలను చదివించలేకపోతున్న తల్లిదండ్రులతో మాట్లాడి 25 మంది పిల్లల్ని చేర్చుకున్నాను.

**పట్టుదలతో మెప్పించి..**

రోజూ అందరికంటే ముందు నేనే బడికి వెళ్లేదాన్ని. లెక్కలు రాని పిల్లలకు లెక్కలు నేర్పేదాన్ని. తెలుగులో వెనుకబడినవారికి చదవడం, రాయడం అలవాటు చేయించాను. ఆ ఏడాది విద్యార్థుల్లో వచ్చిన మార్పును అంతా గమనించారు. దీంతో రెండో ఏడాది 90 మంది పిల్లలు వచ్చారు. ఆ తర్వాత, రాష్ట్ర ప్రభుత్వ చొరవతో మా పాఠశాల పూర్తిస్థాయి ఇంగ్లిష్ మీడియం స్కూల్‌గా మారింది. దీంతో పక్కనున్న ఎల్లారం గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి పాతిక మందిని చేర్పించారు. వాళ్లను చూసి ముత్యంపేట, చింతపల్లి, దండేపల్లి, వెంకటాపూర్ నుంచీ పిల్లలు వచ్చారు. అయితే, విద్యార్థుల సంఖ్య పెరిగాక కూడా తాగునీటి వసతి ఉండేది కాదు. తరగతి గదులూ అంతంతమాత్రమే. సర్పంచ్ చొరవ తీసుకుని.. పాడైపోయిన రెండు గదులను బాగు చేయించారు.

అప్పటి ఎమ్మెల్సీ రూ.1.10 లక్షలతో బోరు వేయించారు. మోటారు పెట్టించారు. ఆ తర్వాత రెబ్బనపల్లికి చెందిన రాజేంద్రప్రసాద్ అనే ప్రవాస పూర్వ విద్యార్థి బెంచీలు, వాటర్ ప్యూరిఫయర్ సమకూర్చారు. ఇవన్నీ చూసి.. హైదరాబాద్ నుంచి ఓ ఫౌండేషన్ డిజిటల్ ఎడ్యుకేషన్ పెట్టండి మేము మద్దతు ఇస్తామని ముందుకొచ్చింది. ఆరు కంప్యూటర్లు అందించింది. వాటితో ఒక ల్యాబ్ ఏర్పాటు చేసుకున్నాం. పిల్లలకు కంప్యూటర్ బేసిక్స్ నేర్పేందుకు ఒక ఇన్‌స్ట్రక్టర్‌ను నియమించి.. నా సొంత డబ్బుతో నెలకు రూ.3 వేల జీతం ఇస్తున్నాను. అలా పిల్లల సంఖ్య 190కి పెరిగింది. విద్యార్థులకు సరిపడా సిబ్బంది లేకపోవడంతో.. దాతల సహకారంతో ఇద్దరు ప్రైవేటు టీచర్లను పెట్టుకున్నాం. అయినా మరో ఇద్దరు అవసరం అయ్యారు. సొంత నిధులతో వాళ్లనూ నియమించాను. మొత్తం ఆరుగురు టీచర్లు రావడంతో ఒక్కసారిగా అంతా మారిపోయింది. కరాటే ఇన్‌స్ట్రక్టర్‌ను కూడా ఏర్పాటు చేసుకున్నాం. ఆడపిల్లలకు ఆత్మరక్షణ అవసరమనే ఉద్దేశంతో ప్రత్యేక కరాటే తరగతులు నిర్వహిస్తున్నాం.

**ప్రపంచంతో పరిచయం..**

ప్రతి క్లాస్ రూమ్‌కు ఒక రీడింగ్ కార్నర్ (లైబ్రరీ) ఏర్పాటు చేశాం. అక్కడ 100 నుంచి 150 పుస్తకాలు ఉంటాయి. ఖాళీ సమయంలో వాటిని చదువుకోవచ్చు. చదవగానే సరిపోదు, మరునాడు సమీక్ష రాసుకొని రావాలనే నియమం పెట్టాం. దీనివల్ల వ్యక్తీకరణ మెరుగుపడుతుంది. ఎంతో మెరుగుపడింది కూడా. మా పిల్లలు చిన్నచిన్న కథలు రాస్తున్నారు. వాటన్నిటినీ ఓ పుస్తకంగా తీసుకొచ్చే ఆలోచన ఉంది. విద్యార్థులను తరచూ బయటికి తీసుకు వెళ్తాను. రైతులతో, గొర్రెల కాపరులతో, పంచాయతీ సిబ్బందితో.. ఇలా రకరకాల వ్యక్తులతో మాట్లాడిస్తాను. పర్యావరణ పరిరక్షణపైనా అవగాహన కల్పిస్తున్నా. ఇటీవల మట్టి వినాయకులను తయారు చేసి పంపిణీ చేశారు మా విద్యార్థులు. రెసిడెన్షియల్ స్కూల్‌లో, మాడల్ స్కూల్‌లో గణనీయమైన సీట్లు సాధిస్తున్నారు మా వాళ్లు. ఒకరికి హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశం లభించింది. మా తాత నోగూరి పురుషోత్తం ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. మనసున్న మనిషి. ఎన్నో జీవితాను తీర్చిదిద్దారు. ఆయన స్ఫూర్తితోనే నేను ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నా. ఉద్యోగంలో చేరాక డిగ్రీ, నాలుగు పీజీలు చేశాను. పీహెచ్‌డీ చేస్తున్నాను. ఇటీవల అందుకున్న జాతీయ అవార్డును సమష్టి కృషి ఫలితంగా భావిస్తాను. బడిని బాగు చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు